
JUBILEE PUBLIC LIBRARY & READING ROOM, RAJAHMUNDRY.
VIRESALINGAM ... LIBRARY, RAJAHMUNDRY No. ...

REGISTER No. M. 1118.

చందా సం॥ 1-కి రూ. 24-0-0. విడిప్రతి 1-కి 0-1-6.



ప్రతిదినము ప్రకటింపఁబడును

Post Box No. 212. 319013 Telephone No. 2544

సంపుటము ౧౭ Vol. 17

చెన్నపట్టణము 1930-వ సం॥ జనవరినెల 22-వ తేది బుధవారము
MADRAS, WEDNESDAY, 22nd JANUARY 1930.
శ్రీ శుక్లనామ సంవత్సర పుష్యమాస బహుళ అష్టమి

సంచిక ౨౪౬ No. 246

గొప్పగొప్ప వారిచే
వేలకువేలు యోగ్యతా
పత్రములు పొందియున్నది

తలనొప్పుల మాన్పును. వాయువుపోట్ల బాపును. పార్శ్వపునొప్పుల గారదీయును. పోట్లు తొలగొట్టును. బెణుకులు శమింపును. వాపుల యొత్తుమాపును. దగ్గును స్వస్థపరచును జలుబును తొలగించును.

ఈ మందును రుద్దగానే చిటుకు పట్టుట వలన శరీరమందలి దుష్టద్రావములను తొలగించును. నొప్పులు గ్గించుటకు నిదేశము లలో ... వాడుచున్నారు



BEST INDIAN PAIN-BALM

అమృతాంజనము
అన్ని విధములైన నొప్పులకు
సంజీవినివంటిది

... మరియు కొన్ని
... రూ. 0-10-0
... 1-కి రు 6-4-0 ...
ప్రతియింటను ముఖ్యముగా ఉంచవలసినది.
అమృతాంజన్ డిపో,
6, 7 ... చెన్నపట్నం
... బొంబాయి.

రు. 5/8 మాత్రమే
ప్రతియొకరును

మా ఉచిత భీమా స్కీముప్రకారము యిటుచుగు సభ్యులచే చెల్లింపబడినది —
(1) పొల్లాచి ... ఆదెమ్మ, చీమకుర్తి (2) ముస్తాక్ అహమెద్ ఖాన్, వారిచే నియమింపబడినవారు.

రు. 1000
పొందియున్నారు.

మీ రేల పొందకూడదు?
మా ఉచిత భీమా స్కీముపద్ధతులు ఈ దిగువ తెలుపబడియున్నవి

1. 18 సంవత్సరములనుండి 55 సంవత్సరములవరకు వయస్సుగల మంచి ఆరోగ్యవంతులైన స్త్రీ పురుషులు కులభేదము లేక రంగుభేదము లేక సభ్యులుగా చేరవచ్చును
2. వైద్యపరీక్ష పొంద నవసరములేదు 3. ... 5 8 ... మాత్రమే ప్రవేశరుసుము క్రింద చెల్లింపవలెను
4. ... 1 ... చెల్లింపవలెను ... 1 ... చెల్లింప నవసరము లేదు
5. ఒక సభ్యుడు 14 సంవత్సరములు ... మా నిబంధనలనుబట్టి లాభములు ... పంచిపెట్టబడును

13000 సభ్యులు ఇప్పటికే చేరియున్నారు

ఉచిత, గొప్పభీమాలు రు 40,000 కు మించినప్పుడు హక్కులు సులభముగా పరిష్కరింపబడును.

కావలెను — మంచి ... 25 రు 400 ... ప్రతినిధులు కావలెను. వివరములకు ఈ దిగువ ... కాపీ థాయ్ అండ్ కంపెనీ మేనేజింగు ఏజంట్లు.

హెడ్ ఆఫీసు — వీనస్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్, చాందినీ చౌక్, ఢిల్లి.

బి ... మేనేజరు, వీనస్ అస్యూరెన్సు కంపెనీ, ఢిల్లి.

1 బ్రాంచి సెక్రెటరి, 22, ... వీధి, చెన్నపట్టణము 2 బ్రాంచి సెక్రెటరి, గుంటూరు 3 బ్రాంచి సెక్రెటరి, హైదరాబాదు 4 బ్రాంచి సెక్రెటరి, ... 5. " " తిరుచూరు 6 బ్రాంచి సెక్రెటరి, విజయనగరం 7 బ్రాంచి సెక్రెటరి, ... 8 బ్రాంచి సెక్రెటరి, బెంగుళూరు 9 బ్రాంచి సెక్రెటరి, ...

తంతి విలాసము "ఉమ్మిడియార్" టెలిఫోను నెం "2802"

నవీనము, నవనాగరికము, నవలావణ్యము, ఆకర్షణ

వజ్రాలు మిళితమైన, వెండిసామానులు బంగారు నగలును మాత్రమే ప్రజలు ప్రస్తుతము ఇష్టపడెదరు గాన మేము వీటిలో ... అనుకరించ ... మా వ్యాపారాభివృద్ధికి, కారణము ...
ఒకసారి పరీక్షించిన ... విపులముగా తెలియును.

ఉమ్మిడి రామయ్యశెట్టి గురుస్వామిశెట్టి కంపెనీ,
నగలవర్తకులు, 25 నైనాబజారు రోడ్డు, మద్రాసు

లోకప్రసిద్ధిపొందిన
మదరాసు ముక్కుపొడి
... అన్ని చోట్లలో దొరుకును
... నెం 1 ... 1-కి 4-0-0.
నెం 2 3-4-0. (20 తులం)

ఆర్. ఎస్. సుగంధ ముక్కుపొడి
... 1-కి 2-4 0 24 ... 1-కి 1-12 0
... ప్రత్యేకము

విలాసము — పి. వి. రాజన్ అండ్ కో,
44, గోవిందప్పనాయకన్ వీధి, మదరాసు.

మహాభారత విమర్శన

98-2

గ్రంథకర్త — పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు

పాండవులు భారతీయులుగాక త్రివిష్టపదేశీయులనియు, కౌరవరాజ్యాక్రమణ కాదనియు, ద్రౌపది పంచభర్తృక కాదనియు, ద్రౌపదీ వస్త్రాపహరణగాథ యసత్యమనియు శ్రీకృష్ణుడు లోకోత్తరవ్యక్తి యనియు ఇంక ననేక విషయములు చర్చి "మహాభారతచరిత్రము" అను పేరతో నీ విమర్శగ్రంథము వ్రాయబడినది. ఇందు భారతకాల భరతఖండపు పటము ప్రత్యేకముగ అచ్చొత్తించి చేర్చబడినది. అందముగ చదువదగినది 260 పేజీల యీ గ్రంథము వెల రు 1-4-0 మాత్రమే

రెడ్డి బ్రదర్సు, రాయవరము తూర్పుగోదావరిజిల్లా.

పథ్యము లేదు పిచికారీ పనిలేదు. **మలయచందనము** రహస్యముగా సేవింప వచ్చును

గనేరియా (సెగ)కు కుఠారము, 3 పూటలలో గుణము కలుగును

ఆరోగ్యశాస్త్ర పత్రికలు పొందినది వెల డబ్బి 2-4-0 దీని కనుపానం చందనతైలం డబ్బి 8-0-0 రెండును ఖర్చులతో 5-12 0

సుధాసారము, నపుంసకత్వమునకు రాజౌషధము సీసా 4-0-0

20-1 గంధర్వఫార్మసీ, రాయవరము, గోదావరిజిల్లా 72

ఇనాం! ఇనాం!! ఇనాం!!!

పసిపిల్లలకు ఇన్ ఫెన్ టోన్



శాంపిల్ ఇనాం అంతు దీనికి సంబంధించిన పుస్తకము ఇనాం

1 ఇన్ ఫెన్ టోను ఆవుపాలు, బర్రెపాలు, మేకపాలు, కన్ డెన్స్డు పాలు వగైరా పాలు మొదలగు వాటితో కలిపిన తల్లిపాలవలె నగును

2 పసిపిల్లలకు గలుగు మలబద్ధకము, అజీర్ణము, వాంతులు, ఈడ్పు, జ్వరము మొదలగు వ్యాధులను అరికట్టును

3 [illegible]

4 [illegible]


టి. ఎస్. షెరిస్ కెమిస్ట్, 9 [illegible] మద్రాసు.

[illegible] మద్రాసు.


ఆఫ్రికన్ షాప్, బెజవాడ.

వ్యవసాయదారులకు ఒక వరప్రసాదము

[illegible]



[illegible]



Sub-Agents for Andhra Province A ricultural Engineering ...

Gandhi Park Road, Bezwada

అసెంబ్లీ భవన సంరక్షణాధికార మెవరిది?

పోలీసువారే అధికారులా? అసెంబ్లీసభావారమే అధికారము వహింపవలయునా?

ఈ అధికారనిర్ణయము చేయుటకై నియమింపబడి కమిటీవారి రిపోర్టులోని విశేషములు

(నిన్నటి తరువాయి)

సలహాలు

పోలీసు సూపరింటెండెంటుగారు యీ క్రిందిరీతిగా మొట్టమొదట సలహా నిచ్చియుండిరని నివేదికవల్ల తెలియుచున్నది. సభాభవన ఆవరణముయొక్క సింహద్వారము మొదలు సభామందిర ప్రవేశద్వారమువరకు పోలీసు భటులు రెండు బారులు తీర్చి నిలుచుండవలెననియు, ఈ రెండు బారుల మధ్యనుండి ప్రేక్షకజనము క్రొత్తవారి తప్పకుండ నడచి వెళ్లవలెననియు చెప్పిరి కాని, జె. ఫీసుగారు దరిమిలాను పై సలహాను రద్దు చేసికొని యీ క్రిందిరీతిగా సలహా నిచ్చిరి సభావరణలో ప్రేక్షకులు ఇప్పవచ్చినట్లుగా విహరించవచ్చును. పోలీసు భటులు లచట కాపుండవలసియుండ బనిలేదు కాని, పోలీసుపహరా సభామందిరములోను ఆవరణలోను ఉండవలెను, ఇందుకొరకై యీ క్రింది రీతిగా పోలీసు సిబ్బంది నియమింపబడవలెను సి. ఐ. డి. ఇనస్పెక్టర్లు ఇద్దరు, సి. ఐ. డి. సబుఇనస్పెక్టర్లు ఇద్దరు, ఉన్నతోద్యోగి యొకరు, పోలీసు అధికారులు 11 మంది 88 గురు పోలీసు భటులు, వీరికి అవసరమైనప్పుడు సహాయము చేయుటకు కావలసిన రిజర్వు సిబ్బందీ, వీరికి విశ్రాంతి నొసంగుటకై చేతులు మార్చుటకై మరికొంత సిబ్బందీయును, వీరిని ఒక ప్రదేశమునుండి యింకొక ప్రదేశమునకు చేర్చుటకు కావలసిన సాధనసంపత్తి

మద్రాసు పద్ధతి

మద్రాసుశాసనసభా మందిరము మద్రాసు గవర్నమెంటువారి అధికారప్రదేశము కోటలో నున్నప్పటికిని, శాసనసభామందిరమువెలుపల పహరా యిచ్చెడి పోలీసుదళము శాసనసభాధ్యక్షుని యాజ్ఞలకే బద్ధులైయున్నారు.

ఈసంగతిపూడ నదియు నివేదికలో ఉదాహరింపబడినది

కమిటీవారి సిఫార్సులు

(1) అసెంబ్లీసభాభవన నిర్మాణమునందు కొన్ని మార్పులను చేయవలయునను సలహాలను కమిటీసభ్యులందరును ఏకగ్రీవముగా ఆమోదించిరి

(2) ప్రేక్షకజనప్రవేశవిషయములో తప్ప తదితర జనప్రవేశవిషయములో ఇప్పుడమలులోనున్న నిబంధనలను మార్చవలసిన యవసరము లేదు

ఈ తీర్మానమును కమిటీసభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించిరి

(3) అసెంబ్లీసభాభవన ఆవరణలోకి ప్రేక్షకజన మెట్టి యాటంకములు లేకుండ రావచ్చును సభాభవనపు వసారాలవరకును యథేచ్ఛగా ప్రతివారును రావచ్చును.

కోటను ఆనుకొని గదివద్దనున్న హాలులో ప్రేక్షకులు విశ్రాంతిగా కూర్చుండుటకై యింపుసౌకర్యములను కలుగజేయవలెను. ఎవరైనను సభ్యులను చూడదలచినచో యీ హాలులో కాచుకొనియుండి వారికి కబురంపి వారు వచ్చినతరువాత వారితో మాట్లాడవచ్చును

సభామందిరములోనికి మాత్రము ప్రేక్షకులు పోవలెననిన టిక్కట్లు పొందవలెను

ఈ విషయమును కమిటీ సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించిరి

(4) ప్రేక్షకులు యీ టిక్కట్టు కౌంటరులమీద సంతకము చేసి, టిక్కట్టు వాని నిచ్చివేసిలోపలికి పోవునప్పుడు అచట నుంచబడు రిజిష్టరులో సంతకములు చేసి పోవలెను

ఈ విషయమును కమిటీ సభ్యులలో అధికసంఖ్యాకులు ఆమోదించిరి

(5) గ్యాలరీనుండి తిరిగి బయటకు పోవునప్పుడు ప్రేక్షకులు తమయొక్క టిక్కట్టుకౌంటరు వాపసు చేయవలెను వారు తిరిగి లోనికి వచ్చునప్పుడు తమ టిక్కట్టు తిరిగి పుచ్చుకొని రిజిష్టరులో సంతకము చేయవలెను

(6) ప్రేక్షకులు తమకు కావలసినటిక్కట్లకొరకై రెండు రోజులు ముందుగా దరఖాస్తు చేసికొనవలెను

(7) ప్రేక్షకులుగా రాదలంచినవారు తమ దరఖాస్తులలో తమ యింటిపేరుతో సహా విలాసమును కాగితముపై తెలియపరచవలెను

ఈ సూచనను నియోగిగారును, గయాప్రసాదుగారును, [illegible] ఆంగీకరించలేదు ఇట్టి పద్ధతివల్ల దుర్మార్గులను దూరముంచుట [illegible]

సభలోనికి రాకుండ నివారించుట సాధ్యముకాదు గనుక నిష్ప్ర యోజనమని నియోగిగారు వాదించిరి

ఈ పద్ధతివల్ల ఘనరాజకీయవ్యక్తులకు మర్యాదభంగమును అగౌరవమును కలుగును. కనుక ప్రముఖులగు ప్రేక్షకులు సభామందిరమునకు వచ్చుటయే మానివేయుదురని రాయిగారును, గయాప్రసాదుసింగుగారును అభిప్రాయమిచ్చిరి

ఈ నిబంధన విషయములో మొత్తము కమిటీసభ్యులలో 8 గురు ప్రతికూలముగా అభిప్రాయమిచ్చిరి

క్రేరారుగారు మహమ్మదుయాకూబుగారు, ఏ హెచ్ గజ్నవీగారు గ్రెహ్‌గారు అనుకూలముగా అభిప్రాయమిచ్చిరి

(8) అసెంబ్లీ సభాభవనప్రదేశమును రెండు ప్రధాన భాగములుగా విడదీయవలెను సభామందిరము, ప్రక్కగదులు, ప్రేక్షకుల గ్యాలరీలు ఇవియు సభాంతఃప్రదేశములో చేరినవనియు సభాభవనముయొక్క మిగిలినవంతయు ఆవరణయును బహిర్భాగముగను బహిరంగములనియు నిర్ణయించవలెనని

ఈ తీర్మానమునుగూర్చి కమిటీలోని అధికసంఖ్యాకులే ఆమోదించిరి

9 ఇప్పుడు సభాకార్యదర్శిచే నియమింపబడియున్న పరివారజనము చాలదనియు మరికొందరు ప్రతీహారులను, ద్వారపాలకులను ప్రేక్షకజన ప్రవేశనిర్గమమార్గములను పరిశీలించుచు కావలి యిచ్చుటకు కావలసియున్నారనియు, తీర్మానించవలసినదైనది

క్రొత్తగా నియమింపవలసిన సిబ్బందియొక్క సంఖ్యా ప్రమాణము జీతముల ప్రమాణములను అసెంబ్లీ కార్యాలయ కార్యదర్శిగారే నిర్ణయింపవలయును

10 పోలీసు భటుల అధికారమెంతవరకు, సభా కార్యాలయ స్వంతపరివారముయొక్క అధికారమెంతవరకు అను విషయములో కమిటీవారు యీరీతిగా నిర్ణయించిరి సభాభవనముయొక్క వెలుపలి ఆవరణమును సభాభవనముయొక్క వైశాల్యము పరిరక్షించు అధికారము పోలీసువారిది సభామందిరములోని అంతర్భాగమంతయు స్వంతపరివారజనము పరిరక్షించుటకు అధికారులై యున్నారు సభాధ్యక్షుడు కోరినప్పుడు మాత్రమే పోలీసువారు సభామందిరములోనికి ప్రవేశించి నియమిత ధర్మములను నిర్వర్తింపవలెను పోలీసు కారిప్పుడు సభాధ్యక్షుని యాజ్ఞను బట్టియే యుండురను సాంప్రదాయము నెలకొల్పవలెను

11 ప్రేక్షకులు కూర్చుండెడి గ్యాలరీలో ఒకరు లేక ఇద్దరు సి ఐ డి పోలీసు ఉద్యోగియులు ప్రచ్ఛన్నవేషములో కూర్చుండుటకు అనుజ్ఞ యొసంగవలెను ఈ సి ఐ డి యుద్యోగులు సభాపరివారజనముతోపాటు వ్యవహరింపదగియున్నారు

సర్ జేమ్సు క్రేరారుగారు యీతీర్మానము నంగీకరింపలేదు పోలీసువారి అధికారమును తగ్గించివేయునట్టి ఏర్పాట్లు ఆమోదింపతగినవికావని ఈ అసెంబ్లీ సభాభవనముయొక్క ప్రత్యేక నిర్మాణాకార్యమునుబట్టిచూడగా వెలుపలను బయటనుగూడ ఒక్కరే అధికారము చెలాయింపవలసి యున్నదిగాని రెండు సిబ్బందులు భిన్నాధికారములతో వ్యవహరించ వీలులేదు. ఇట్టి భిన్న పరివారములవల్ల ఉపద్రవములు వాటిల్లినప్పుడు వెంటనే నివారించుట దుస్సాధ్యము. కాబట్టి గజ్నవీగారు చెప్పినట్లుగా, ఇప్పుడు అసెంబ్లీ సభాకార్యాలయము వారు నియమింపబోయెడి హెచ్చు సిబ్బందీ నక్రమముగా వ్యవహరించగలదని రుజువగువరకును ప్రస్తుతపద్ధతి ననుసరించియే పోలీసు అధికారము చెలాయింపబడవలెను” అని క్రేరారుగారు తమ ప్రతికూలాభిప్రాయమును వ్రాసిరి. యం యల్ పైసన్‌గారు క్రేరారుగారి అభిప్రాయమునే ఆమోదించిరి

ప్రధానసూత్రము

అసెంబ్లీ భవన సంరక్షణవిషయములో ఇంత తీవ్రవివాదము జరుగుటకు కారణమొక్కటికలదు.

అసెంబ్లీ భవనము సామాన్య ప్రజానమాజేశమందిరమని భావింపవలెనా? అట్లయినచో అది పోలీసు ఆక్టుప్రకారము పోలీసువారి అధికారము చెలాయింపదగినప్రదేశమే అగును కాని, 8వ నెంబరు స్టాండింగు ఆర్డరుప్రకారముగా అసెంబ్లీసభాధ్యక్షుడే సభామందిరమునకు సర్వస్వతంత్రాధికారియై యున్నాడు అతడు తన యిష్టప్రకారము ప్రేక్షకులగ్యాలరీలోని ప్రేక్షకులందరును సభామందిరము విడిచిపోవలసినదిగా ఉత్తరువుచేసినయెడల వారందరు విడిచిపోవలసియున్నారు

కాబట్టి యీ అసెంబ్లీభవనము సామాన్యజనసమాజేశమందిరమే కాదనియు అనధికారవర్గము వారందరు నిర్ధారణ చేసిరి ఈ సిద్ధాంతమును ఢిల్లీ పోలీసు సూపరింటెండెంటుగారగు జెఫ్రీసుగారుగాని, సర్ జేమ్సు క్రేరారుగారుగాని పూర్వపక్షముచేసి ఖండింపజాలకపోయిరి (శ్రీ॥ వై.)

స్వల్పధర!   ఫలమధికము!!   పూర్తితృప్తి!!!

100 కి 100 గురు సంతృప్తి చెందియున్నారు

లోకామయహర కస్తూరిమాత్రలు

SREE SITHARAGHAVA VAIDYSALA

పిల్లలు మొదలు ముసలివారి వరకు అందరి మందము, మలబద్ధము, పడిసెము, దగ్గు, గూరలు, శీతలముచే కాళ్లు లాగుట, కడుపుబ్బరము, కడుపునొప్పి, పక్కలయందు నొప్పి, ఆహారజీర్ణకాలమందు తలనొప్పి, చలిజ్వరము, జ్వరము, ప్లేగు, ఇన్‌ఫ్లూయెంజా ఇంకను అనేక వ్యాధులను నయపరచును స్త్రీలు ప్రసవించినవారు, స్నానముచేయువారు (కస్తూరికి బదులుగా) ఈమాత్రలు 4 5 వ, 2-8 తములపాకులలో నమిలి మింగవలెను. సాంక్రామిక రోగములతో సంచరించవలసినవారు, దినము 1-2 మాత్రలను సేవించిన ఆరోగ్యవంతులగుదురు. ఈమాత్రల సీసాతోగల అనుపానపత్రమును చూడుడు 100 మాత్రలుగల సీసా 1-కి 4అణాలవంతున ప్రతిపాకలోపలను దొరకును పోస్టు మూలకముగా 6 సీసాలు రు 1 8 0, 12 సీసాలు రు 2-12-0, 25 సీసాలు రు 5-3-0.

సారస్వతాసవం:— మెదడుకు బలమును కలిగించి, జ్ఞాపకశక్తిని వృద్ధిచేయును గావున, మెదడు దౌర్బల్యమువలన గలిగియుండు సమస్తవ్యాధులను పోగొట్టి నరములకు మంచిబలము. శక్తివృద్ధిని కలుగజేయును సంగీతపాఠకుల కంఠస్వరమునకు మృదుత్వమునిచ్చి పాడినపాటను ఉత్సాహము నింపును. బలహీనులైన స్త్రీలకు నెత్తిడుమ (నెత్తినోరు చాల మెత్తగావుండుటవలన) మాన్పును పడవను కాని పిల్లలకు సంజీవివంటిది.

6 ఔన్సుల సీసా 1-కి రు 1-0 0   పోస్టుఖర్చులు ప్రత్యేకము

91_2

శ్రీ సీతారాఘవ వైద్యశాల, మైసూరు.

అపూర్వ అవకాశము

ఆంధ్రపత్రిక చందాదారులకు పరప్రసాదము

ఒక బంగారుచేతిగడియారము సగము వెలకు మాత్రము

తగ్గింపు ధర రు 6/-   అసలు ధర 12/-

ఈ రేడియమ్ గడియారము మూడుటకు యందమునను, చాలాకాలము పనిచేయగలిగి సరియైన కాలమును తెల్పుటయందును ఎనిమిది 38 గంటలు కొకపర్యాయము కీ యిచ్చిన చాలును అన్నిటికంటె దీనియందుండు ప్రత్యేకమేమన చీకటి రాత్రులయందు దీపమువలె ... నక్షత్రములవలె మెరయుచుండు అంకెలను తెలుసుకొనవచ్చును

మనవి

ఒక టైంపీసు గడియారము ఉచితముగ 1930 సం॥ ఫిబ్రవరి 28 వ తేదీవరకు మాత్రము యివ్వబడును తృప్తికరముగ పనిచేయనియెడల 7 దినములలో సొమ్ము వాపసుయివ్వబడును చేతిగడియారమునకును, టైంపీసుగడియారమునకు ఒక సంవత్సరము గ్యారంటీయివ్వబడును.

ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులోనే వ్రాయవలయును   147-1

CALCUTTA CLOCK CO, 4, Dwan Lane, P O Hatkhola Calcutta

మీ వెంట్రుకల ఆరోగ్యమును కాపాడుకొనుడు.

మీ వెంట్రుకలు రాలిపోయే లంతవరకు వేచియుండకుడు మీకు టానిక్ అవసరమని తోచును నిశ్చయముగ యోగించిన వెంట్రుకలు ఆరోగ్యమైన స్థితియందుండును మొదలు చల్లగానుండును ఇండియా శీతోష్ణస్థితికి ముఖ్యముగా అవసరము ప్రతిదినము ఈవెన్స్ లైమ్స్ అండు గ్లిసరీన్ టాయిలెట్ క్రీము నుపయోగింపుడు టానిక్కులన్నిటిలోకి శ్రేష్ఠమైన దిదియే

ఈవెన్స్ లైమ్స్ అండు గ్లిసరీన్ వెంట్రుకలను మెత్తపరచి పట్టుకుచ్చువలె యొనర్చును వెంట్రుకలు స్వభావముగా రాలిపోనీకుండ చేసవికాలమందు సహితము మెరుపును కలుగజేయును

మీ కెమిస్టు వద్దనుండి నేడే ఒకసీసాను తెప్పించుడు రేపటి నుండియే వాడు టారంభింపుడు అయితే కొనేటప్పుడు మాత్రం సీసామీద ఈవెన్స్ అని పేరు, స్టాంపు మీలున్నాటు గమనించుడు

EVANS'
LIMES & GLYCERINE

ఇంగ్లాండులో తయారైనది

ఈవెన్ సన్స్ లెస్చర్ అండ్ వెబ్ లిమిటెడ్

లివర్‌పూల్ అండు లండను E.R.5

మూత్ర వ్యాధికి అద్భుతమైన నివారిణి

రాజమహేంద్రవరము, ఆయుర్వేద నిలయము, ప్రసిద్ధ వైద్యులు శ్రీనారాయణ పండిత స్వామి శ్రీనివాస అయ్యంగారు తమ ఔషధములచే వ్యాధులను చికిత్సలందు ప్రయోగించి మేలు చేసిరి. వారు చేయు చికిత్సా పద్ధతులు నూతనముగా మాటకు అవకాశము కలిగెనది. వారు అతిసూక్ష్మముగా కల్పించిన వాస్తవ ధనములనే చెప్పగలను. మిక్కిలి కఠినపథ్యము లేకనే రోగము నివారణము కాగలదు, 10 దినములలో మూత్రము నందుండు తీపి పూర్తిగా తగ్గి మనిషి సామాన్యముగా మందు తీసికొనవచ్చును.

రావుబహదూర్ ఏ. ఎస్. కృష్ణారావు బి. ఏ, బి. ఎల్.

హైకోర్టు వకీలు,

చెన్నపురి శాసనసభా సభ్యుడు, జిల్లాబోర్డు అధ్యక్షుడు.

తేదీ 27-4-25

సంతానం పుట్టకుంటే 106-1

'కాంట్రా సెప్టిన్'

ఒక్కటే సులభమైన సురక్షితోపాయం.

16 మోతాదుల ట్యూబు 1-12-0

ట్యూబులకు ఇతర వివరములకు:—

డి రాయ్ ల్ రోడ్, 102, గ్రాండ్ నార్త్‌-సౌత్ ఏజెంటు

ది సోషల్ హైజీన్ సిండికేట్

ఇతర వివరములు అండ్ ప్రసిద్ధుల వద్ద కూడ దొరకును

రత్న పురుష లేహ్యం

మా లేహ్యం వలన కాలము చిరకాలము నిలిచియున్నది. కలి లోకమునందు శక్తినష్టము తగ్గించి బలము కలుగజేయుటకు దీనికి మించినది లేదని చెప్పవచ్చును. ఇట్టి పేరుగల అనేకములు వచ్చుచున్నవి. మోసపోకుడు.

(భగలేహ్యం) నెలకు 1 డబ్బీ కి వెల 3-4-0 లు. విడిగా కొనినచో డబ్బీ 1-8-0

శ్రీపట్టాభిరామ వైద్యశాల,

రాయవరము, తూర్పుగోదావరి జిల్లా.

POLINES

GONO MIXTURE

"పాలినీస్ గనో మిక్చర్"

గనేరియా, లెకోరియాకు అమోఘమైన శాస్త్రీయ పరిశోధనము. 5 దినములలో వ్యాధిని సమూలముగా నాశనమొనర్చును. వైద్యులందరిచే శ్లాఘింపబడి అనేకులచే వాడబడుచున్నది.

1. మొదటి డోసుతోనే మంట నివారణ కాగలుగును,
2. 12 గంటలలో స్రవించుట ఆగిపోవును.
3. 5 దినములలో పూర్తిగా నయమొనర్చుటను.

ఒకమారు వాడిచూచిన, దాని అద్భుతగుణము మీకే కనుగొనగలరు.

16 డోసులకు సరిపోవు సీసా 1 కి రు 3/-

పోస్టేజి ప్రత్యేకం రు 0-7-0 128-2

పూర్తి వివరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.

D. POLINES & Co.

Manufacturing Chemists,

5, Harimohan Roy Lane

Beliaghata, CALCUTTA

చెన్నపురి శాసనసభ

ప్రశ్నోత్తరములు

(21-1-30 తేదీ సమావేశము)

మహానంది నీటిసప్లయి స్కీము

శ్రీయుత ఏ. రంగనాథమొదలియారుగారు

ప్రశ్న:—(ఏ) నంద్యాల మునిసిపాలిటీకొరకు మహానంది నీటిసప్లయి స్కీము విచారింపబడునా?

(బి) మహానంది దేవాలయావరణము చేరకుండ పూర్వమే మహానంది నీటిప్రవాహము సదరు స్కీమున కుపయోగింపబడునా?

(సి) ఈ విషయముగూర్చి ప్రభుత్వమువారు హిందూమత దేవాదాయముల బోర్డుయొక్కయు, కర్నూలు జిల్లాబోర్డు యొక్కయు సలహా దీసికొనియున్నారా? అట్లయినచో, వారి యభిప్రాయమేమి?

(డి) మహానంది నీటిప్రవాహము పైరీతిగా నుపయోగింపబడుటవలన దేవాలయముయొక్క పవిత్రతకు భంగము కలుగునని ఆక్షేపణలు ప్రభుత్వమువారికి చేరియున్నవా?

(ఇ) స్కీము యింతవరకు విచారింపబడకున్నచో, యిక ముందు విచారింపబడుటకు ప్రభుత్వమువారు ఉత్తరువు గావింపదలచియున్నారా? అట్లయినచో, స్కీమునకు సంబంధించిన నీటికాలువలను దీసికొనుటకు బోరింగు నూతులు దేవాలయావరణమునకు వెలుపల త్రవ్వబడునా లేక వెలుపలను త్రవ్వబడునా?

జవాబు:—(ఏ) అవును.

(బి) స్కీము యింకను విచారింపబడవలసి యున్నందున నీటిప్రవాహము దేవాలయావరణము చేరకుండపూర్వ ముపయోగింపబడునో లేదో చెప్పుటకు వీలులేదు

(సి) హిందూ మతధర్మ దమయంతీ బోర్డుయొక్క సలహాదీసికొబడలేదు కాని, కర్నూలు జిల్లాబోర్డు ప్రభుత్వమువారి దృష్టియందుంచుకొని విడివిడిగా వ్రాయబడవలసినదిగా కోరెను

(డి) అవును.

(ఇ) స్కీము విచారణ 1930 సం॥ మార్చిలోపున ప్రారంభింపబడును ఆరోగ్యశాఖ మంత్రిగారు సదరు స్థలమును దర్శింపదలచియున్నారు అపిమ్మట నే నూతులు త్రవ్వబడు స్థలము నిర్ణయింపబడును.

నంద్యాల నీటిసప్లయికొరకు యితర స్కీములు

ఏ. రంగనాథ మొదలియారుగారు

ప్రశ్న:—(ఏ) మహానంది నీటి సప్లయి స్కీముగాక మరియొక స్కీము, అనగా ఇప్పుడు కర్నూలు మునిసిపాలిటికి నీటి సప్లయిచేయుచున్న కర్నూలు కడప కాలువనుండి నంద్యాలకు నీటిసప్లయి గావించు స్కీము ప్రభుత్వమువారిచే విచారింపబడుచున్నదా? అట్లయినచో, సదరు స్కీములకు ప్రారంభ ఖర్చులు మొత్తమెంత? తదుపరి సాంవత్సరిక ఖర్చుల మొత్తమెంత?

బి. నంద్యాల మునిసిపలు రేటుపేయర్లు తమ పురమునకు నీటిసప్లయికొరకు అధికపన్ను చెల్లింపవలెనని ఆక్షేపణ సభలను జరిపి, తమ తీర్మానములను ప్రభుత్వమువారి కంపియున్నారా?

జవాబు.—(ఏ) మహానంది నీటిసప్లయి స్కీముగాక యితర స్కీము లేదియును ప్రస్తుతము విచారింపబడలేదు. కాని, మహానంది స్కీము ఆమోదింపబడక పూర్వము కర్నూలు కడప కాలువనుండి నంద్యాలకు నీటిసప్లయి గావించువిషయము విచారింపబడియుండెను. కాలువ స్కీము (ఏ) యొక్క ప్రారంభ ఖర్చు మొత్తము రూ 10,33 300 లును, తదుపరి సాంవత్సరిక ఖర్చు రూ 16,870 లును, కాలువ స్కీము (బి) యొక్క ప్రారంభ ఖర్చు మొత్తము రూ 9,42,400 లును, తదుపరి సాంవత్సరిక ఖర్చు రూ 16,168 లును అంచనా వేయబడెను. మహానంది స్కీమునకు ప్రారంభఖర్చు రూ 8,00,000 లును, తదుపరి సాంవత్సరిక ఖర్చు రూ 4,000 లును మాత్రమే అంచనా వేయబడెను. మహానంది స్కీము ఖర్చు యితర స్కీముల నిర్మాటికంటె తక్కువయగుటచేతను, కాలువ నీటికంటె మహానంది నీరు పరిశుద్ధమగుటచేతను, మునిసిపలు సంఘమువారు మహానంది స్కీము నామోదించిరి.

(బి) నంద్యాల పౌరులచే జరుపబడిన ఆక్షేపణ సభల యొక్క తీర్మానములు ప్రభుత్వమువారికి చేరియున్నవి.

మహానంది క్రింద భూములకు నీటి పారుదల

ఏ. రంగనాథ మొదలియారుగారు

ప్రశ్న.—ఏ. కర్నూలుజిల్లా, నంద్యాల తాలూకాలో మహానంది క్రింద నీటి పారుదలగల భూముల వైశాల్యమెంత? అందునుండి రాబడియెంత?

బి. మహానంది నీటి ప్రవాహము నంద్యాల మునిసిపాలిటీ కుపయోగింపబడుచో, పై భూముల కన్నింటికిని నీటి పారుదల నిలిచిపోవుట తటస్థించునా? అట్లయినచో, అందువలన ప్రభుత్వ రాబడి కెంత నష్టము కల్గును?

(సి) ఈ విధముగా రయితుల భూములకు నీటిపారుదల నిలుపుచేయబడినందుకు వారికి నష్టపరిహార మొసగబడునా? ఎతరమున కెంత రేటుచొప్పున నష్టపరిహార మొసగబడును? నష్టపరిహార మొసగబడు భూమియొక్క వైశాల్యమెంత?

జవాబు.—(ఏ) ప్రభుత్వమువారికే భోగట్టా లేదు.

(బి) (సి) మహానంది నీటిప్రవాహమునుండి నంద్యాలకు నీటిసప్లయి గావించు స్కీము విచారింపబడవలసియున్నది. మహానంది క్రింద భూములకు నీటిపారుదల నిలిచిపోవునో లేదో ప్రస్తుతము చెప్పుటకు సాధ్యపడదు.

అపూర్వమైన రకము

సీమకమలములకు, మణులకు

న్యాయమైన ధరల చొప్పున

ఈ దిగువవిలాసమునకు వ్రాయుడు, లేక ఖుద్దున మీరే దయచేయుడు. 187-8

పురుషోత్తందాసు, హరిలాల్ & సన్

తంతివిలాసము "ఓపల్" ఫోను నెం 8477

పార్కుటౌను, మద్రాసు.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్,

స్థాపితం 1923 38-3

హెడ్ ఆఫీసు. మచిలీపట్టణము.

కాకినాడ బ్రాంచి.

సేవింగ్సు డిపాజిట్లు సరసమైన వడ్డీతో పుచ్చుకొనబడుచున్నవి. దరఖాస్తుద యితరవివరములు తెలుపబడును. అన్నివిధములైన బ్యాంకింగు వ్యాపారములు చేయబడును.

పూర్తివివరములకు, హెడ్ ఆఫీసునకుగాని, కాకినాడ బ్రాంచి ఏజంటు నకుగాని వ్రాసిన బడయగలరు.

భో॥ పట్టాభిసీతారామయ్య, దోర్బల సోమనాథశాస్త్రి,

మేనేజింగు డైరక్టరు. సెక్రటరీ.

ఎంపైర్ హిందూ హోటల్ 120

విక్టోరియా టెర్మినస్‌కు ఎదుట

ఫోర్టు బొంబాయి.

విశాలమైనస్థలము, అపరిశుభ్రమైనట్టియు, వసతియైనభవనము, హెయిర్‌కటింగు, ఎలెక్ట్రిక్ దీపములు పంకాలు, గాలి ధారాళముగా వచ్చునట్టి గదులు మొదలగువాటితో అమర్చబడినది. దివ్యమైన ఫర్నిచర్ కూడ గలదు.

టెలిఫోను నెం. 22789.

తంతివిలాసము, "ఫుడ్".

THE EMPIRE HINDU HOTEL, Facing Victoria Terminus, Fort, Bombay.

మదరాసు మార్కెట్ రిపోర్టు

(22-1-30)

నీమలివ్వరి దినుసులు

బియ్యము గోనెలు జీవ్ ధరలు రు అ పై

గారె బియ్యము—"రంగూను" 22 × 22 (బి) రూ 7-15-0 సాధారణరకము రు 7-5-0 "సింహము" 22 × 22 (బి) రు 7-11-0 సాధారణరకము రు 7-1-0 "ఇంజను" 22 + 22 (బి) రు 7-11-0 "సింహము పాము" 22 + 22 (బి) రు 7-10-0 సాధారణరకము రు 7-0-0 "ఆవిమానం" 22 + 22 (బి) రు 7-11-0

బలువ —"రంగూన్" 22 + 22 (బి) రు 9-0-0 సామాన్యరకము రు 7-15-0 "సింహము" 22 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-10-0 "సింహము, పాము" 22 + 22 (బి) రు 8-7-0 సామాన్యరకము రు 7-9-0 "ఆవిమానం" 22 + 22 (బి) రు 8-6-0 సామాన్యరకము రు 7-8-0 "ఏనుగు" 22 + 22 (బి) రు 8-5-0 సామాన్యరకము రు 7-7-0

అపరాలు —1708 (సెట్) రు 12-0-0 1508 రు 11-8-0 1808 రు 10-10-0 నెం 4 రు 6-7-0 నెం 5 రు 7-2-0 78078 రు 7-9-0 " " 78 రు 7-10-0

నూలు

40 నెంబరు (నిలువు 5 పౌ కట్టలు)—టూ(ల్ రు 5-5 6

బలువ (కొంగ) వెలవ ("ఎనిటి గ్యాడ్") రు 6-12-0 వెలవ (నాగరకన్యక) రు 6-0-0 వెలవ (గు ప్తి) రు 6-5-0 వెలవ (గ్రద్దజెండా) రు 6 0-0 శంఖుగుర్తు (ఎర్ర) రు 7-6-0 " రెడ్ స్క్రిక్ ఆకాశ రు 8-6-0

40 నవాళి (పదిపౌనులకట్ట) అయిదు నక్షత్రములు కలర్ బాల్ రు 10-11-0 సెమలి రు

60 నీవు (5 పౌనులకట్టలు)— ఆదర్శ త్రిర రు " (ఎర్ర) "గాడ్జింతల" మార్కు రు " చదుకారము రు 8-4-6 ఎముకడిరాడము రు 7-12 0

కొల్లుకుల్లు	రు 8 0 0
పెన్సిల్సు	రు 7-12 0
సిరాబుడ్డి	రు 8-0-0
తెల్ల "బంగారు"	రు 9-13-0
ఇండియా బ్రిటానియా మార్కు తెల్ల	రు 9-13-0
2/64's Rs 8-6-0	
ఇత్తడిరేకులు—(డిట్ కేట్)	రు 244-0-0
డిటో (ప్రూహారా్)	రు 288-0-0
రాగిరేకు	రు 829-0-0
డిటో	రు

కిరోసిను వెల—

సిక్ కేసు ("వెయ్యి") రు 11-2-0 బర్మా "స్టార్" రు బర్మా "లవర్" రు 9-8-0

ఆక్కరామాటరమెంట్సు ధర—

జూలా "కాడి" రు 28-15-0, ఫిబ్రవరి 24-0-0 మార్చి రు 24-0-0 ఏప్రెల్ రు 24-0-0

వేరుసెనగ నూనె

పీపాలుకు రు 90

ఆముదము

(మిల్ డెలివరి) రు 99, టు రు 100

పదునుచేసినతోలు రతి 1-కి ధరలు

ఆవుతోలు (8 టు 9) "ఆవరంగ్రేడ్"	రు 0-14-0 టు 0-14-6	
,, (కేతిక) ,,	రు 1-0-9 టు 1-1-0	
,, (7-9) బెంగుళూరు	రు 0-14-6 టు 1-0 0	
,, (కేతిక)	రు 1-1-8 టు 1-1-9	
,, 6½ టు 8½ బెజవాడ	రు 0-14-6 టు 1-0 8	
,, (6 టు 7½) విజయనగరము	రు 0-15-0 టు 1-0 6	
,, (7 టు 7½) పెనార	రు 0-15-8 టు 0 15-6	
గడెతోలు	రు 0-9-6 టు 0-10-8	
శిలుపాడితోలు	రు 1-0-9 టు 1-1-8	
ఆవుపాడితోలు	రు 1 9 8 టు 1-11-6	
మేకతోలు (పదునుచేసినది) "ప్రైము"	రు 2-6-0 టు 2-8-6	
,, ,, "మీడియము"	రు 2-5-0 టు 2-6-0	
గొఱ్ఱెతోలు ,, "ప్రైము"	రు 2-10-0 టు 2-11-0	
,, ,, "మీడియము"	రు 2-4-0 టు 2-7-0	
,, ,, "మటివాడ మీడియము"	రు 2-0 0 టు 2-2-0	

వెండి బంగారముల ధరలు

సవరను 1 కి (టోకుధర)	రు 18-6 6
బంగారము (ఇంగ్లీషుబార్) తులం 1 కి	రు 21-10-0
,, (దేశవాటు బార్) ,,	రు 21-7-0
వెండి బార్ 100 తులములు	రు 50-14-0

ఇంజను డ్రైవరుల బుక్ (తెలుగు)

కోట యజ్ఞరామశర్మ, మెకానికల్ ఇంజనీరు (ఆ బా వ)

ఇది స్టీము యింజను డ్రైవరులకు, బాయిలరు ఫైరుమనులకు, ఫిట్టరులకు, ఇంజనీరింగు విద్యార్థులకు, మెకానికల్ అప్రెంటీసులు మొదలగువారికి చాల అవసరము ప్రతియేట మద్రాసు ఇంజను డ్రైవింగు పరీక్షకు పోవువారికి తప్పక నుండదగినది. ఇంజనులు, బాయిలర్లు వాటిసామానుల బొమ్మలు అన్నియు 50 వరకు ప్రచురింపబడినవి వెల రూ 2—0—0 మాత్రమే

వలయువారు— కోట యజ్ఞరామశర్మ, చింతగుంటపాలెం, బందరు

Masulipatam Madras Presidency

అశోక

ఇదియే స్త్రీలపాలిటి—
—వరప్రసాదము!

బహిష్టా కాలమందు కలుగు వ్యాధులన్నిటికిని ఉత్తమమైన మందు గర్భాశయరోగ నివారణి ఇది "అశోక" అను సార్థకనామమును పొందియున్నది

అశోక మిక్చరు 1 4 0
అశోక మాత్రలు 0 12 0

Consulting Physician.
ఆయుర్వేదాచార్య N మాధవమేనన్ AMAC.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు.

Catalogue free. 107 బ్రాడ్వే మదరాసు

ఈ ట్రేడుమార్కు గల్గిన సైకిళ్ళన్నియు అసలైన హెర్క్యులిస్ సైకిళ్ళని ఎరుంగవలెను హెర్క్యులిస్ సైకిళ్ళన్నిటికి, హేండిల్సు, పెడల్సు, హబ్సు అన్నిటి మీద యీ పేరుండును

తక్కువ ధరలో
కొనదగిన
మంచి సైకిల్

హెర్క్యులిస్ను కొనదలచుకొనినవారలకు మంచిలాభమె యని చెప్పవచ్చును హెర్క్యులిస్ సైకిల్లో ప్రతిభాగం గట్టియైయుండగా నిర్మించబడినది 50 సంవత్సరములవరకు గ్యారంటీగా నుండగలదు ఇంతకంటే లాభసాటి బేరం మరేమున్నది జీవితపర్యంతం చక్కగా మన్నుగట్టి దృఢమైన చక్కని సైకిల్ మిమ్ములను ఎక్కడికైనను గొంపోగలదు డబ్బు లాభం, టైము వృధాగాకయుండు హెర్క్యులిస్ సైకిల్కు డన్లప్ టైర్లు, డన్లప్ రిమ్సు, బ్రూక్సు సాడిల్ అమర్చబడినవి

హెర్క్యులిస్ను చూచి దానిధరను చూడుడు వెల ఎంత తక్కువో ప్రపంచమందు వివిధా తయారుచేయబడు కంపెనీవారిచే గ్యారంటీ పొందుటకన్న మరేమి కావలెను

Hercules
Cycles

మీ దబ్బుకు తగిన వస్తువిదియే

50 సంవత్సరములవరకు ధోకాలేదు లోకల్ సైకిల్ డీలరువద్దకు వెళ్లి హెర్క్యులిస్ సైకిల్ను గురించి సంగతులు అడిగి తెల్సుకొనుము.

అన్నియు విశదముగా తెల్పును.

Made by

The Hercules Cycle & Motor Co, Ltd. Birmingham England

వృత్తాంతలేఖలు

తిరుత్తని వార్తలు

(స్వకీయవిలేఖరి)

తాలూకాబోర్డు ఉపాధ్యక్షుని ఎన్నిక

జనవరి, 19 — శ్రీ యూనియందలి కార్వేటినగరం తాలూకాబోర్డు ప్రత్యేకసమావేశము నిన్నటిదినము సాయంత్రము 2 గంటలకు సదరు బోర్డు అధ్యక్షులగు శ్రీయుతులు డి మునిరత్నం నాయుడుగారి అధ్యక్షతను సమావేశమైనది. ఇందు మించుగా సభ్యులందరును వచ్చియుండిరి. ఖాళీగా యుండిన బోర్డు ఉపాధ్యక్షస్థానమునకు నారాయణవరంవాస్తవ్యులగు శ్రీయుతులు సి వి రంగం శేషిగారిని ఏకగ్రీవముగా ఉపాధ్యక్షులుగ ఎన్నుకొనిరి.

తీర్మానములు

నిన్నటిదినమే సాయంత్రము 3 గంటలకు సమావేశము గాబడిన కార్వేటినగరం తాలూకాబోర్డు సాధారణ సమావేశములో 1930-31 సంవత్సరముల బడ్జెటును ఒప్పించి తీర్మానించిరి మరియు తిరుత్తని డివిజనులో చేరిన అత్తిమాంజేరి గ్రామమున రూరల్ డిస్పెన్సరి (పల్లెటూరి వైద్యాలయము) నొకదానిని స్థాపించునట్లును తీర్మానించిరి

ఆసభలోనె శ్రీయుతులు సి. వి. రంగం శేషిగారు ఈ క్రిందితీర్మానము ప్రతిపాదించుటతో ఏకగ్రీవముగా సంగీకరింపబడినది

"చెన్నపురి రాజధానిలోని మధుపానవిక్రయశాలలన్నిటను ఇరువదిసంవత్సరములకు లోపుగ సంపూర్ణముగ తీసివేయునట్లు చెన్నపురి శాసనసభవారు తీర్మానించియుండు మేరకు సంవత్సరమునకు మాటికి 5 అంగళ్లనెంతువనైనను శాసనసభవారి తీర్మానమును పూర్తిచేయుటకుగాను యీ జిల్లాలోని అంగళ్లను మూసివేయవలయుననియు, అట్లు చేయుటకు మొదటిపెట్టుగా స్వల్పాదాయము కలిగిన పుత్తూరి డివిజనులోని కాళికాపురం, పన్నూరు గ్రామములలోని కల్లంగళ్లను స్థిరముగా 1-10-30 వ తేదినుండి మూసివేయవలయు ననియు జిల్లాకలెక్టరువారిద్వారా యీ బోర్డువారు ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు.

మదరాసు రాష్ట్రీయ సహకార యూనియను

19-1-30 తేదీ మధ్యాహ్నము 12 గంటలకు రాష్ట్రీయ యూనియను కార్యనిర్వాహకసభ సర్వెంట్సు ఆఫ్ యిండియా ఆఫీసులో సమావేశమయ్యెను. యూనియను అధ్యక్షులగు మహారాజశ్రీ వేమవరపు రామదాసు పంతులుగారు యీ దిగువ సభ్యులు సభకు హాజరైరి

1 వి. వెంకటసుబ్బయ్యగారు (మదరాసు.)
2 నరసింహదేవర సత్యనారాయణగారు (గోదావరి)
3 శ్రీరాంబాబు నాయుడుగారు (మదరాసు)
4 మరుదోళి మొదలియారుగారు (నార్తు ఆర్కాటు)
5 గంగాధర శాస్త్రిగారు (అనంతపురం.)
6 రామకృష్ణరావుగారు (నెల్లూరు)
7 కంఖుమీనన్ గారు (మలబారు.)
8 నాగస్వామిగారు (మధుర)

1 మదరాసు రాష్ట్రీయ సహకార యూనియను మహాజనసభయు, రాష్ట్రీయ సహకారసభయు ఏప్రియలు మాసమున మదరాసులో జరుపుటకు నిశ్చయింపబడినది. రాష్ట్రీయ సభాధ్యక్షుని నిర్ణయించుటకు యూనియను అధ్యక్షులకు అధికార మిచ్చిరి. యూనియనువారే ఆహ్వానసంఘముగ యుండుటకు ఏర్పాటు చేయబడినది.

2 మదరాసు రాష్ట్రీయ బ్యాంకువారు యూనియను వారిచె నిర్వహింపబడుచున్న గ్రామపునర్నిర్మాణ కేంద్రస్థలముల సహాయార్థము 9 వేల రూపాయిలును, యూనియను వారు రాష్ట్రములో ప్రచారముచేసి, సహకారోద్యమ ప్రబోధము కలుగజేయుటకు 5 వేల రూపాయిలును, మొత్తం 14 వేల రూపాయిల విరాళ మొసగిరి. సదరు మొత్తములో నుంచి అలమూరు, గద్దపల్లెరు, అనంతపురంజిల్లా లేపాక్షి నార్తు ఆర్కాటు జిల్లాలోని శ్రీపురం గ్రామపునర్నిర్మాణ సెంటర్లకు వేయిరూపాయిల చొప్పున విరాళము యిచ్చుటకు ఆమోదించి, నెల్లూరు జిల్లాయందు కూరుపేట, బళ్లారిజిల్లాలో నిర్వహింపబడుచున్న సెంటర్లువారిని ముందు విరాళము పొందుటకు వెంటనే గతసాలం నివేదిక పంపవలసినదిగా కోరిరి. ఈసాలు నూతనముగ మరిరెండు సెంటర్లు స్థాపించుటకు నిశ్చయించిరి రాజమండ్రిలో నిర్వహింపబడుచున్న రామదాసు కో ఆపరేటివు యిన్‌స్టిట్యూటునకు యీటగూడ వేయిరూపాయిల విరాళము యియ్యవలసినదిగా రాష్ట్రీయ బ్యాంకువారికి సిఫారసుచేయుచు రిజిస్ట్రారుగారి యితర సెంటర్సులోవలెనే యిక్కడకూడ ప్రభుత్వవిరాళము మంజూరు చేయవలసినదిగా కోరిరి.

ఆయా ప్రాంతములలో నిర్వహింపబడుచున్న యిన్‌స్టిట్యూట్లను యూనియనులో స్థానమిచ్చుటకును, భూమితనఖా బ్యాంకులకు సభ్యత్వము నిచ్చుటకు యూనియను నిబంధనలు మార్చుటకు మహాజనసభవారికి సిఫార్సు చేసిరి యూనియను తరపున బ్యాంకింగు రూల్సు కమిటీవారివద్ద సాక్ష్యమిచ్చుటకు, వెంకటసుబ్బయ్యగారిని, శ్రీనివాసరావుగారిని నియోగించిరి.

(స్వకీయవిలేఖరి)

బెజవాడ

(స్వకీయవిలేఖరి)

దొంగలించబడిన సొమ్ము దొరకుట

జనవరి 18 — రెండువారముల క్రిందట గవర్నరుపేటలో డాక్టరు గోపీనాథశాస్త్రిగారి ఇంట్లో రు 2500/ల సొమ్ము వస్త్రములు దొంగలించబడెను గవర్నరుపేట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు సూర్యదేవర రామచంద్రరావుగారు చాకచక్యముతో దొంగను పట్టించి రు 1000/ల విలువగల బంగారునగలను పట్టుకొనిరి. మిగిలిన సొమ్ముకూడ దొరకవచ్చునేమో [illegible] తీయుచున్నారు.

గవర్నరుగారి రాక

గవర్నరుగారు వచ్చు 7 వ ఫిబ్రవరి ఉదయమునవచ్చి స్టేషనులోనే స్పెషలు ట్రైనులో నివసించుదురట. ఉదయమున అనకట్ట, వాటరువర్క్సుమొదలగు యెలెక్ట్రిక పవరుహవుసు ప్రారంభోత్సవమును జరుపుదురు అటుపైని భారత మహిళాసంఘమునకు విచ్చేయుదురు అచట శిశువులయుపయోగార్థము నూతనముగా నిర్మింపబడిన గృహప్రవేశమహోత్సవము గవర్నరుగారి భార్యగారిచే జరుపబడును. సాయంత్రము మ్యూజియం ఆవరణయందు మీర్జాపురం రాజాగారు గవర్నరు దంపతుల గౌరవార్థము అల్పాహారవిందు నొసంగెదరు. మరునాడు మోటారుమీద బందరు వెళ్లుదురు.

ఈ మ్యునిసిపాలిటీవారొసంగు సన్మానపత్రమునందు గల కోర్కెలలో కొన్నింటిని నిం దుదహరించుచున్నాను గవర్నమెంటువారు ఇదివరలో సంపాదించిన యకరముల భూమిని పట్టణాభివృద్ధికై మ్యునిసిపాలిటీకిమ్మని ఒక కోరిక డ్రయినేజి స్కీమును మ్యునిసిపాలిటీకి ఒప్పగించితే త్వరలో పనులు సానుకూలమగునని రెండో కోరిక. మూడవకోరిక వాటరు వర్క్సునకు కావలసిన గ్రాంటును శాంక్షన్ చేయుమని మరొక కోరిక బెజవాడ పట్టణమునకు శాసననిర్మాణ సభలో నొక స్థానము నొసంగవలయుననిరి.

కో ఆపరేటివ్ రిజిష్ట్రారుగారి రాక

జనవరి 18 — కోఆపరేటివ్ రిజిష్ట్రారు డి యస్. ప్రాశీగారు 15 వ తేదిని బెజవాడకు విచ్చేసి ఇచటనున్న వివిధములగు సహకారసంస్థలు, ఆఫీసులను చూచిరి. ఆంధ్ర కో ఆపరేటివ్ ట్రెయినింగుపాఠశాలవద్ద ఆయనగారికి సన్మానపత్రము సమర్పించి ఆయనగారి గౌరవార్థము అల్పాహారవిందు ఏర్పాటు చేసిరి ట్రెయినింగుపాఠశాల విద్యార్థులు సహకారనాటకమును తెలుగులో ప్రదర్శించిరి 1928-29 సంవత్సరములో జరిగిన పరీక్షలయందు ప్రథమతరగతిని గెలుపొందిన యీ కో ఆపరేటివ్ ట్రెయినింగుపాఠశాల విద్యార్థులకు గుడ్లవల్లేరు భూమితనఖాబ్యాంకి ప్రెసిడెంటు శ్రీయుత రావుసాహెబు గుడ్లవల్లేరు వెంకటరత్నం పంతులుగారిచే నొసంగబడిన పతకములను రిజిష్ట్రారుగారు ఆయా విద్యార్థులకు పంచిపెట్టిరి.

గుడ్లవల్లేరు, ఇప్పటన్నాడు భూమితనఖాబ్యాంకులను, బందరు సెంట్రల్ బ్యాంకిని, బెజవాడ సెంట్రల్ బ్యాంకిని చూచిరి బెజవాడబ్యాంకిలో వడ్డీరేటు 9 3/6 నుండి తొమ్మిదికి తగ్గించుటను గూర్చి ఆలోచించిరి నిన్న మధ్యాహ్నం గుంటూరు వెళ్లిరి

అల్పాహారవిందు

బెజవాడ, జనవరి 20 — స్పెషల్ ఆయకట్టుడివిజనుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగ నుండిన శ్రీయుత ఆర్. అన్నాదొరై అయ్యంగారు గోదావరి వెస్టరన్ డివిజనుకు బదిలీ అయినందున వారి గౌరవార్థము డి పి డబ్ల్యు క్లబ్బువారు 19 వ తేది ఆదివారం సాయంత్రము అల్పాహారవిందు ఏర్పాటు చేసిరి డి పి డబ్ల్యు. యిలాకా ఉద్యోగులు, ఇతర ఉద్యోగస్థులు పలువురు విందుకు విచ్చేసిరి.

అన్నాదొరై అయ్యంగారు 6 మాసముల క్రిందట యీ డివిజనుకి వచ్చిరి కృష్ణాడెల్టా నీరును ఇంకను దాదాపు 3 లక్షల యకరములకు పారుదలచేయవచ్చునని నిరూపింపగలిగిరి. గవర్నమెంటువారికి రిపోర్టునంపిరి. ఈ రిపోర్టు కొలదికాలములో గవర్నమెంటువారు ఆమోదింపవచ్చును. అయ్యంగారు బీదలయెడ చాల దయగలవారు. రయితుల క్షేమమునుగూర్చి సదా ఆలోచించును. వీరు ఆలోచించిన పద్ధతులను అములులో పెట్టుటకి వీరు బదిలీయగుట రైతుల దురదృష్టమేమో

THE DEAF HEAR!

Sufferers from Deafness, Noises in the Head, or Nasal Catarrh, should not fail to try the "AURAL HERB COMPOUND" This old-fashioned Herbal Remedy has permanently overcome numerous very severe and long standing cases, some of which have been considered 'hopeless' A Doctor says,—"*I frequently prescribe it to my patients, with highly satisfactory results*" Recommended with utmost confidence Price Rs 3/- per Box, post free anywhere *Descriptive leaflets free.*
Address —AURAL MEDICATION Co, 160, Birkbeck Road, Beckenham, England

ACACIA Toilet Soap

గుడ్విన్స్ అకేషియా టాయిలెట్ సబ్బు వుపయోగించి, ఎక్కువ సౌఖ్యము పొందుడు. ఇంతకన్న నిర్మలమైనది లేదు. దానియొక్క సువాసన మిక్కిలి సంతృప్తి కలిగించును. పరిమళము, మన్నికైన టాయిలెట్ సంబంధమైనవియే దట్టి ప్రఖ్యాతి వ్యాపించును.

సోల్ ప్రతినిధి:— ఆల్‌ఫ్రెడ్ డబ్ల్యూ బ్రౌన్
బాక్సు నెం 875, బొంబాయి.

గుడ్విన్స్ మాంచెస్టరువారిచే తయారుచేయబడినది

ప్రావిన్షియల్ బ్యాంకింగు విచారణసంఘ సభ్యులకు బళ్లారిలో నిచ్చిన తేటవిందుసందర్భమున తీయబడిన ఛాయాపటము (ఫోటో. బాబు, బళ్లారి.)

చెన్నపురి బాలభటులు ప్రయాగ కుంభమేళకు వెడలుట (ప్రె. ఫో. బీ.)

ANDHRA PATRIKA

గ్రేసు ఆనందరావు సతిగారు

నెల్లూరు మ్యునిసిపలు కౌన్సిలు సభ్యురాలుగ ప్రభుత్వము వారిచే నియమింపబడెను

తిరువళిక్కేణి శ్రీ శారదా సంఘ వార్షికోత్సవము గత శనివారమునాడు జరిగెను. రాఘవన్ సతిగా రధ్యక్షత వహించిరి. (ప్రె. ఫో. బీ)

మహిళా సమావేశము

శ్రీమతి సరోజనీదేవిగారి యధ్యక్షోపన్యాసము

బొంబాయి, జనవరి—స్త్రీలకు స్వాతంత్ర్యవిషయమున కలహకాలమువంగవలయునని నెడి 'ఫెమినిస్టు' తాము కామనియు, కేవలము పురుషునికి, స్త్రీకి సమాన స్వాతంత్ర్యముండవలయుననుట యే తమయాదర్శమనియు, స్త్రీల కేవిషయము నందయినను ప్రత్యేక హక్కు లుండవలయు ననుట తమకోర్కె కాదనియు శ్రీమతి సరోజనీదేవిగారు తమయధ్యక్షోపన్యాసమున నుడివిరి. సాంఘికముగను, రాజకీయముగను భిరతనర్ష ముస్వస్థితిని పొందుటకు యత్నించుచున్నది ఈ యవసరమున హైందవ నారీమణులు తాము చాలకాలమునుంచి నిరచయన్న తమ విధులు తిరుగా నిర్వర్తింప యత్నించుచుండుట, భావ్యభివృద్ధికి శుభసూచకమేయగును. అంతర్జాతీయ సఖ్యతేయస్కరమని యెంచెదము. ఇతరదేశముల ప్రజలతో హైందవస్త్రీలు సంబంధము కలుగజేసి కొనవలయునని, వారు కేవలము విధేయలని యెంచరాదనియు రనియుంటకాని నిజము కాదు దేశము యొక్క దుస్థితి ఫలితముగా, నేడు జాతీయవాదులు హిందూదేశము కొరకే తీక్ష్ణముగా పోరుచుండిరి, కాని, ఇది శాశ్వత స్వత్వోపాయము కాదని ఎల్లరును గమనించవలెయును ... నొకటి

స్త్రీలు శాంతిదూతలు

తమయుపన్యాసమును ముగించుచు స్త్రీలు శాంతిదూతలనియు, సామాన్యవాస్కులకొరకే వారు పోరు చుండిరనియు ఒక దేశ మింకొక దేశమును నష్టపరచుండుటకే వారి కోర్కెయనియు, కొంతకాలము నుండి స్త్రీలకు ప్రత్యేకముగా సమ దేశముల వారు ఏర్పరచిన సౌశ్యకత మాయమగునని నుడివిరి

(శ్రీ. ప్రె.)

స్వదేశ సంస్థానాధీశ్వరులకు అభయము

బీహారు గవర్నరొనంగుట

ధేవకనాల్ (బీహారు), జన 20—ధేవకనాల్ రాజా గవర్నరుగారికి స్వాగతపత్రము నొకదానిని సమర్పించిరి. గవర్నరుగారు జవా బొసంగుచు, బ్రిటీషు ఇండియాలో రాజకీయములకు మార్పుల గావించునపుడు, స్వదేశ సంస్థానముల విచిత్రస్థితిని గమనించుట యవసరమని ప్రభుత్వమువారు గుర్తించియే యున్నారని సెలవిచ్చిరి హైందవాదర్శముల కనుగుణ్యముగు రాజకీయ సౌధమును నిర్మించునపుడు, ప్రణాదులలో స్వదేశ సంస్థానములును చేర్చబడవలయు ననుటయు ప్రభుత్వమువారు తలంచిన విషయమే. రౌండుటేబిలు సభకు నియమిత సంఖ్యాకులే వెళ్లుటకు వీలయినను, చిన్న సంస్థానముల శ్రేయస్సు గాని, మరియే యల్పసంఖ్యాక వర్గమువారి శ్రేయస్సుగాని, వాంఛింప బడదని భయపడుట కవకాశముండి యుండలేదు.

(అ. ప్రె.)

తిరుపతి డి॥ ము॥ కోర్టు

S C 934/1929

వాది:—వె. వెంకట రెడ్డి,

ప్రతివాది:—అడపాల నరసింహులు.

వాది యీ కోర్టులో ప్రతివాదిపై 46-7 6 లకు ప్రోనోటు దావా దాఖలు చేసియుంటున్నాడు. సదరు దావా 30-1-30 వాయిదా వేయబడి యుంటున్నది. సదరు వాయిదాకు ప్రతివాది కోర్టుకు హాజరు కానియెడల ఎక్సుపార్టీగా డిక్రీ చేయబడు ననేసంగతి యిందుమూలముగా తెలియచేయడమైనది.

సి. రాజగోపాలాచారి, బి. ఏ.

25-1-30 వాదివకీలు.

ఆలహాబాదు కుంభమేళ ఉత్సవము

అలహాబాదు, జన 20.—నేటిదినము కుంభమేళఉత్సవముసందర్భమున ఆర్యసమాజమువారు వర్ణాంతరపంక్తి భోజన సంతర్పణ గావించిరి

నేటిదినము ఒక హిందూబాలిక క్రైస్తవులతో కలసి పోవుచుండెను హిందూబాలికను క్రైస్తవమతమునందు చేర్చుకొన వారు ప్రయత్నించుచున్నారని దలచి కొందరు వారిని అడ్డగించిరి హిందూబాలిక ఆ క్రైస్తవులొద్ద ఉద్యోగము చేయుచున్నట్లు తేలెను పోలీసువారీ విషయమై విచారణ జరుపుచున్నారు

నేటిదినము పోలీసువారొకదొంగను పట్టుకొనిరి ఆతడు పిచ్చివానివలె ప్రవర్తింప మొదలిడెను అతని వ్రేలిముద్రలను తీసికొన పోలీసువారు ప్రయత్నించిరిగాని, అతడు వెర్రివానివలె ఎగురుచుండెను పలువురు పోలీసువారు అతనిని గట్టిగ పట్టుకొని బలవంతముగ వ్రేలిముద్రలను తీసికొనిరి (శ్రీ ప్రె.)

బందరు స॥ జడ్జిగారి కోర్టులో

I P No 6/29

పిటిషనరు:—ఈదర శోభనాద్రి,

And

రెస్పాండెంట్లు:—(క్రెడిటర్లు) ఇవటూరి సుబ్బారాయుడు వగైరా.

ఈపైన నమోదు చేయబడిన పిటిషనరులు బందరు సబార్డినేట్ కోర్టులో 6-1-30 తారీఖున యిన్‌సాల్వెంటుగ డిక్లరు చేయబడినాడు. అఫిషియల్ రిశీవరుగారిని రిశీవరుగా ఏర్పాటు చేయడమయినది డిశ్చార్జికాలము 1 సంవత్సరము క్రెడిటర్లు వారి ఆక్షేపణలు అఫిషియల్ రిశీవరుగారియెదుట రూలు ప్రకారం దాఖలుపరచుకోవలెను.

సి. వరదరాజులు,

సబార్డినేటు ఐ

అసెంబ్లి ప్రతిష్టంభము

ఇర్విన్ప్రభువుగారు పటేలుగారితో ఈ నెల 24-వ తేదీ ఈ విషయమై మాట్లాడెదరు

ఢిల్లీ, జనవరి 21 — పోలీసు బందోబస్తు విషయమై భారతశాసనసభయం దేర్పడిన ప్రతిష్టంభము విషయమై పటేల్ పెయ్యు గారు గారికిని ఇర్విన ప్రభువుగారికిని తంతివార్తల ద్వారా ఉత్తర ప్రత్యుత్తరములు జరిగినవని రూఢిగ తెలియుచున్నది. ఈ తంతివార్తల మూలముననే 24-వ తేదీనాడు ఇర్విను ప్రభువుగారు అధ్యక్షులు పటేలుగారు కలసి మాట్లాడుటకు ఏర్పాటులు గావింపబడినవనికూడ తెలియుచున్నది ఇర్విను ప్రభువుగారు 28-వ తేదీ ఢిల్లీ చేరెదరు. 24-వ తేదీనాడు రాజప్రతినిధి ఈ విషయమై తీర్మానము కలుగజేసికొని ఈ సమస్యను అనుకూలమగు విధమున పరిష్కరింపబడిన 25-వ తేదీన రాజప్రతినిధి భాషణ్యా గిలకే ఉపన్యసింపవలసియుండును. ఈ సమస్య ఏదో ఒకవిధముగ పరిష్కారమగునంతవరకు గ్యాలరీలను మూసి యుంచుటకు అధ్యక్షుడు నిశ్చయించుకొనియున్నాడు. తను అధికారమును నిలవబెట్టుకొనుటకై ప్రభుత్వమువారుకూడ తీవ్రముగ ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది. ఇండియా ప్రభుత్వమువారు అధ్యక్షునకు లొంగిపోవలెను లేకున్న విశ్వాసరాహిత్యతీర్మానము మంపాదించి అధ్యక్షుని ఉద్యోగమునుండి తొలగింపవలెను. ఈ రెండుమార్గములే ప్రభుత్వమువారికి గల వని ఇంతవరకు తలంపబడెను. కాని, మరియొకమార్గ మున్నదని కొందరు సూచించుచున్నారు. గ్యాలరీలకు ప్రేక్షకులను రానిచ్చు అధికారము అధ్యక్షునికున్నను, శాసనసభయందలి గ్యాలరీలను అధ్యక్షుడు మూయకూడదనియు, గ్యాలరీలకువచ్చు ప్రేక్షకుల సంరక్షణబాధ్యత ప్రభుత్వమువారికే చెందియుండు ననియు, ప్రభుత్వమువారు శాసనసభానిబంధనలను మార్చ వచ్చును. కాని, ఇట్టిమార్పులను ఇండియామంత్రి అంగీకరింపవలెను. ఇందులకు కొంత ఆలస్యమగును. అంతేకాక బెన్వుడ్ బెన్ గారు ఇట్టిమార్పును అంగీకరింతురో అంగీకరింపరో చెప్పుటకు వీలులేదు. (శ్రీ ప్రెస్)

గౌ॥ హోంమెంబరుగారి ప్రకటన

ఏ. రంగస్వామిఅయ్యంగారి విమర్శన

మదరాసు, జనవరి 21 — అసెంబ్లీ ప్రతిష్టంభమును గూర్చి గౌ॥ హోంమెంబరుగారు గావించిన ప్రకటనను విమర్శించుచు, భారతశాసనసభ నేషనలిస్టు పక్షము సభ్యులగు ఏ రంగస్వామి అయ్యంగారుగారు ఈ క్రింది ప్రకటనను గావించుచున్నారు:—

భారత శాసనసభ నేషనలిస్టు సంఘమున ఈ విషయము నన్నిటినరసించియు చర్చ జరిగెను. ఇట్టిపరిస్థితులలో సర్ క్రేరారుగారి ప్రకటన మిగుల విపరీతముగ నున్నది. భారతశాసనసభను సామాన్యజనసమావేశముగ పరిగణించి పోలీసువారి కాపలా అవసరమని సర్ జేమ్సు క్రేరారుగారు ప్రకటించుట ఆశ్చర్యము కలుగజేయుచున్నది. శాంతియుతమగు విధమున ప్రత్యేక సమావేశములు జరుగు స్థలమునకు సమావేశకర్తల అనుమతిలేక పోలీసువారు రాకూడదని చట్టమున్నది. న్యాయస్థానములందు పార్లమెంటు సభలందును పోలీసువారు ఆయా సంస్థల అధికారుల ఉత్తరువుల ననుసరించి ప్రవర్తింపవలెను. ప్రజాసంరక్షణ బాధ్యత నెపముపై శాసనసభలో పోలీసు కాపలాయుంచుట విపరీతకార్యము. శాసనసభా స్వాతంత్ర్యము నాచరించు పార్లమెంటు చట్టమునకు ప్రభుత్వమువారి చర్య ప్రత్యక్షవిరోధముగ నున్నది. నేషనలిస్టుసంఘమువారి సూచనలను కాంగ్రెసువారు అంగీకరింపనట్లు సర్ జేమ్సు క్రేరారుగారు చెప్పుచున్నారు. కాని ఉపసంఘసమావేశములందు ఈ ప్రతిపాదనల అభిప్రాయము క్రేరారుగారు తెలుపలేదు. ఉపసంఘసమావేశము నందు గజనవిగారి విషయమై రెండు ముఖ్యసూచనలు గావించిరి. భారత శాసనసభాభవనమున వెంపలయుంతయు పోలీసువారి రక్షణ యుండవలయుననియు లోపలిభాగమునందు మాత్రము అధ్యక్షుని ఉత్తరువులకు లోబడిన శాసనసభాభవనపు కాపలావారే కొంతకాలము పోలీసు వారి సహాయముతో కాపలాకాయుచుండవలయుననియు, పోలీసువారి సహాయముకూడ కొంతకాలమునకు పూర్తిగ వదులుకొనవచ్చుననియు వీరు సూచించిరి. ఈ సూచనను సర్ జేమ్సు క్రేరారుగారుకూడ అంగీకరించిరి. నేడు వారుగావించిన ప్రకటనయందు సభాభవనములో సభ్యులను, ప్రేక్షకులను సంరక్షించుబాధ్యత ప్రభుత్వమువారి దనియు, దానిని వారు వదులుకొనజాలరనియు ప్రభుత్వమువారు స్పష్టపరచుచున్నారు. ప్రభుత్వమువారి విధమున రక్షణమును నెపముతో సభ్యులకు అనావశ్యకమగు విధమున పోలీసుకాపలాను ఏర్పరచుట విపరీతముగనున్నది.

అధ్యక్షుడు పటేలుగారి విశ్వాసరాహిత్యతీర్మానము

ఢిల్లీ, జనవరి 22 — నిన్న టిదినము తిరిగి శాసనసభ ప్రారంభమగుటకుపూర్వము అధ్యక్షునిపై విశ్వాసరాహిత్య తీర్మాన ముపపాదించుటకై అధ్యక్షుడు పటేలుగారు అధ్యక్షునికి నోటీసు ఇచ్చిరని రూఢిగ తెలియుచున్నది. కాని ప్రశ్నోత్తరముల ముగిసినపిమ్మట అధ్యక్షుడు పటేలుగారు తీర్మానము నుపపాదింపవలసిన మర్దీరమున పత్రికామూలకముగ అధ్యక్షునకు తెలిపిరి కావున ఈవిషయమై నిన్నటిదినము సభలో ఎట్టిప్రస్తావన జరుగలేదు. ఆంగ్లేయసభ్యులు అవశ్యమైనందున, రాజప్రతినిధి ఢిల్లీ కిచ్చి అన్నివిషయములను స్వయముగ పరిశీలించునంతవరకు ప్రభుత్వమువారి విశ్వాసరాహిత్య తీర్మానమును బలపరచవలదని ప్రభుత్వ ముఖ్యులు స్పష్టపరచుటచే అధ్యక్షుడు తమ తీర్మానము నుపసంహరించుకొనవలసి వచ్చెను. కాని, విశ్వాసరాహిత్యతీర్మాన ముపపాదించు ప్రయత్నము జరుగుటయు, నోటీసుకూడ ఇవ్వబడుటయు జాతీయవాదులకు ఆగ్రహము కలుగజేసినది. భారతీయ శాసనసభ సభ్యులు విషయమై ఇండియాప్రభుత్వమువారు, ఆంగ్లేయులు ప్రకటించుచున్న పానుభూతి కేవలము బూటకమని యీ వారి నిజస్వరూపము బయల్పడుచున్నదనియు వీరు తలంచుచున్నారు. ప్రభుత్వమువారు తమ చర్యను సమర్థించుచు ఒక ప్రకటనను గావించుట వారి పట్టుదలను సూచించుచున్నది. అధ్యక్షునికి లొంగకూడదనియు, అధ్యక్షుడు తన అభిప్రాయములు మార్చుకొనకున్న విశ్వాసరాహిత్యతీర్మానము నుపపాదింప వలయుననియు ప్రభుత్వమువారు పట్టుదలతో నున్నారని తోచుచున్నది. నిన్నటిదినము జాతీయపక్షముల సభ్యులు సమావేశమై ఈ విషయమై ఆలోచనలు గావించిరి. పోలీసుబందోబస్తు విషయమై అధ్యక్షుని చర్య న్యాయసమ్మతముగ నున్నదనియు, ప్రభుత్వమువారు విశ్వాసరాహిత్య తీర్మానము నుపపాదించిన ఆతీర్మానము నోడించ జాతీయపక్షముల సభ్యులందరు శాసనసభ్యత్వములకు రాజీనామా ఇవ్వవలయుననియు పలువురు అభిప్రాయము తెలిపిరి. (శ్రీ ప్రెస్)

జోథ్‌పూరులో ప్రజాసేవకులు ఘోరశిక్షకు పాత్రులగుట

పత్రికాసంపాదకులకు 5 సంవత్సరములు కఠినశిక్ష

జోధ్‌పూర్, జనవరి 21 — 'తరుణ రాజస్థాన్' పత్రికాసంపాదకులు శ్రీయుత జయనారాయణవ్యాసును మార్వారు సంస్థాన ప్రజా సమావేశ కార్యదర్శులగు శ్రీయుత ఆనందరాజ్ సురానాగారును, మార్వార్ హితకారిణిసభకు చెందిన భవర్‌లాల్ సరాఫ్‌గారును గతసంవత్సరము సెప్టెంబరు నెల 28, అక్టోబరు నెల 14, తేదీలను అరెస్టు చేయబడియుండిరి. ఇరువురు సెషన్సు జడ్జీలు వారిమీద గొనిరాబడిన రాజద్రోహనేరమును విచారించి, జయనారాయణవ్యాసుగారికి ఐదుసంవత్సరముల కఠినశిక్షను, 1000రూపాయల జరిమానాయును, ఆనందరాజ్ సురానా భవర్‌లాల్ సరాఫ్ గార్లకు చెరి 3 సంవత్సరముల ఖయిదు శిక్షను, 1000రూపాయల జరిమానాయును విధించిరి. జరిమానా చెల్లింపనిచో మీ మూవురికిని యింకను నొకసంవత్సరపు శిక్ష విధింపబడును. ముగ్గురును జోధ్‌పురమునందలి కేంద్రకారాగారములో నే శిక్షను అనుభవింతురు. (అ. ప్రె)

'అస్పృశ్యులు' మహాత్ముని హితవును వినుట

పార్వతీదేవాలయ సత్యాగ్రహము విరమింపబడుట

పూనా, జనవరి 21:— అధికసంఖ్యాక సభ్యుల యొక్క మిలిచే గత ఆదివారమునాడు సత్యాగ్రహ సహాయక సంఘమువారు గావించిన తీర్మానమును గౌరవించి, పూనా పార్వతీదేవాలయ ప్రవేశ సత్యాగ్రహోద్యమమును 'అస్పృశ్యులు' నిన్నటి దినమున విరమించిరి. సత్యాగ్రహోద్యమ నాయకులగు శ్రీ రాజభోజ్ గారు లాహోరులో మహాత్మా గాంధీ గారిని సందర్శించినపుడు, దేవాలయ ప్రవేశమునకై సత్యాగ్రహమును వలంబించుట మంచిపని కాదని వారికి మహాత్ముడు చెప్పెనని చెప్పియుండిరి. దీనికి ఫలితముగా శ్రీరాజభోజ్ గారే సత్యాగ్రహోద్యమమును నిలిపివేయవలయునని పట్టుబట్టిరి.

ప్రార్థనమార్గ మేరికిని నచ్చుటలేదు

దేవాలయములలోనికి వెళ్లుట కంత్యజులకు హక్కుగలదని ప్రకటింప వలయునని కోర్టువారిని కోరవలెనను తీర్మానము మధికసంఖ్యాకులచే నిరాకరింపబడెను. (అ. ప్రె.)

వాతావరణస్థితి

1930 సం॥ జనవరి నెల 22-వ తేదీ బుధవారము

స్థలములు	గత 24 గంటలలో అత్యధిక ఉష్ణము	గత 24 గంటలలో అత్యల్ప ఉష్ణము	గత 24 గంటలలో వర్షము	జనవరి 1-వ తేదీనుండి వర్షము	సాధారణము కంటె హెచ్చుతగ్గులు
గోపాల్‌పూర్	81	66	.	0	— 0.2
విశాఖపట్టణము	82	72		0	— 0 8
కాకినాడ	85	71	..	0	— 0 2
మచిలీపట్టణము	85	69	..	0	— 0.2
కర్నూలు	93	67	...	0	— 0 1
బళ్లారి	90	66	..	0	— 0 1
అనంతపూర్	..	...	..	0 1	0
కడప	90	69	...	0 4	+ 0 1
నెల్లూరు	85	70	...	0 1	— 1 2
మద్రాసు	88	68	..	1 5	+ 0 4
కడలూరు	84	70	...	8 5	+ 7 3
వెల్లూరు	84	66	...	1 4	— 0 1
సేలము	99	67	..	0 2	0
కోయంబత్తూరు	85	69	...	0 8	— 0 1
తిరుచునాపల్లి	87	68	...	1.5	+ 0 9
నాగపట్టణము	83	73	...	18 8	+ 12 8
మధుర	88	71	...	0 6	+ 0 1
పాంబన్	83	74	..	4 3	+ 2 7
పాలంకోట	...	..	..	0 7	— 0 5
తిరువేంద్రము	85	72	.	0 6	+ 0 1
కొచ్చిన్	89	75	.	0 3	— 0 3
కాలికట్టు	91	73	..	0	— 0 3
మంగళూరు	87	73		0 1	0
[illegible]	86	62	..	0 2	0
బెంగుళూరు	79	58	...	0 1	0
కొడైకానల్	65	46	...	1 7	— 0 9
కూనూర్	68	49		1 9	

పర్యాలోచనలు:— మబ్బుగానున్నది. రాత్రి వేడిమి 3 మొదలు 5 డిగ్రీలెక్కువ.

ఢిల్లీ:— ఆకాశము నిర్మలముగ నున్నది. రాత్రివేడి మి 4 మొదలు 7 డిగ్రీలెక్కువ.

కర్నాటకము.— శీతోష్ణస్థితి మామూలుగనున్నది.

ఏ. ఏ. నారాయణయ్యరు,
సహాయ వాతావరణ శాస్త్రజ్ఞుడు.

ఆంధ్రరాష్ట్ర అర్చకమహాజనసంఘము

ఈ సంఘము యొక్క అధికారవర్గసమావేశ మీ నెల 26 వ తేదీ ఆదివారం పగలు 12 గంటలకు బెజవాడలో కార్యస్థానమందు జరుగును. శ్రీ సర్వజ్ఞగారికి విజ్ఞప్తి సమర్పించుటను గూర్చియు అన్నిజిల్లాలలోను సంఘముల నేర్పరచుటనుగూర్చియు ఇంకా కార్యక్రమ ప్రవేశపెట్టె యితర విషయములను గురించియు చర్చింపబడును.

వేదాన్తం శ్రీనివాసాచార్యులు,
కార్యదర్శి

గుంటూరు, నెల్లూరు మండలముల అసెంబ్లీసభ్యత్వము

చెన్నపురి పచ్చయప్పకళాశాల యందు చరిత్ర - అర్థశాస్త్రోపాధ్యాయులుగ పనిచేయుచున్న శ్రీ గోగినేని రంగనాయకులుగారు (బి. లిట్) గుంటూరు - నెల్లూరు మండలముల లోని ప్రముఖులగు కొందరు అసెంబ్లి వోటరులకోరిక పైని శ్రీ ఎన్. జి. రంగా పెరుమాళ్ నాయుడుగారిచే ఖాళీచేయబడిన అసెంబ్లి సభ్యత్వమునకు నిలచెదరని తెలియుచున్నది. వీరు పండిత మదన మోహన మాలవ్యాగారు స్థాపించిన జాతీయవాద పక్షమునందుండి పనిచేయ తలంచిరనికూడ తెలియుచున్నది.

(ఒకవిలేఖరి.)

కాకినాడలో గొప్ప బహిరంగసభ

(స్వకీయవిలేఖరి)

నాయకుల హెచ్చరిక

కాకినాడ, జన 31:—నిన్న సాయంకాలము 5-30 గంటలకు కాకినాడ హైందా వెంకట గలపతి పురమందిరమున కాంగ్రెసు ఆజ్ఞల ప్రబోధము చేయుటకై గొప్ప బహిరంగ సభ గావింపబడెను శ్రీయుతులు దువ్వూరి సుబ్రహ్మణ్యం, గోరుగంతుల బ్రహ్మానందంగార్లు జాతీయకీర్తనములు పాడి సంపూర్ణ స్వాతంత్ర్యోత్సాహమును పెంపొందింప జేసిరి.

శ్రీ ఆంధ్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు పొట్లూరి సత్య నారాయణగారు లాహోరు కాంగ్రెసు అయిన తర్వాత యిదే ప్రథమసభ యని తెలియజేయుచు సంపూర్ణస్వాతంత్ర్యమని యర్థము ప్రకటించిన తోడనే గల యుత్సాహము యీ యధి కసమావేశము వల్లనే తెలియుచున్నదనియు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య గారిని సభాధ్యక్షులుగా నుండగోరిరి ఆయన అధ్యక్షస్థానము నలంకరించిన పిమ్మట,

శ్రీ రామచంద్రుని వెంకటప్పగారు

ఉపన్యసించిరి లాహోరు కాంగ్రెసు తీర్మానముల వివ రించుచు కొన్నికొన్ని ప్రతికూలవాదముల ఖండించిరి. కాకి నాడ నివాసియు మహానాయకుడును అగు శ్రీ బులుసు సాంబ మూర్తి గారి యొక్క సంపూర్ణ స్వాతంత్ర్యకోరిక నేడు ఫలోన్ముఖమునకు కాంగ్రెసు తెచ్చు చున్నందున అతి సంతో షముతో స్వస్థలమునకు రాలేకపోయినారనియు, అట్టి మహా దేశభక్తునకును త్యాగికి అద్వితీయమైన స్వాగతము కాకినాడ పౌరులు యివ్వలేకపోయినపుడు తామందరు కూడ సంపూర్ణస్వాతంత్ర్యార్థులై కాంగ్రెసుఆజ్ఞల ననువెం టనే నడుపుచు స్వాగతమివ్వ వలసిన బాధ్యత వహించవలసినదని హెచ్చ రించిరి.

శ్రీ బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యంగారు

సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానమును గురించి చక్కని యుపన్యాసము గావించిరి. కాంగ్రెసులో గాంధిగారి తీర్మాన ము విషయములోనుండిన వాదోపవాదము ప్రతికూలుర వాదము లు వానికి సమాధానములు ప్రజలకు తెలియునట్లుగా స్పష్టీకరిం చిరి. ఈ సంవత్సరపు కార్యవిధానము గాంధిగారు శాసనోల్లం ఘనము నడిపించుట యిది బూటకము కాదని నమ్మండి అని హెచ్చరించిరి గాంధిగారు చెప్పినట్లుగా, అందరును శాంతి యుతముగా నుండియున్నట్లయితే తాను స్వాతంత్ర్యసమరమును నడిపించుదునని కంకణము కట్టుకొని చెప్పుచున్నాడు. ఇంకను కొందరకు సందేహ మెందులకో అని అడిగిరి. ఇంత తీవ్రముగా గాంధిగారు దీక్ష వహించియున్నపుడు ఆయన నాయకత్వమునే మేమి జరుగలేదని చేతులు ముడిచిపెట్టుకుని కూర్చున్నట్లయితే యింకా ఈజాతికి ముక్తిలేదనవలసి వస్తుంది అని సుబ్రహ్మణ్యం గారు హెచ్చరించిరి ఆంధ్ర ప్రతినిధులు గాంధిగారివద్ద సెలవు పుచ్చుకొని రాబోవుచున్నప్పుడు, "అవును, ఆంధ్రదేశ మెప్పు డును సంపూర్ణస్వాతంత్ర్యమునకై ఎదురుచూచుచునే యుం డును. ఒక్క త్రాటమీద నిలిచియుండును. అందుచేతనే నాకు ఆంధ్రదేశమునందు నమ్మకముగలదు. అట్టినమ్మక ముండుట చేతనే యింకను బొందిలోనున్నా" నని గాంధిగారు చెప్పిరని యు, అందుచేత ఆంధ్రులు ముఖ్యముగా యీ సంవత్సరము స్వాతంత్ర్యసమరోత్సాహులై కాంగ్రెసుఆజ్ఞల శిరసావహించి నడుచుకొనవలసినదని సుబ్రహ్మణ్యంగారు హెచ్చరించిరి శాస నసభాప్రవేశము లేనప్పుడే శాసనోల్లంఘనము సమంజసముగ కొనసాగునది అని ప్రబోధించిరి

సభాధ్యక్షుడు శ్రీ పట్టాభి సీతారామయ్యగారు కొలది గా మాట్లాడుచు, గాంధిమహాత్మునకును, ఇర్విన్ ప్రభువునకును రౌండ్ టేబిల్ కాన్ఫరెన్సు విషయమై సామరస్యము పొసగకపోయినసందర్భ ముల సూచించిరి

వందనార్పణములతో సభ రాత్రి 8 గంటలకు ముగిసెను నేటిసాయంకాలము నాయకులు చాలమంది ఉపన్యసింతురు.

సిద్ధౌషధము

మలబద్ధకము, అతిమూత్రము, నిస్సత్తువ మున్నగువాటికి మా జగత్ప్రసిద్ధముగు

ఆతంకనిగ్రహ మాత్రలను సేవింపుడు

32 మాత్రలు గల డబ్బా రూ 1

పూర్తివివరముల 150 పుటలు గల జాబితా ఉచితముగ పంపబడును.

ఆతంకనిగ్రహ ఫార్మసీ

26, బ్రాడ్వే మదరాసు. 5

అదృష్టమైన రోజు.

మీ బిడ్డ పుట్టినరోజు చాల అదృష్టమైనది. ఎవ రు చెప్పగలరు? పెద్దవాడై, బలాఢ్యుడైన యెడల, అంద రిని మించగలిగినప్పుడు, మీరు ఎంత ఆనందముతో, గర్వముతో వానిని పరికింపనెంతురు, అప్పుడు గదా మీ రు మీపేరు, ప్రఖ్యాతలు చిరస్థాయిగా నుండగలదని నమ్మగలరు.

మీరే తెలివిగలవారైన యెడల, మీ బిడ్డకు గ్లాక్సో నిచ్చెదరు: రాజకుటుంబము లయిదింటిలో వాడ బడుచున్నది యిది మాత్రమే 3

Glaxo

గ్లాక్సో, ఆరోగ్యకరమైన పోషక పదార్థము కలిగిన పాలాహారము.

ఆల్ఫ్రెడ్, యంగు అండు కో., లిమిటెడ్

(ఇంగ్లాండులో ఇంకార్పొరేటు చేయబడినది)

తపాలపెట్టె నెం. 40 మదరాసు. 3067

తిరువూరు ఖూనీ దొమ్మికేసులు

23 మంది ముద్దాయీలు సెషన్సుకు కమిట్మెంటు

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, జనవరి 18 — నాలుగు మాసములనుండి బెజ వాడ జాయింటు మేజిస్ట్రేటుకోర్టులో విచారణయందున్న పై రెండు కేసులలోను 1 తేదీని మేజిస్ట్రేటుగారు తీర్పు చెప్పి నారు మొదటికేసులో 10 మందిని, రెండోకేసులో 13 మం దిని సెషన్సుకు విచారణనిమిత్తం కమిటుచేసి మిగిలిన 41 మంది ముద్దాయీలను విడుదలచేసినారు. ఈ కేసులను తిరువూరు పోలీసువారు పెట్టినారు మొదటిది ఖూనీకేసు, రెండవది దొమ్మికేసు.

మొదటికేసులో పేట శ్రీకృష్ణయ్య, మరి 19 మంది ముఠాగా చేరి కర్రలు, యీటెలు పుచ్చుకొని బోడా రామోజీ, దొంగురెడ్డి మున్నగువారిని నిర్దాక్షిణ్యముగ కొట్టినారని, శ్రీకృష్ణయ్య రామోజీని కత్తితో పొడిచినాడని, కన్నా నారాయణ దొంతురెడ్డిని పొడిచినాడని, దెబ్బలుతిన్న యీ యిద్దరిని తిరువూరు ఆసుపత్రికి తీసుకపోయి నారని, అందులో రామోజీ ఆనాటి రాత్రి చనిపోయెనని తిరువూరు పోలీసువారు చార్జిషీటును పెట్టి నారు.

రెండోకేసులో దొంతురెడ్డి మరి 43 మంది ముఠాగా చేరి మహమ్మదీయుల గూడెములోకి కత్తులు, కటారులతో వెళ్లి మహమ్మదీలను తిట్టి ఒక మహమ్మదీయ స్త్రీని తలవెండ్రు కలు పట్టియీడ్చి యితరులను చితకపొడిచి కన్నా నారా యణను కత్తితోపొడిచి యింకొకరికి గాయములను చేసినారని పోలీసువారు చార్జిషీటును పెట్టినారు. ఈరెండు కేసులను విచారించి మేజిస్ట్రేటువారు 41 మంది ముద్దాయీలను విడుదల చేసి 23 మందిని సెషన్సుకోర్టుకు కమిట్మెంటు చేసినారు.

ప్రాసిక్యూషను తరఫున ప్రాసిక్యూటింగు ఇన్స్పెక్టరు ఆవసరాల అప్పారావుగారు కేసును నడిపినారు మొదటి కేసులో ముద్దాయీలపక్షమున గోటేటి లక్ష్మినారాయణ ఆరణి విఠల్ రావు, కోనూరి వీరయ్యగారలు వకీళ్లుగ నుండిరి. రెండోకేసులో ముద్దాయీలపక్షమున మూరి సుందరరామ శాస్త్రి, చెరుకుపల్లి పట్టాభిరామయ్యగారలు వకీళ్లుగ నుండిరి.

తెనాలి

(స్వకీయవిలేఖరి)

సంక్రాంతి ఖద్దరు హాకింగు

గుంటూరుజిల్లాలోని అఖిలభారత చర్ఖాసంఘ సభ్యులు సంఘముతరఫున సంక్రాంతిపండుగలలో ఖద్దరు హాకింగు జరు పబడి షుమారు మూడువేల రూప్యముల ఖద్దరువిక్రయింపబడినది.

వివరములు

శ్రీయుత గొల్లపూడి సీతారామశాస్త్రిగారు

	రు.	అ.	పై.
నర్సారావు పేట	802	13	6
ముప్పాళ్ళ	264	8	8
వినుకొండ	158	10	8
గుడిపాడు	42	2	6
	1267	13	6
రావు రాయన్నగారు, రేపల్లెతాలూకా	577	7	9
బ్రహ్మాండం నరసింహంగారు తెనాలితాలూకా	305	15	9
రామినేని అప్పయ్య, ఓగిరాల దీక్షితులుగార్లు బాపట్ల తాలూకా	800	0	0

చెన్నపురి శాసనసభ

మలబారు టెనన్సీబిల్లు చట్టముగా తీర్మానింపబడుట

జిల్లా మ్యునిసిపాలిటీల బిల్లుపై చర్చ

నిన్నటి మధ్యాహ్న భోజనానంతరము చెన్నపురి శాసన సభ్యులు సమావేశమైనపుడు మలబారు టెనన్సీ బిల్లుపై గొన్ని సవరణలను చర్చించి, బిల్లును చట్టముగా తీర్మానించిరి అనంతరము జిల్లా మ్యునిసిపాలిటీల సవరణ బిల్లుపై చర్చ జరుపబడెను.

అడ్వాన్సు లేక సెక్యూరిటీ చెల్లించునవరకు

18 వ క్లాజు (1) వ ఉపక్లాజు చివర నీ క్రిందిభాగమును చేర్పవలసినదిగా శ్రీ దీ॥ బ॥ బి మునిసామినాయుడుగారు ప్రతిపాదన గావించిరి "ఈ చట్టము తీర్మానింపబడు నాటికి వరుసగా మూడు సంవత్సరములైనను ఏ కౌలుదారుడు వినను భూమిని సాగుచేసుకొనుచు, ఒక సంవత్సరపు ముక్తా అడ్వాన్సుగా చెల్లింపకపోయినను, సెక్యూరిటీ కట్టకపోయినను, లేక కొంత అడ్వాన్సు కొంత సెక్యూరిటీ చెల్లింపకపోయినను, అట్టి వారికీ సెక్షను వర్తింపజేయబడరాదు"

గౌ॥ రివిన్యూ సభ్యుడు సమాధానమొసంగుచు కౌలుదారులు చెల్లించు అడ్వాన్సులకు భూస్వాములు నాటికి అనుసంతుప వడ్డీ యొసంగుట కంగీకరించెదరు గావున వ్యవసాయదారుల కెట్టి కష్టమును లేదని పల్కిరి.

శ్రీ ఏ రంగస్వామి ముదలియారుగారు మాట్లాడుచు గౌ॥ రివిన్యూ మెంబరుగారి వాదన తాము అర్థము జేసికొనలేకున్నామనియు, నేటింపాటుగారల నుండి వసూలుచేయబడిన అడ్వాన్సు మొత్తములపై భూస్వాములు నాటికి అనుసంగుప వడ్డీ యొసంగినను, అంతకంటె హెచ్చు వడ్డీకి ఆ ధనమును మరొకచోట యివ్వుట సాధ్యమనియు, ఇట్టి షరతులను వ్యవసాయదారులపై విధించుటవలన వ్యవసాయదారుల స్థితి మరింత కష్టతరము అగుననియు పల్కిరి

సి యి. వుడ్‌గారు సవరణను బలపరచిరి

దీ. బ. కె రామునిమీనన్‌గారు మాట్లాడుచు భూస్వామందు భూమిపై సర్వహక్కులు గలవాడని అంగీకరించిన పిదప భూమిపై రాదగిన మక్తాలను రాబట్టుకొనుట కతనికి అధికార మొసంగుట అనావశ్యకమును, న్యాయమనియు, ఒక సంవత్సరపు మక్తా అడ్వాన్సుగా యిచ్చినప్పటికిని భూస్వామదున కింకను నష్టమేగాని లాభములేదనియు, అందుచే నీ సవరణ ఆమోదింపబడరాదనియు పల్కిరి

శ్రీ ఏ సి పార్థసారథి అయ్యంగారు — వ్యవసాయదారులను నిర్బంధములపాలొనర్పు ప్రతిపాదనమును భూస్వామందు పరము చేయరాదనియు, వ్యవసాయదారుల కష్టస్థితిని సానుభూతితో ఆలకించినవారెవ్వరును ఇట్టి నిరంకుశాధికారముల కంగీకరింపజాలరనియు, ఈ యధికారమును, దాని దుర్వినియోగమును కొంతవరకైన తగ్గించుటకే సవరణ తోడ్పడునని పల్కిరి.

శ్రీ ఆర్ నాగన్నగౌడగారు సవరణను బలపరుచుచు దీనివలన టెనెంటులపై విధింపబడిన కష్టనిష్ఠురములు కొంతవరకైనను తగ్గునని పల్కిరి

పిదప సవరణ వోటుకుపెట్టబడి గెలుపొందినట్లుల ప్రకటింపబడెను గౌ॥ లా మెంబరుగారు పోలు కోరిరి. 36 రు అనుకూలురు 26 ప్రతికూలురతో సవరణ ఆమోదింపబడెను. ప్రభుత్వమువారు మాత్రమే ప్రతికూలముగా సమ్మతులొసంగిరి.

పిదప కొన్ని స్వల్పములు సవరణలు చర్చలేకయే ఆమోదింపబడినరీతిగా బిల్లు చట్టముగా నామోదింపబడెను.

జిల్లా మ్యునిసిపాలిటీల బిల్లు

పిదప మదరాసు జిల్లా మ్యునిసిపాలిటీల సవరణబిల్లుపై చర్చ ప్రారంభమాయెను

అల్పసంఖ్యాకుల సంఘములకు ప్రత్యేక స్థానములు

6 వ క్లాజు 8 వ సబ్ శెక్షనులో ఇట్లుగలదు. "ఏ పురపాలక సంఘమునందైనను స్థానిక ప్రభుత్వమువారు రావశ్యకమని తలంచునెడల అప్పుడప్పుడు ప్రకటన గావించి (ఏ) మహమ్మదీయులకు లేక (బి) భారత క్రైస్తవులకు, (సి) లేక ఆదిద్రావిడులు లేక ఆది ఆంధ్రులకు (డి) యూరోపియనులకు, (యి) ఆంగ్లో హైందవులకు లేక (యఫ్) స్త్రీలకును స్థానములను ప్రత్యేకింపవలయునో నిర్ణయించుటకు గావింపవచ్చును."

సవరణ

పై సబ్ శెక్షనులో "స్థానముల ప్రత్యేకించుటను" అను పదములకు బదులు "ప్రత్యేక ప్రాతినిధ్యమునకై స్థానముల ప్రత్యేకించుటను" అను పదములను చేర్పవలసినదిగ సి యి ఉడ్ (యూరోపియను సభ్యులు) గా రుపపాదించిరి.

"(సి) ఆదిద్రావిడులు, లేక ఆది ఆంధ్రులు" అను భాగమును తొలగింపవలసినదిగ రా సా. బి. వి. మునసామి పిళ్లెగారు సవరణ నుపపాదించిరి. రెండు సవరణలును ఓడింపబడెను. "లేక ఆది ఆంధ్రులు" అను పదములను తీసివేయవలసినదిగా ఆర్. శ్రీనివాసన్‌గారు రుపపాదించిన సవరణ ఆమోదింపబడెను.

"వర్తకసంఘము"

"ఆంగ్లో హైందవులు, స్త్రీలు అను (యి) (యఫ్) విభాగములకు బదులు (యి) ఆంగ్లో హైందవులు యఫ్. స్త్రీలు (జి.) వర్తకవాణిజ్య సంఘములు" అనువానిని చేర్పవలసినదిగా సి యి వుడ్‌గారు సవరణ నుపపాదించిరి.

యఫ్. యి జేమ్సుగారు సవరణను బలపరచుచూ మాట్లాడిరి.

శ్రీ సి యస్ రత్నసభాపతి ముదలియారుగారు సవరణ నెదుర్చుచు వర్తకసంఘములకుకూడ ప్రత్యేకస్థానము లొసంగినచో స్థానములను ప్రత్యేకించు విధానమే నిష్ఫలమగునని పల్కిరి.

సర్ ఏ పి పాత్రోగారు కూడ సవరణ నాక్షేపించుచు భారతీయ వాణిజ్యసంఘములలో నుండువారందరును అధికముగ పలుకుబడిగల వారే గావున వారు సామాన్య నియోజకవర్గమునుండి పోటీ చేయగలరనియు, ఇక యూరోపియను వర్తకసంఘముల విషయమై చెన్నపట్టణమందు తప్ప రాష్ట్రమందెచ్చటను వారికి ప్రత్యేకస్థానము లొసంగవలసిన యావశ్యకత లేదని పల్కిరి.

ఆర్. నాగన్నగౌడుగారును సవరణ నాక్షేపించుచు వాణిజ్యసంఘములకు ప్రత్యేకస్థానము లొసంగినచో వ్యవసాయదారుల సంఘములకును ఒసంగవలసియుండునని పల్కిరి.

పిదప సవరణ వోటుకు పెట్టబడి యోడింపబడెను.

"(యి) ఆంగ్లో హైందవులు" అనుదానికి పిమ్మట "(యఫ్) మరే స్వల్పసంఖ్యాకుల సంఘముగాని, నిమ్నసంఘము లేక వెనుకబడియుండు సంఘము" అను పదములను చేర్పవలసినదిగా శ్రీ టి యం. నారాయణసామి పిళ్లెగారు సవరణ నుపపాదించుచు ఉండుటవలన తగినప్రాతినిధ్యము బడయజాలని మరేసంఘమునకైన అట్టి యవకాశ మొసంగుటకై యుపపాదించితి మనిరి.

ప్రధాన మంత్రిగారు సవరణ నాక్షేపించుచు హిందూ సంఘము నింకను విన్న సంఘములుగా విభజింపనవసరము లేదనిరి సవరణ వీగిపోయెను

(1) వ సబ్-శెక్షను క్రింద పురపాలక సంఘమునకు నియమింపబడిన స్థానములందు నాలవ భాగమునకు అట్లు ప్రత్యేకింపబడిన మొత్తము స్థానములసంఖ్య మించియుండరాదు" అను భాగములో నాలుగవ భాగమునకు బదులు "మూడవభాగము" అని సవరింపవలసినదిగా వి వి. మునిసామిపిళ్లెగారు గావించిన యుపపాదన వీగిపోయెను.

పిదప 6, 7, 8, 9, 10-వ క్లాజులు ఆమోదింపబడి బిల్లునందు చేర్పబడెను.

అధ్యక్షుని ఎన్నిక

11-వ క్లాజు అధ్యక్షుని ఎన్నిక మొదలైన వానిని వివరించుచున్నది ఆ క్లాజునకు బదులు పురపాలక సంఘసభ్యులందొకరు ప్రెసిడెంటుగను, ప్రెసిడెంటులేని-సభ్యులందొకరు వైయిర్‌మన్‌గను ప్రెసిడెంటు వైయిర్‌మన్‌గాని నలువురు యితరసభ్యులు కార్యనిర్వాహక సంఘమునకు సభ్యులుగా నుండవలెననియు మొదలగు అంశములతో కె. ఏ. నల్లనాగార్గొక సవరణను చేర్పవలయునని యుపపాదన గావించుచు బొంబయి కార్పొరేషనులో ఇట్టి విధానమే కలదనియు బొంబయిపట్టణ పురపాలకసంఘ చట్టము సాధారణముగనైనను నీదే బొంబయి రాష్ట్రమునందలి పురపాలక సంఘముల చట్టము గావింపబడెననియు, బొంబయిరాష్ట్రమునం దీవిధానము చాలా బాగుగ జరుగుచున్నదనియు, ప్రెసిడెంటుగా ఎన్నుకొనబడువారెవరైనను ప్రముఖులుగానుండవచ్చును గాని, కార్యనిర్వాహకసంబంధములగు విధులు వారు నిర్వర్తింపవలసిన యవసరము లేదనియు, అట్టి కార్యనిర్వాహక విధులను నిర్వర్తించుటకై పనిచేయుగల యితర సభ్యులను చైర్‌మనులుగ నెన్నుకొనవచ్చుననియు దీనివలన సక్రమ కార్యవిభజనము ఏర్పడుననియు పల్కిరి

శ్రీ ఏ రంగస్వామి ముదలియారుగారు సవరణను బలపరచిరి.

దీ॥ బ॥ రామునిమీనన్‌గారు సవరణ నాక్షేపించిరి. సవరణ వోటుకుపెట్టబడి వీగిపోయెను.

అధ్యక్షుని ఉద్యోగపరిమితి

11 వ క్లాజు 4 వ సబ్‌శెక్షనులో అధ్యక్షుని ఉద్యోగకాలనిర్ణయము విషయమై యిట్లుగలదు.

1. "అధ్యక్షుడు తన పురపాలకసంఘ సభ్యత్వావధి ముగిసినవెంటనే గాని, సభ్యుడుగనుండ మానినవెంటనేగాని లేక 2 పురపాలకసంఘ ప్రదేశమునకు చేరియున్న పట్టానియోజకవర్గమునుండి శాసనసభకు ప్రతినిధిగ ఎన్నుకొనబడినపుడుగాని ఆ ధ్యక్షుడుగ నుండుట మానెదరు" అను సబ్‌శెక్షనులో శాసనసభ ఎన్నికను గూర్చిన రెండవభాగమును తీసివేయవలసినదిగ గౌ॥ ప్రధానమంత్రిగా రుపపాదించిరి.

శ్రీ బి. మునిసామినాయుడు, పి. శివరావుగార్లు సవరణను బలపరచిరి. శ్రీ ఏ బి. పార్థసారథిఅయ్యంగారు సవరణ నాక్షేపించిరి.

పిదప సవరణ ఆమోదింపబడెను అంతటు సభ ముగిసెను.

యాలం నోటీసు

మద్రాసు హైకోర్టు.

O P 94/22

బళ్లారి సభాపతి ప్రెస్ కంపెని వైండింగ్ అప్ విషయములో.

పై కంపెనీకి చేరిన ప్రెస్సు కట్టడములు వెంపీ. నరీ వగైరాలను క్రింద కనుపరచిన మేరకు, బహిరంగముగా యాలం వేయబడును.

1. కొప్పల్తి ప్రెస్సు. 12-2-1930 కొప్పల్తి గ్రామంలో.

2. బళ్లారి ప్రెస్సు. 15-2-1930 బళ్లారి గ్రామంలో.

యాలం షరతులు వగైరా సంగతులు తెలిసికొన గోరువారు ఒక అణాబిళ్ల పోస్టుకుగాను మాకు పంపినయెడల తెలుపడ మగును.

బళ్లారి 21-1-30 } యస్. శ్రీనివాసయ్యర్, అఫిషియల్ లిక్విడేటర్.

నోటీసు

బెజవాడ గాంధినగరములో నివేశనస్థలములు

మున్సిపాలిటీ యుస్టేటువారికి చెందిన పూరుషాత్తమపట్టణము నివేశనస్థలము మురుగు ఫు 8-0 లు మురుగు 8 10 గజముల చొప్పున కిరాయి లాట్లుగా ది 30-1-30 తేదీనుండి ప్రతిదినం వుదయం 7 ఘంటలనుండి 11 ఘంటలవరకు, సాయంత్రము 4 గంటలనుండి 6 ఘంటలవరకు పూరుషాత్తమములో వేలం వేయబడును

మిక్కిగమనింపు—పైకమ లివరములు తెలిసికొన గోరువారు, దేవరకొండ కృష్ణమూర్తిగారు, పూరుషాత్తమపట్టణం వద్ద తెలిసికొనవచ్చును.

మున్సిపాలిటీ యుస్టేటు, ... } అంగర లక్ష్మీపతిరావు, పెరిఫెరల్ అసిస్టెంటు,

---

కావలెను

పశ్చిమగోదావరిజిల్లా, ఏలూరుతాలూకాబోర్డు పరిధిలోనున్న యీదిగువ మదూరింపబడిన రూరల్ డిస్పెన్సరీలలో పనిచేయుటకు నెం 1కి 30-0-0 లు జీతముమీద మెడ్రసు మంత్రసానులు కావలెను. సంపూ యోగ్యతలు కలవారు మాత్రమే దరఖాస్తులు చేయవలెను గవర్నమెంటువారు మంత్రసానులకు ఏర్పాటుచేసిన గ్రేడుగూడా వారివారి యోగ్యతను చూచిన పిమ్మట యీయబడును. దరఖాస్తులో వారి వారి యోగ్యతలు, వారికి యిదివరలోనున్న అనుభవము, వయస్సు, కులము మొదలైనవి వివరముగా తెలుపవలెను. దరఖాస్తులు ది 31-1-30 తేదీ సాయంకాలములోపుగా యీదిగువ చిరునామాకు చేరవలెను.

1 భీమడోలు } 2 సుందుగొలను } 3 ధర్మాజీగూడెం } బండా వెయ్యణ్ణపంతులు, ప్రెసిడెంటు, ఏలూరు తాలూకాబోర్డు.

రోమహారి

డబ్బీ 1 కి రు. 0-8-0 వి. పి. తో 0-13-0

ఈ భస్మమును నీటితో కలిపి పట్టించిన రోమములు రెండునిమిషములలో మొదలంట రాలిపోవును. దీనివలన చర్మము నలుపెక్కదు, మంట యుండదు. రోమములు రాలిపోవును.

అమృతాంజనం డిపో 7, తంబుశెట్టివీధి, మదరాసు.

భారతశాసనసభలో ఇంపీరియల్ బ్యాంకు వ్యవహారములను గూర్చి తీవ్రచర్చ

జాతీయవాదుల మాటలు అరణ్యరోదనములైనవి

---o:---

వర్ణాంతర వివాహములను న్యాయసమ్మతమైనవిగా చేయుటకు బిల్లు

హిందూ వితంతువులకు భర్త ఆస్తిలో భాగమునకై బిల్లు అభిప్రాయమునకు పంపబడినది

భారత శాసనసభాధ్యక్షుడు రాజీనామా నియ్యకుండుట

ఢిల్లీ, జనవరి 21:- ఈరోజు భారతశాసనసభ సమావేశమైనప్పుడు పోలీసు బందోబస్తీ ఏర్పాటులు చాల జాగ్రత్తగా చేయబడెను. శాసనసభా బహిష్కారమునుగూర్చి లాహోరు కాంగ్రెస్ మహాసభవారు చేసిన తీర్మానమునుగూర్చి పటేలుగారు దీర్ఘమగు ప్రకటన గావించెను. శాసనసభాధ్యక్షుడు శాశ్వతముగా తాను పార్టీల కతీతుడయ్యెననియు, తాను పార్టీవాడుగా నుండకుండుటయే భారత శాసనసభకు శ్రేయస్కరమగుననియు పటేల్ గారు నుడివిరి. (ఫ్రీ ప్రెస్)

శాసనసభా మందిరము నేడు సైనిక శిబిరముయొక్క ఆకారము దాల్చియుండెను. చిన్న చేయబడిన యేర్పాటులు, రక్షణకై నియమింపబడిన భటులు పరీక్షింపబడుటయేగాక పోలీసుదుస్తులలో నున్నట్టియు, వేషమున్నలో నున్నట్టియు పోలీసువారు గాలరీల ద్వారములలో నియోగింపబడి కాపలా కాయుచుండిరి. అధ్యక్షుని యాజ్ఞలను శిరసావహించి పత్రికా విలేఖరుల స్థానములు తప్ప తక్కిన ప్రేక్షకస్థానము లన్నియు బందు చేయబడియుండెను. ఈస్థానములన్నియు బందు చేయబడుటచేత సభ పాడువారినట్లుండెను. 11 గంటలకు యింక 15 నిమిషము లుండగా సభాభవనమునందును, పరిసరముల యందును బహుకొద్దిమంది ప్రజలుండిరి. కార్యక్రమపట్టికలో శాస్త్రావాణిజ్యపట్టి యుండెనుగాని అజ్ఞాపత్రములో నది కనుబడలేదు.

ఢిల్లీ, జనవరి 21.- ఈరోజు శాసనసభ సమావేశమైనప్పుడు గాలరీలలోనివారు ఉద్రేకపూరితులై యుండిరి. కాంగ్రెస్ బహిష్కారమునుగూర్చి అధ్యక్షుడు ప్రకటన గావించునని యందరును తలచి యాందోళనపడుచుండిరి. ఈ ప్రకటన నిన్ననే చేయబడియుండవలసినది. కాని సభాభవనము కాపలా కాయు విషయమై వచ్చిన తగాదావల్ల నది యాగిపోయెను. శాసనసభలో కొద్దిమంది మాత్రమే యుండిరి. ప్రేక్షకస్థానములు బందు చేయబడి నిర్మానుష్యముగా నుండెను.

ప్రశ్నోత్తరములు.

సర్ డార్సీ లిండ్సేగారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ బి. యన్. మిత్రాగారు దేశీయ వైమానిక యానముగూర్చి యీ క్రిందివిధముగా చెప్పెను. విమానములు ఇంపీరియల్ ఎయిర్ మార్గమువారి వద్దనుండి తీసికొనబడినను కరాచీనుండి ఢిల్లీకిబోవు విమానములకు ప్రభుత్వసాయము నొసగబడుచున్నది. కలకత్తా, రంగూను, బొంబాయి, దక్షిణాపథములకు గూడ యికమీద విమానములను నడుపుటకు సంకల్పించినారు. డబ్బు దూచుకొన్న దీనిని ప్రారంభించలేదు. వాయుమార్గమున పోవుటకు భారతదేశములో మూడుకంపెనీలు రిజస్టరు చేయబడినవి. వానిలో నొకటి ప్రజలను గొంపోయెదనని ఉత్తర ప్రత్యుత్తరముల గావించినది కాని ఆకంపెనీ ఆర్థికస్థితిగతులు ప్రభుత్వమువారికి తృప్తికరముగా నగుపడలేదు. కావున ఆ కంపెనీతో ప్రభుత్వమువారు కాంట్రాక్టు చేసికొనలేదు.

రాజభక్తిప్రమాణము

యిరోపియన్, అనధికారసభ్యులగు అలగ్జాండరు, థేంబర్సుగారలు ప్రమాణములను గైకొని సభ్యులయిరి.

పటేలుగారి ప్రకటన

ప్రశ్నోత్తరములైనతరువాత భారతశాసనసభాధ్యక్షులు పటేలుగారు ప్రకటన గావించెను. ఆ ప్రకటనను స్థలాంతరమున ముద్రించితిమి.

హిందూ వితంతువులకు భర్త ఆస్తిలో భాగము

పటేలుగారు ప్రకటనను గావించిన తరువాత భర్త ఆస్తిలో వితంతువులకు రావలసిన భాగమునకై ఒకబిల్లును రాయ్ బహద్దూర్ హరిబిలాస్ శార్దాగారు ప్రతిపాదించిరి. ఈ విషయము సంఘములో నధికసంఖ్యాకులచే నిర్ణయింపబడవలెనని చెప్పుచు బిల్లును అభిప్రాయమునకై పంపవలెనని సర్ బ్రిజేంద్రమిత్రగారు కోరిరి.

ప్రభుత్వమువారు పంపవలె నను ప్రతిపాదన సభవారిచే ఆమోదింపబడెను.

ఇంపీరియల్ బ్యాంకు సవరణచట్టముపై చర్చ

ఇంపీరియల్ బ్యాంకు చట్టమును సవరించుటకుగాను ఒకబిల్లును బి. దాసుగారు ప్రతిపాదించుచు ఇంపీరియల్ బ్యాంకుయొక్క పరిపాలన భారతదేశమునకు చాల నష్టదాయకముని నుడివిరి. బ్యాంకు భారత వాణిజ్యసంఘములో సభ్యత్వమును వహించి గూడ లేదు. ఆంగ్ల వాణిజ్య సంఘములో ఇంపీరియల్ బ్యాంకు సభ్యత్వమును వహించెను. ఈ బ్యాంకులో నూటికి 60 మంది వాటాదారులు భారతీయులై యుండ నీ బ్యాంకు యిరోపియనుల పరిశ్రమలకు పెట్టుబడి పెట్టి భారత పరిశ్రమల కేమియు సాయము చేయకుండుట మిక్కిలి శోచనీయమగు విషయము. బాగుగా చదువుకొనినవారు, సత్కులములో బుట్టినవారు భారతీయులలో నెందరుండగా బ్యాంకులో నుద్యోగములు చేయుటకై ఆంగ్లదేశమునుండి పిల్లకాయలు వచ్చుచున్నారు. ఇంపీరియల్ బ్యాంకులో జాతి పక్షపాతము దినదిన వృద్ధి చెందుచున్నది. బ్యాంకుతో కాంట్రాక్టును తక్షణమే రద్దుచేయవలెను. కాని బ్యాంకింగు విచారణ సంఘమువలన కలిగిన కష్టములను తాను గ్రహించుచున్నానని వారనిరి. కావున ముందుగా శాసనసభవారి యంగీకారము బడయనిది మరల ఇంపీరియల్ బ్యాంకుతో కాంట్రాక్టు చేసికొనమని బి. దాసుగారు ప్రభుత్వమువారి నుండి హామీని కోరిరి.

విద్యాసాగరపాండ్యాగారి సమర్థనము

ఇదివరకు ఇంపీరియల్ బ్యాంకు మేనేజరుగానున్న విద్యాసాగరపాండ్యాగారు ఇంపీరియల్ బ్యాంకువారి పద్ధతులను, వైఖరిని తీవ్రముగా ఖండించుచు నీ క్రింది యుపన్యాసమును గావించిరి:—ప్రస్తుత సమయమున, దాదాపు 50 మంది కాంగ్రెసు సభ్యులు సభనుండి వెడలిపోయినప్పుడు మన మెంత ముఖ్యమగు ప్రతిపాదనమును గావించినను ప్రభుత్వమువారు మన మనోడింపజేదరని నేనెరుంగుదును. ఇంతమంది కాంగ్రెసుసభ్యులు సభలో లేనప్పుడు, ప్రజాప్రతినిధులు యున్నట్లు చెప్పవీలు లేదు. గనుక ఒకబిల్లు నిరాకరింపబడినదని చెప్పుట యెంత హాస్యాస్పదముగా నుండునో చెప్పనవసరము లేదు.

అప్పుడు అధ్యక్షపీఠమునందున్న డిప్యూటీ ప్రెసిడెంటు ఇట్లనిరి:—అది ఎవ్వరి తప్పిదము.

పాండ్యా: అది ప్రభుత్వమువారి తప్పిదమే.

డిప్యూటీ ప్రెసిడెంటు: ఈబిల్లును మీరు ప్రతిపాదింపనే యక్కర లేదు.

పాండ్యా: మనకెంత హీనస్వరము వచ్చినను ప్రభుత్వమువారి నిరంకుశచర్యలకు మనయసమ్మతిని ప్రకటింపవలెనుగదా?

తరువాత ప్రతిపాదనమునుగూర్చి పాండ్యాగారిట్లు చెప్పిరి:-

ఇప్పుడు ఇంపీరియలు బ్యాంకు పూర్తిగా యిరోపియనులచే పరిపాలింపబడుచున్నది. భారతీయులు చాల తక్కువ. బ్యాంకుయొక్క కార్యదర్శిగాగాని, సహాయ కార్యదర్శిగాగాని, బ్యాంకులో చీఫ్ అక్కౌంటెంటు పనిలోగాని భారతీయుడెవ్వడును లేడు. ఆంగ్లేయులే బ్యాంకు వ్యవహారములు తెలిసినవారనియు, తక్కినవారికే మియును రానట్లు ఆంగ్లేయులు సంచరించుచున్నారు.

ఇంపీరియల్ బ్యాంకు చరిత్ర

ఈ బ్యాంకు స్థాపింపక పూర్వము బెంగాల్, బొంబే, మద్రాసు రాష్ట్రములలో మూడు రాజధాని బ్యాంకులుండెను. ఈ మూడింటిని ఒక్కబ్యాంకుగా జేసినప్పుడు ప్రజలు వద్దని ఆందోళన చేసిరి. ఈ మూడు బ్యాంకులలో 100 సంవత్సరములవరకు ఒక్క భారతీయుడైనను డైరెక్టరుగా లేడు. పని నేర్చుకొనుటకు ఇంపీరియల్ బ్యాంకులో ప్రవేశించువారిని గొప్ప ఉద్యోగస్థులు నానావిధములైన హింసలు పెట్టుచున్నారు. రాత్రి పదిగంటలవరకు 12 గంటలవరకు వారు పనిచేయవలసియున్నది. లేదా బర్తరఫ్ చేయబడుదురను భయముకలదు. ఈ విషయములలో ఇంపీరియల్ బ్యాంకును నియమించుటకు కొన్నినిబంధనలవసరము. ఈ అన్యాయకరములైన కారణములవల్ల ఇన్నిదినములు ఫలవంతములే యంతము చేయుటకు మన మెన్నిసార్లు ప్రయత్నములు చేసితిమి. కాని అవి యన్నియు నిష్ఫలములైనవి గనుక యిప్పుడు శాసనసభవారు వానిని అంతము చేయుటకు మనము ప్రయత్నించవలెను.

ఇంపీరియల్ బ్యాంకులో భారతీయుల వ్యవహారములు

ఇంపీరియల్ బ్యాంకుతో సంబంధముగల భారతీయులకు అనేక యిబ్బందులు కలుగజేయబడుచున్నవి. ఆంగ్లదేశములోని పెద్ద బ్యాంకులు తమతో వ్యవహారముగలవారికి వివిధ భాషలలో వ్రాయనివ్వుచున్నవి ప్రత్యుత్తరములను వారివారి భాషలలో పంపుచున్నవి. కాని ఇంపీరియల్ బ్యాంకువారికి దేశీయ భాషలు రావు. ఆంగ్లభాష రానివారు చాల ముఖ్యమగు వ్యవహారములను ఆంగ్లభాషలో జరుపవలసియుండుటచేత చాల కష్టములు కలుగుచున్నవి. ఇంపీరియల్ బ్యాంకువారు మనదేశములో సర్వవిధములైన సౌకర్యములను పొందుచు దేశీయులనువిదేశీయులనుగా పరిగణించుచున్నారు. ఇంపీరియల్ బ్యాంకువారి నియమములను పూర్తిగా మార్చవలెను. బ్యాంకింగు విచారణసంఘమువలన యేమియు లాభము లేదు. ఇంపీరియల్ బ్యాంకుకు వ్యతిరేకముగా నెవ్వరును సాక్ష్యమునూడనివ్వరు. తమకేమి ముప్పు వాటిల్లునోయని యందరకును భయము. నేను ఇంపీరియల్ బ్యాంకు వాటాదారుల సమావేశములో పాల్గొనగా నట్లు చేయరాదని నా బ్యాంకు డైరెక్టరులను కొందరు ప్రార్థనము చేయదొడగిరి. లాలా హరికిషన్‌లాలుగారి బ్యాంకుకు డబ్బు యిచ్చియో అప్పివ్వమని ఇంపీరియలు బ్యాంకువారు చెప్పుట ప్రసిద్ధము. ఆఖరుకు పీపిల్సు బ్యాంకువారు రూపాయలకు 19 అణాలు యిచ్చెదమని యొప్పుకొనినను డబ్బునివ్వలేదు. భారతీయులవిషయమై యిట్టి సవతితల్లి ప్రేమ యుండగా ఆంగ్లేయులచే నడుపబడు బ్యాంకులవిషయ మెట్లున్నదో చూడుడు. అలయన్సుబ్యాంకు దివాలా అయినప్పుడు అది యిరోపియనులచే నడుపబడు బ్యాంకుగనుక అలయన్సు బ్యాంకుకు ఎంతఆస్తి ఉన్నదనికూడ విచారించకనే డివిడెండును యివ్వ నింపీరియల్ బ్యాంకువారు ప్రారంభించిరి. ఈట్లకుదకు అలయన్సుబ్యాంకువారు రూపాయికి 16 అణాలు యివ్వజాలకపోయిరి.

భారతీయుల వర్తకవ్యాపారములను ఇంపీరియల్ బ్యాంకు వారభివృద్ధి చేయుటలేదు. కావున నేను బి. దాసుగారి ప్రతిపాదనమును సమర్థించుచున్నాను.

పాండ్యాగారు విరమించిన తరువాత సభవారు ఫలహారములకు లేచిరి.

ఫలహారానంతర చర్చ

ఫలహారానంతరము యస్. యన్. హాజీగారు బిల్లును సమర్థించుచు ఇంపీరియల్ బ్యాంకును నిర్వహించు విధమువలన భారతీయుల భ్రమలన్నియు తొలగినవని చెప్పిరి.

సర్ జార్జి షస్టరు

బిల్లును ప్రభుత్వ పక్షమున ప్రతిఘటించుచు సర్ జార్జి షస్టరు గారిట్లు చెప్పిరి :—ఏ సంవత్సరములు ఓపిక పట్టి అగ్రిమెంటు యిప్పుడు రెండవరీడింగులో ప్రతిపాదించ గలిగినందులకు నేను బి. దాసుగారిని అభినందించుచున్నాను. నేను బిల్లుకు ప్రాతిపదికగా నున్న సూత్రములయెడ సానుభూతిగలిగియున్నాను. కాని జాతిపక్షపాతమును గూర్చి చెప్పిన విషయములు న్యాయముగా లేవు. 1921 సంవత్సరములో 284 ఉద్యోగీయులలో 194 యిరోపియనులు, 90 భారతీయులునుండిరి. 1925 సంవత్సరములో 595 ఉద్యోగీయులలో 312 భారతీయులు, 283 యిరోపియనులుండిరి. బ్యాంకు తనిఖీదారులలో 1921 సంవత్సరము భారతీయులు నూటికి 32 గా నుండిరి. 1929 లో నూటికి 52 కు పెరిగిరి. 1921 సంవత్సరములో పెద్ద ఉద్యోగీయులు 8 గురుండిరి. 1929 లో 48 వరకు పెరిగిరి. కావున బ్యాంకు కేవలము యిరోపియనుల పరిపాలన క్రిందనున్నదనుట న్యాయముకాదు. ఉన్న ఆంగ్లేయోద్యోగీయులను తక్షణము పంపివేసినచో వారికి పరిహారముల నిచ్చుటకు బ్యాంకుకు శక్తి లేదు. వాటాదారులకు నష్టముగుపనిని శాసనసభవారు చేయరాదు.

మరల కాంట్రాక్టు చేసికొనుట

1930 సంవత్సరము జనవరి 27 తారీఖున బ్యాంకుతో కాంట్రాక్టు ముగియును. తరువాత తాత్కాలికముగు కాంట్రాక్టు చేసికొనబడదు. ఇంపీరియల్ బ్యాంకుతో స్థిరముగు కాంట్రాక్టు చేసికొనునప్పుడు యిదివిషయమై ముందుగా శాసనసభవారి అనుమతి బొందెదమని ఒడంబడికను ప్రభుత్వమువారివ్వరు. కాని ప్రస్తుతము అమలులోనున్న కాంట్రాక్టును మార్చవలసినప్పుడు శాసనసభవారి యభిప్రాయమును గైకొందురు.

కేల్కరుగారు

బిల్లును సమర్థించు యికముందు బ్యాంకు పరిపాలకులు భారతీయులచేతిలోనుండవలెనని మరియు పాత్రా నిర్వాహకులో ప్రాముఖ్యమును కేల్కారుగారు కోరిరి.

వస్తువు:—క్రమక్రమముగా భారతీయులు వృద్ధిపొందిన జ్ఞానముగలవారికి నేను ఒడంబడికనివ్వ వవారముగదు.

కేల్ గారు.—బిల్లులో ప్రతిపాదింపబడిన శిక్షలనిన యున్నవి పోవునా కోరుచున్నాము.

పండితమాలవ్యా

శాసనపూర్వకముగా పరిపాలనమును భారతీయుల పరము చేయవలెనని కోరుచు బిల్లును అభిప్రాయముకొరకు ప్రకటింపవలెనని మాలవ్యా పండితుడు కోరెను.

మహమ్మద్ యాకూబ్

అభిప్రాయమునకు పంపుటవలన బిల్లు నిష్ప్రయోజనమని చెప్పుచు సెలెక్టుకమిటీకి పంపవలెనని మహమ్మద్ యాకూబుగారు చెప్పిరి. అందుకు మాలవ్యాగారంగీకరించిరి.

రెండు ప్రతిపాదనలను ఉంచవచ్చునని అధ్యక్షుడనెను.

ప్రతిపాదన వీగిపోవుట

సెలెక్టు కమిటీ ప్రతిపాదనకు 46 వోట్లు ప్రతికూలముగాను, 22 వోట్లు అనుకూలముగాను వచ్చుటచేత వీగిపోయెను. మాలవ్యాగారి ప్రతిపాదన 46 వోట్లు ప్రతికూలముగాను 21 వోట్లు అనుకూలముగాను వచ్చుటచేత వీగిపోయెను. తరువాతి వోటుకు పెట్టకయే బి. దాసుగారి ఇంపీరియల్ బ్యాంకు సవరణ చట్టము నిరాకరింపబడెను.

బిల్లుకు ప్రతికూలురైనవారిలో ప్రభుత్వపక్ష సభ్యులు, సెంట్రల్ ముస్లిమ్ పక్ష సభ్యులునుండిరి. బిల్లుకు వోటు చేసినవారిలో జాతీయవాదులు స్వతంత్రవాదులు నుండిరి. ఇందువలన ప్రభుత్వమువారియొక్కయు, జాతీయపక్షము వారియొక్కయు బలాబలములు స్పష్టమగుచున్నవి.

వర్ణాంతర వివాహములు

ఆర్యసమాజమువారి వర్ణాంతర వివాహములను శాస్త్రసమ్మతమైనవిగా చేయుటకు బిల్లును సెలెక్టుకమిటీకి పంపవలెనని మక్బూల్ సింగుగారు ప్రతిపాదించిరి.

ప్రభుత్వమువారి వైఖరి

ప్రభుత్వపక్షమున మాటలాడుచు బిల్లు హిందూసాంఘిక వ్యవస్థకు చాల సన్నిహితమైనది గనుక అభిప్రాయమునకై ప్రకటింపవలెనని ప్రతిపాదించిరి.

యామిన్ ఖాన్

భారతదేశమునకు అనర్థమగు కారణములలో వర్ణవ్యవస్థ ముఖ్యమైనదని యామిన్‌ఖాన్ గారు చెప్పిరి. (పండిత మాలవ్యా—అది ఎంతమాత్రమును నిజము కాదు) బిల్లును యామిన్‌ఖాను గారు సమర్థించిరి. కాని అందులో కొన్ని లోపములున్నందున అభిప్రాయమునకై పంపవలెనని కోరిరి.

అంతట సభ ముగించెను మరల రేపు సమావేశమగును.

* * *

రాజకీయనిర్బంధితుల విడుదల తీర్మానము

జాతీయవాదులు తీర్మానము నుపసంహరింపరాదని నిశ్చయించుట

ఢిల్లీ, జనవరి 21:—శాసనసభవారు శేరి పోయినదాకా జాతీయపక్ష సభ్యులు వీరక్షుల్లకు వోటింగువలన దేశసామాన్యములను మనస్సుకు బట్టించుకొని, రాజకీయ నిర్బంధితుల విముదలకుగూర్చి రేపు లాల్‌చందు నవల్‌రాయ్‌గారు ప్రతిపాదింపనున్న తీర్మానమును ప్రతిపాదింపవలెనని కోర నిశ్చయించిరి. (అ. ప్రె.)

వేలము ఆమ్మకము

హైకోర్టు అఫిషియల్ అసైని ఉత్తరువుమేరకు ఇన్సాల్వెంటుదారుడగు వి. ముం. పురుషోత్తం సాకు సంబంధించిన నెల్లూరు డిస్ట్రిక్టు సూళ్ళూరుపేట సబ్ డిస్ట్రిక్టులో చేరిన పోలూరు తాలూకా [illegible] గ్రామములో వ్రాసు సెంపర 1962 [illegible] సుమారుయ. [illegible] సెంట్లు భూమియున్ను, రాజపీఠా చిలకపరెడ్డి యింటి క్రింద సుమారు 6 సెంట్లు ప్రదేశం భూమి 1930 సం॥ ఫిబ్రవరినెల 2 వ తేది ఆదివారము మధ్యాహ్నము 12 ఘంటలకు సౌవకా కంపెని వారివల్ల వేలము వేయబడును.

బెజవాడ శ్రీ దుర్గాకళామందిరము హాలులో
23, 24-1-30 తేదులందు పరిపద్రసనము
25, 26, 27-1-30 తేదులందు
"ప్రియుడు, ప్రియురాలు"
టిక్కెట్ల వివరములు:—రు. 0-8-6, 0-6-0, 0-4-0, 0-2-0.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘసభ

గో॥ నరసింహారాజుగారు రాజీనామా ఇవ్వవలయునని తీర్మానించబడుట

వోట్లు ఇవ్వవద్దు అనుప్రచారము జరుపవలెను

కాకినాడ, జన 22:—ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ సమావేశము నిన్న మధ్యాహ్నము రెండుగంటలకు ప్రారంభమయ్యెను. సాయంకాలము 2 గంటల కాలము విరామముండెను మరల సమావేశమై అర్ధరాత్రివరకు జరిగెను.

స్వాతంత్ర్యదినోత్సవము

కాంగ్రెసు కార్యసంఘమువారి తీర్మానముల ననుసరించి కాంగ్రెసు సభ్యులను అధికముగ చేర్చుటకు ఏర్పాటులు గావింపవలయుననియు, కాంగ్రెసు స్వాతంత్ర్య తీర్మానమును ప్రకటించుటకు 26 వ తేదిన రాష్ట్రమునందంతటను సభలు జరుపవలెననియు తీర్మానములు గావింపబడెను.

శాసనసభల బహిష్కరణము

పిమ్మట శాసనసభా బహిష్కరణము విషయమై చర్చ జరిగెను. ఇంకను శాసనసభ్యత్వమునకు రాజీనామా ఇవ్వనివారు తక్షణమే రాజీనామా పంపవలయునని తీర్మానింపబడెను.

నరసింహరాజుగారు రాజీనామా ఇవ్వవలెను

మద్రాసు శాసనసభాధ్యక్షులగు గౌ॥ సి. వి. యస్. నరసింహ రాజుగారు తక్షణమే రాజీనామా ఇవ్వవలయుననియు లేకున్న వారిపై తగినచర్య తీసికొనవలెననియు ఎ. కాళేశ్వరరావుగారొక తీర్మానముపపాదించిరి.

రామదాసు పంతులుగారు ప్రకాశంగారు తీర్మానమును ఆక్షేపించుచు శాసనసభాధ్యక్షులు ఆపదవికి ఎన్నుకొబడగానే పార్టీ నియమములకు బద్ధులు కారని చెప్పిరి. తమ వాదమును బలపరచుటకై కార్యసంఘమువారి తీర్మానములను కొన్నిటి నుదహరించిరి.

తీర్మానము అధికసంఖ్యాకులచే ఆమోదింపబడెను.

వోట్లుఇవ్వకూడదను ప్రచారము

శాసనసభా బహిష్కరణోద్యమము కొనసాగుటకై "వోట్లు ఇవ్వకూడదను" ప్రచారము కొనసాగింపవలయునని కాళేశ్వరరావు పి. పట్టాభిసీతారామయ్యగార్లు ఉపపాదించిన తీర్మానముపై చర్చ ప్రారంభింపబడెను.

ప్రకాశంగారు తీర్మానమును వ్యతిరేకించిరి:—తమిళనాడు యందు అఖిలభారత కాంగ్రెసుసంఘమువారాలోచించి కాంగ్రెసుఅభ్యర్థులుగ కాక స్వతంత్రముగ ఎన్నికలయందు పోటీచేయుటకు కాంగ్రెసువారికి స్వాతంత్ర్య మివ్వవలయును.

లాహోరు కాంగ్రెసు అనంతరము నూతన పరిస్థితులు యేర్పడినవనియు అందుచే అఖిలభారత కాంగ్రెసు సంఘమువారు తమ కార్యక్రమమునందు కొంత మార్పు కలుగజేయుట అవసరమనియు, ఒకటి పర్యాయము కాంగ్రెసు శాసన సభ్యులందరు రాజీనామా ఇచ్చిన ప్రజాసమూహమునకు అసంతృప్తి కలుగవచ్చుననియు ప్రకాశంగారు చెప్పిరి.

రామదాసు పంతులుగారు ప్రకాశంగారి వాదనను బలపరచుచు శాసనసభా బహిష్కరణమున కిది తగిన సమయము కాదనియు, కాంగ్రెసువారు శాసనసభలను బహిష్కరించిన ఇతరపక్షముల వారితో మైత్రికుదురుట అసంభవమగుననియు చెప్పిరి.

ఓట్లు ఇవ్వకూడదను ప్రచారము లేకుండవలెనంటియు గావింపవలయునని కాంగ్రెసు కార్యసంఘమువారి ఉద్దేశమని వాదము పట్టాభిసీతారామయ్యగారు చెప్పిరి.

రాజమహేంద్రవరం తాలూకాబోర్డు అధ్యక్షులగు వరదన్నగారు ఈ విషయమై మాట్లాడుచు వోట్లు ఇవ్వకూడదను ప్రచారము జయప్రదముగ కొనసాగుటకు అవకాశమున్నను, ఇదివరకు ఎన్నికలయందు కాంగ్రెసుపక్షమున గెలుపొందినవారు పనిచేయకున్న కాంగ్రెసుపై రైతులకు అభిమానము తగ్గిపోవునని చెప్పిరి.

బహిష్కరణోద్యమము నిష్ప్రయోజనమైనదనియు, మరల ఎన్నికలయందు పోటీచేయు కాంగ్రెసువాదులకు తోడ్పడుట ఉచితమనియు కె. సోమయాజులుగారు అభిప్రాయము తెలిపిరి.

వోట్లుఇవ్వకూడదను ప్రచారము సఫలమగుటకు ప్రజలలో వ్యతిరేకాభిప్రాయ మున్నదని పి. పట్టాభి సీతారామయ్యగారు చెప్పిరి.

ఈ విషయమును గురించి కాంగ్రెసు కార్యసంఘమువారికి వ్రాసి వారి నిర్ణయమును తెలిసికొనుట ఉచితమని రాష్ట్రీయ సంఘపు అధ్యక్షులగు కాశీశ్వరరావు పంతులుగారు, కొండా వెంకటప్పయ్య పంతులుగారు సూచించిరిగాని తీర్మానము అత్యధిక సంఖ్యాకులచే ఆమోదింపబడెను. (అ. ప్రె.)

శ్రీయుతులు ప్రకాశం, రామదాసుగార్లు

మరల శాసనసభల యెన్నికలకు నిలువగోరుట

"కాంగ్రెసు ప్రతినిధులుగా గాకుండ స్వతంత్రముగా మరల భారతీ శాసనసభ ఎన్నికలకు ఆంధ్రదేశపు టంగుటూరి ప్రకాశంగారును స్టేటుకౌన్సిలు ఎన్నికలకు శేషయ్య రామదాసుపంతులుగారును నిలుచుటకు నిశ్చయించిరి. ఇందులకు వీరిద్దరును కాంగ్రెసులో తమకు గల పదవుల కొన్నిటికి రాజీనామాలనిచ్చిరి. ఇటుల చేయుటవలన దేశమున కధికముగు సేవ తాము చేయగలుగుదు మని వీరు నమ్ముచున్నారు" అని కాకినాడనుండి తంతివార్త వచ్చినది. (అ. ప్రె.)

సౌత్ ఇండియన్ రైల్వేకంపెనీ లిమిటెడ్

(ఇంగ్లాండులో ఇన్‌కార్పొరేట్ చేయబడినది)

టెండరు నోటీసు

1930 సం॥ ఏప్రిల్ 1 వ తేది నుండి 12 మాసములవరకు కడప రేక మస్లీరాళ్లను సప్లయి చేయుటకు కంట్రాక్టు:—

1930 సం॥ ఏప్రిల్ 1 వ తేదినుండి 12 మాసములు కడప రేక మస్లీరాళ్లను సప్లైచేయుటకు కంట్రాక్టు పుచ్చుకొనదలచినవారు తమ టెండర్లను, సౌత్ ఇండియన్ రైల్వే కంపెనీ లిమిటెడ్, తిరుచునాపల్లి చీఫ్ ఇంజనీరుగారికి 1930 సం॥ ఫిబ్రవరి నెల 12 తేది సాయంకాలము 3 గంటలలోగా పంపవలెను. వివరములు టెండరుఫారములు చీఫ్ ఇంజనీరుగారివద్ద రు 2/-లకు దొరకును. ఈ సొమ్ము మాత్రం తిరిగియివ్వబడదు.

చీఫ్ ఇంజనీరుగారికి ప్రత్యేకముగ గాని, యున్ని టెండర్లను గాని లేక కొన్నింటిని గాని త్రోసిపుచ్చుటకు సంపూర్ణమధికారము కలిగి, తక్కువరేట ప్రత్యేక టెండరు అంగీకరించవలెనను నిర్బంధము కొప్పుకొనరు. వారికి యుక్తమైనదే టెండరునైనను అంగీకరించగలరు.

తిరుచునాపల్లి,
17 జనవరి 1930.

సహకార సంఘములకు

కావలసిన అన్నిరకముల రిజిష్టర్లు, ఫారములు సప్లై చేయబడును. వర్తకులకు కమీషను యివ్వబడును. పటము వారయురు క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకొనుడు.

కార్యదర్శి,
గోదావరి స్వదేశీ సహకార క్రయవిక్రయ సంఘము
అమలాపురం, తూర్పుగోదావరి.

న్యాయస్థానవార్తలు

తెనాలి "స్టార్" సినిమా కేసు

హైకోర్టు

మదరాసు, జనవరి 21 — చుండూరు హనుమంతరావు గారును, మరిద్దరును ది 28-8-29 వ తేదీన, తెనాలిలోని "స్టార్ సినిమా" భవనముల దౌర్జన్యముగా ప్రవేశించి అచ్చటి ఆస్తిని దొంగతనముచేసి అపహరించిరని, మాజీ సినిమా కంపెనీ ప్రొప్రైటరగు ఎ గోవిందరాజులు మొదలియారుగారు చెప్పిన ఫిర్యాదును, ముద్దాయి చెప్పిన కేసును విచారించిన న్యాయమూర్తి పాండురంగగారు కేసును తీర్పుచెప్పిరి.

కేసువివరము లివి — గోవిందరాజులు మొదలియారుగారు ముద్దాయి వద్దనుండి 3000 రూ॥ బుణముపుచ్చుకొని అందుకుగాను "స్టార్ సినిమా" కంపెనీని అందలి ఆస్తిని స్వాధీనము తాకట్టు పెట్టెను. ది 31-7-29కి బాకీ తీర్చివేయనియెడల ఎట్టి కోర్టును కోరను అవసరములేకుండ సదరు ఆస్తి ముద్దాయికి చెందునని తనఖా పత్రమునందు నిర్ణయింపబడెను. తనఖా పత్రము వ్రాసిన సమయమునందే ముద్దాయి ఆ సినిమా కంపెనీకి రోజు 1 కి రు 50 ల నిచ్చుచు, ది 31-7-29 లోగా పెట్టుబడులు సర్వము పూర్తిగా చెల్లించు పద్ధతిని ఫిర్యాది అద్దెకు తీసికొనెను. అందులో ఏరోజున అద్దె చెల్లింపక పోయినను, ముద్దాయి వెంటనే సినిమా కంపెనీని అందలి వస్తువులను వశపరచుకొన వచ్చునని గూడ షరతుకలదు. ది 31-7-29 కి ఫిర్యాది, బాకీ పూర్తిగా తీర్చుటలేదు. అద్దె చెల్లింపను లేదు. అందు 28-8-29 వ ముద్దాయి బలవంతముగా సదరు సినిమా కంపెనీని ప్రవేశించి అచ్చటి ఆస్తిని స్వాధీనపరచుకొనెను.

ఇందుపైన ముద్దాయిపై దౌర్జన్యము, దొంగతనముల నేరము మోపించి గోవిందరాజులు మొదలియారు ఫిర్యాదు చేసెను. సబుమేజస్ట్రేటు పోలీసువారిచే నీవిషయమును విచారింపజేయించి కేసు కొట్టివేసెను. అందుపై ఫిర్యాదీ అప్పీలు చేయగా, జిల్లామేజస్ట్రేటు, ముద్దాయికి సినిమా ఆస్తిపైగల హక్కులగురించి విచారణచేసి పోలీసువారికి ఉత్తరవు చేసెను.

జిల్లామేజస్ట్రేటు ఉత్తరవుపై నిపుడు ముద్దాయి, హైకోర్టులో రివిజను దరఖాస్తు పెట్టెను. న్యాయమూర్తి పాండురంగగారు విచారణచేసి, తనఖా, కంట్రాక్టు పత్రముల షరతుల ప్రకారము, ముద్దాయికి ఆస్తిపై సంపూర్ణమగు హక్కుగలదనియు, అతడు తన ఆస్తిని స్వాధీనపరచుకొని తన హక్కులు నిలవబెట్టుకొనుటకు బలము నుపయోగించినచో నది దొంగతనము నేరము కాదని నిర్ణయించుచు జిల్లామేజస్ట్రేటు ఉత్తరవును రద్దుచేసి సబుమేజస్ట్రేటు ఉత్తరవును ఖాయపరచిరి.

ఒకపాశ్చాత్యుని దౌర్జన్యము

రెండవతరగతి బండిలోనుండి యొక భారతీయు

ప్రయాణికుని త్రోసివేయ గోరుట

ఈ నెల 13 వ తేదీ రాత్రి బొంబాయినుండి బయలుదేరిన రైయిలులో, రెండవ తరగతి బండిలో శాస్త్రి అను భారతీయ ప్రయాణికునకు మెక్డొనల్డు అను పాశ్చాత్యునకును కొట్లాట తటస్థించినది. "అరే! రాస్కెలు! గాంధీ! నీకే రాజ ప్రతినిధియైన [illegible]" అని నుడువుచు ఆ పాశ్చాత్యుడు శాస్త్రిగారిని బండిలోనుండి క్రిందకు త్రోసివేయ గడగెను. శాస్త్రిగారు బండి తలుపును బిగించి బండి కడ్డము నిలువబడెను. గాంధువారస్టులో స్టేషనువద్ద శాస్త్రిగారు బండిలోనుండి దిగి మరియొక మూడవతరగతి బండిలోనికి పోయెను. బండికావలి గార్డు అతనిని గొలుసులాగి బండినాపి రైల్వేఉద్యోగులకు తెలియజేసెను. మెక్డొనల్డుగారు బండిలోనుండి దిగ నిరాకరించుచుండెను. మిస్టరును దిగి పోలీసుస్టేషనుకు రావలెనని పోలీసువారు తెలిపిరి గాని మెక్డొనల్డుగారు నిరాకరించినందున పోలీసువారు గూడ బండిలోనే బయలుదేరి ఖిరికీ స్టేషను చేరినపిమ్మట మరికొంతమంది పోలీసువారు వచ్చిరి. మెక్డొనల్డుగారికి జి. ఐ. పి. రైల్వే శ్రీపారు యుండిన అతడా రైల్వేలో పనివాడు గానిచో నట్లు చేయుటకు వీలుపడదని తెలిసినది. శాస్త్రిగారి న్యాయవాదులు మెక్డొనల్డుగారిపైన తగిన చర్యను జరుపవలెనని జి. ఐ. పి. రైల్వే కంపెనీవారికి వ్రాసిరి.

(శ్రీ ప్రెస్)

ప్రతియొక్కరు తన ధర్మమును
నెరవేర్చవలెనని భారతదేశము
నిరీక్షించుచున్నది.

అదేప్రకారము
చేయుచున్నది.

ది మద్రాస్ పెన్సిల్ ఫ్యాక్టరి
పోస్టుబాక్సు నెం ౮౮, మద్రాసు

అగ్ని
దేవుడు

మీరు యీ చీటిని చూచియుంటిరా?

మాడపిదపమున, యిప్పుడు వాచి జ్ఞాపక ముంచుకొనుడు. ఇవి లాలిమ్లి అగ్నిదేవ్ శాలువల ప్రతిదానిమీదను కలదు. యట్టిదానిని మీరు కొనవలయును.

ఈ శాలువ లన్నియు సామాన్యముగ వాడుకలోయుండి, పూర్తిగా స్వచ్ఛమైన ఉన్నితో తయారు కాబడి, చలి నుండి చక్కగ కాపాడగలవు.

ఒకటి తెప్పించుకొని అగ్నిదేవుని వెచ్చదనముచె సుఖింపుడు.

బెంగుళూరు ఏజెన్సీ:—

మెసర్స్ కపూర్చంద్ అండు కో.,
చిక్పేట, బెంగుళూరు సి.

బెజవాడ ఏజెన్సీ —

ఎస్. యమ్ వజీరుద్దీన్ అండు సన్స్,
బెజవాడ.

LALIMLI
PURE WOOL

THE CAWNPORE WOOLLEN MILLS Co.,
(Branch of the British India Corporation Ltd.,)
Post Box No. 5 CAWNPORE.

మహర్షిదేవేంద్రనాథ ఠాకూర్‌గారి స్వీయచరిత్రము

(గ్రంథకర్త — శ్రీ పాటి రామమూర్తి గారు)

ప్రతివ్యక్తియు ముఖ్యముగా చదువ దగినది 214 పేజీలు
సంపుర్ణ్యాంటిక్ లైండు ఫెదర్ వైటు కాగితములు

ధర రు 2 8
పోస్టు ఖర్చులు ప్రత్యేకము

పోస్టు ఖర్చులు ప్రత్యేకము ఆంధ్రపత్రికా కార్యాలయము 7, తంబుచెట్టివీధి, మదరాసు.



భారతశాసనసభ:

పటేలుగారి ప్రతిపాదనము

కాంగ్రెసుసభ శాసనసభా బహిష్కారతీర్మానము నామోదించి యుండుటచే, కాంగ్రెసు పక్షసభ్యులు రాజీనామా నిచ్చుట యవసరమయినను, పక్షాతీతులగు అధ్యక్షులు రాజీనామా నీయవలయునా యను ప్రశ్న గలదు పటేలుగారిందుకు ప్రత్యుత్తర మిచ్చుచు, రాజీనామా నీయు నవసరము లేదని భారతశాసనసభలో నుడివిరి పటేలుగారు మొదట కాంగ్రెసు పక్షము తరఫున నెన్నుకొనబడినను, రెండవమారు ఏపక్షము తరఫునను నిలిచియుండలేదు అందుచే, తమకు కాంగ్రెసు శిక్షణము వర్తించదని, పటేలుగారు చాటిరి ఇంతియగాక, తామిదివరకు కాంగ్రెసుశిక్షణమునకు కట్టుపడని నిదర్శనములను కొన్నింటిని వీరు పేర్కొనిరి సైమనుకమిషను బహిష్కారమునందు వీరు చేరకుండిరి గాని, కొందరసలవారివలన చేరరయిరి. 1925 సంవత్సరమున కాంగ్రెసు పక్షమువారు శాసనసభనుండి వెడలిపోయినపుడు, వీరు వెడలిపోరయిరి 1926 సంవత్సరపు ఎన్నికలలో, వీరు కాంగ్రెసు అభ్యర్థులుగ నిలువరయిరి. అందుచే నిట్టి సమయమున గూడ తాము కాంగ్రెసు సభ్యులతోబాటు రాజీనామా నియ నక్కరలేదని, పటేలుగారు సూచించిరి పటేలుగారు అధ్యక్షపీఠమునుండి చూపిన నిష్పక్షపాత బుద్ధియు, స్వాతంత్ర్యము నిరుపమానములనుటకు సందియము లేదు. వీరిస్థానమును మరియొక రింతసమర్థతతో నాక్రమింపగల రనియు దోపదు

అయినను, పటేలుగారి హేతువాదము నంగీకరించుటకు వీలు గనుపింపదు అధ్యక్ష పీఠమున నుండునంతవరకు, పటేలుగారు పక్షాతీతులు గావచ్చును కాని, అధ్యక్ష పీఠమును వదలి, మరల నొకపక్షపు కట్టుబాట్లకు లోబడుటకు, పటేలుగారి కభ్యంతర ముండు నని తోపదు దేశక్షేమమునిమిత్తము అధ్యక్షపదవిని విసర్జించి, స్వేచ్ఛగ ప్రవర్తించు సందర్భము లేర్పడవచ్చునని పటేలుగారే యొప్పుకొనుచున్నారు అట్టి స్థితి యిప్పు డుదయించెనని చెప్పవచ్చును పటేలు బోలు నాయకులు, శాసనసభలవెలుపల నుండి దేశసేవ చేయవలసిన తరుణ మాసన్నమయినది అధ్యక్షులు ధైర్యముగ మెలగి కొంతసేవ జేసిరని చెప్పవచ్చును కాని, దేశపరాధీనత తొలగుటకు గాని, తుదకు అధ్యక్షగౌరవమయినను రక్షింపబడుటకు గాని, వీరి చర్యలేవియు తోడ్పడలేదు. అధ్యక్షునియనుమతి లేకుండ, పోలీసువారిని నెలకొల్పుటకు, అధికారులు సాహసించిరి. పటేలుగారు సంపూర్ణస్వాతంత్ర్యము నామోదించుచున్నారు. అయినను అధినివేశస్వాతంత్ర్యప్రదానమున కొడబడు షరతుమీద ఇంగ్లండుకును ఇండియాకును సమాధానము గుదురవచ్చునని భావించుచున్నారు అట్టి సమాధానము గుదురనపుడు, దేశక్షేమమును మది నెంచి, శాసనసభను విడనాడుట వీరిధర్మము గాదా?

రాజప్రతినిధిగారికిని దేశనాయకులకును మధ్య సంప్రతింపు జరుగుటకు, పటేలుగారు కారణభూతులయిరి ఇది విఫల మయినపిమ్మటనే, కాంగ్రెసుసభ శాసనసభాబహిష్కార తీర్మానము నామోదించెను పటేలుగారు తమ అధ్యక్షపదవికి రాజీనామా నిచ్చుట కింతకన్నను, ప్రబలకారణ మేమి గావలయును? పటేలుగారి నిదర్శనమును ఇతరులును స్వప్రయోజనము నిమిత్తము అనుసరించెద మని చాటవచ్చును. కాంగ్రెసుపక్షమునకు జెందిన స్థానికసంఘాధ్యక్షులును ఇట్టి హేతువాదమునే తెలిపి, తాము కాంగ్రెసు శిక్షణకు కట్టుపడియుండ నవసరము లేదని చెప్పవచ్చును. పటేలుగారి హేతువాదము సమంజస మని ఎంచినను, ఇతరులుగూడ తమపదవులకు రాజీనామా నీయకుండుటకు, వీరి నిదర్శనము నొకసాకుగ జైకొన వీలు గలుగవచ్చును కాంగ్రెసు బలమును చులకన చేయుట గొప్పప్రమాద మని, పటేలుగారు దెలుపుచున్నారు కాని కాంగ్రెసు అభిమానులే యిట్టుల గావించుచున్నపుడు, ప్రభుత్వమువా రిందుకు బూనిన, ఆశ్చర్యము గలుగదు. అధ్యక్షులయినను దేశస్వాతంత్ర్యమును గాఢముగ వాంఛించుచున్నపుడు, తత్సంపాదనార్థమై ప్రజలు నడుముగట్టుచున్న సమయమున, వారి యత్నములకు తోడ్పడుచు కాంగ్రెసు ఉత్తరువులను నెరవేర్చుట ధర్మ మగుచున్నది పటేలుగారు నేడు తమపదవికి రాజీనామా నీయకపోయినను, సందిగ్ధ పరిస్థితులు సంభవించెనని తోచగనే, వారు రాజీనామా నిచ్చుటకు సంసిద్ధు లయ్యెదరని, వారి ప్రతిపాదనము చాటుచున్నది. పటేలుగారు అధ్యక్షులుగ నుండి శాసనసభలో కొంతమేలు జేసినను, ఇయ్యది శాశ్వతఫలము నొసగలేదు గావున, వీరు రాజీనామా నిచ్చినను, కలిగెడినష్ట ముండబోదు. స్వరాజ్యసంసిద్ధికి వీరి చర్యలు తోడ్పడలేదు గాన, తదర్థమై వీరు తమ శక్తిసామర్థ్యముల నేల వినియోగింపరాదో తెలియదు కాని, అధ్యక్షపదవిని గౌరవముతో నిర్వహింప వీలులేదన్న, తమకు దోచిన వెంటనే రాజీనామా నిచ్చెద మని, పటేలుగారు వాగ్దానము జేసిరి. అట్టి స్థితి త్వరలోనె అరుదెంచునని తలంపవచ్చును పోలీసువారి విషయమై అధ్యక్షులు చేసిన ఉత్తరువును ప్రభుత్వమువా రామోదింపనిచో, ఇట్టి సందర్భము లేర్పడక మానదు. ఇరువది నాల్గవ తేదిని పటేలుగారికిని రాజప్రతినిధిగారికిని మధ్య పోలీసు బందోబస్తువిషయమై సంప్రతింపు జరుగు నని తెలియుచున్నది దీనిపర్యవసాన మేమగునో చూడవలయును.

నౌకాసమావేశము

నౌకాసమావేశము నిన్నటిదినము లండను నగరమున ప్రారంభ మయ్యెను. జార్జి సార్వభౌముడీ సమావేశమును ప్రారంభించుచు, నౌకల నిర్మితియందు చాల కష్టసాధ్యమయిన దని చాటిరి ఇంతకు పూర్వము వాషింగుటను సమావేశమునం దిట్టి ప్రయత్నము జరిగెను. కాని, దానివలన విశేష లాభము గలుగలేదు. ప్రస్తుతసమావేశము శాశ్వతఫలము నొసగుగాక యని, సార్వభౌముడు కోరెను. ఆయుధవిసర్జనవిధానమున కిది తోడ్పడు నని, వీరు ఆశించుచున్నారు మాక్డనాల్డు మంత్రిగారు ముచ్చటించుచు, నౌకలభారము వివిధజాతులకును అమితముగ నున్నదనియు, పరస్పరవిశ్వాసము లేకుండుటచే ఇది తగ్గకున్నదనియు, సూచించిరి. ఈసమస్యను సాంకేతికబుద్ధితో యోచింపక, విశాలదృష్టితో పరికింపవలయు నని, వీరు గోరుచున్నారు. ఇప్పుడు అనుకూలమగు ఒడంబడిక కుదురనిచో, వివిధ జాతులను పోటీపడి నౌకానిర్మాణమున కధికముగ బూనుదురనియు, మరల యుద్ధ పరిస్థితు లేర్పడు ననియు, మాక్డనాల్డుగారు మందలించిరి. ఇప్పుడు గావలసినది హృదయపరివర్తనము. పరస్పర విశ్వాసము హెచ్చవలయును ఇందునిమిత్తము లండను సమావేశ మెట్టి ప్రయత్నముల గావించునో తెలియదు. కేవలము లెక్కలతో సభ్యులు ప్రొద్దుబుచ్చుచో, అనుకూల ఫలము గలుగునని తోచదు. దేశరక్షణకు భద్రము గలుగకుండుటేపని, నౌకలను తగ్గింపగలుగుచో, అనుకూలఫలము గలుగు నని, మాక్డనాల్డుగారు దెలిపిరి. దేశరక్షణ అను శబ్దమునకు అర్థమును నిర్ణయించుటమీదనే, ఫలిత మాధారపడును ఇంగ్లండు సామ్రాజ్యరక్షణము ముఖ్య మని గోరక మానదు. అమెరికా గూడ తన ప్రాబల్యమును అన్నిచోట్లను కాపాడవలయు నని కోరవచ్చును. యుద్ధబహిష్కారమును వివిధజాతులవారును అంగీకరించినపిమ్మట, దానియందు పరిపూర్ణవిశ్వాస ముంచుట యవసరము. అందుకుమారుగ ఇతరులభయము నాధారము జేసికొని, ఆయుధనిర్ణయము జరుగవలయు ననుచో, ఆయుధవిసర్జనము జరుగుటకు వీలుండదు సార్వభౌముడు సూచించినటుల, ప్రతిజాతియు కొంతత్యాగమును సలుపవలయును. కొంతనష్టమునకును అపాయమునకును సంసిద్ధము గావలయును. యుద్ధ మికమీదట జరుగదను నమ్మకము నేర్పరచుకొనవలయును అటుగాక ఇతరుల దండయాత్రలను నివారించుటకు వీలగునటుల ఆయుధములు నిలిచియుండవలయు ననుచో, ఇవి తగ్గుటకు మార్గము గానరాదు నౌకాదళసమావేశము జయప్రదముగ ముగియుచో, విమానములను, ఇతరయుద్ధపరికరములను గూడ తగ్గింప వీలగును లేబరు ప్రభుత్వ మిట్టి అనుకూలఫలము గలిగించినందులకు, బ్రిటిషుప్రజలు వారికి కృతజ్ఞత జూపకమానరు. మూలకారణములను కనుగొని వానిని నివారించుటకు లండను సమావేశము పూనినయెడల, నట్టి యార్భాటము క్రింద పరిణమింపక మానదు వాషింగుటను సమావేశమువలె ఇదియు నిస్సార మగును

ఇంపీరియల్ బ్యాంకు సవరణ చట్టము

బి దాసుగారు భారత శాసనసభలో ప్రవేశపెట్టిన ఇంపీరియల్ బ్యాంకు సవరణ చట్టమును ప్రభుత్వమువా రెదిరించి యోడించియుండుట వింత గాదు కాంగ్రెసు సభ్యులు, భారత శాసనసభలో లేని యవకాశమును వీరు పూర్తిగ జైకొనిరి ఇంపీరియల్ బ్యాంకులో భారతీయులకు తగినప్రవేశ మింకను గలుగలేదు ఇంపీరియల్ బ్యాంకు ప్రజలధనముచే కొనసాగుచున్నను, భారతీయులకు చోటులేక, స్వల్పోద్యోగములకు గూడ ఇంగ్లండునుండి తెప్పించుట తటస్థించుచున్నది. ఆర్థిక

సభ్యులగు మున్షిగారు, బిల్లునందిమిడియున్న సూత్రముపట్ల సానుభూతిని గనుపఱిచిరి గాని, భారతీయులకు తగినప్రవేశ మిచ్చెదమని వాగ్దానమును మాత్రము జేయరయిరి భారతీయుల నిమిత్తము యూరపియనులను పంపివేయవలయునాయని వీరు ప్రశ్నించిరి ప్రభుత్వమువా రిట్టిమార్పును వెంటనే గావింప వీలులేదన్ని, వీరు స్పష్టపరచిరి శేల్కారుగారు, మున్షిగారి ప్రసంగముపట్ల, ఆశాభంగము జూపి, భారతీయోద్యోగులవిషయమున ఎట్టి వాగ్దానమును అధికసభ్యుడు చేయనందుకు చింతించిరి చట్టమును సెలెక్టుకమిటీ కంపు సూచనను, ప్రజాభిప్రాయమునకు పంపవలెనను సూచననుగూడ, ప్రభుత్వమువారు నిరాకరించి, దాసుగారిచట్టము నోడింప జేసిరి ఇట్టి స్వల్పవిషయములో గూడ ప్రభుత్వ దృక్పథము మారనపుడు, ఇతర విషయముల పట్ల మార్పు జెందునని తలచుట కెట్టి ఆధారముండును? శాసనసభలలో నిలిచియుండి దేశసేవ చేయదలచిన, జాతీయ పక్ష సభ్యులిప్పుడయినను, తమ దుస్థితిని గ్రహించి, బయల్పడుట శ్రేయస్కరము రాజకీయ నిర్బంధితుల విడుదలకు సంబంధించిన తీర్మానమును గూడ, ఓటమిభయమువలననే జాతీయపక్షమువారు ప్రతిపాదింప మానుకొనిరి. కాంగ్రెసుపక్షము లేని సమయమున, తదితరులు ప్రభుత్వప్రాతికూల్యమును నిర్వహింప గలుగుట దుస్తరమని తోచును. దాసుగారి చట్టమును ప్రభుత్వమువారు నిరాకరించుట జూడ, ఇప్పుడు జరుగుచున్న బ్యాంకింగు విచారణ వలన ఎంచదగిన లాభము గలుగునని తోచదు.

రంగస్వామిఅయ్యంగారు - ప్రభుత్వప్రకటనము

పటేలుగారి చర్యను గూర్చి ఇండియా ప్రభుత్వమువారు గావించిన ప్రకటనమును ఎ. రంగస్వామి అయ్యంగారు సహేతుకముగ విమర్శించిరి వీరు వాచ్ అండు వార్డు కమిటీలో సభ్యు లగుటచే, అక్కడ నడచిన సందర్భము లన్నియు వీరికి కరతలామలకమే. హోంమెంబరగు సర్ జేమ్సు క్రేరారుగారు, భారత శాసనసభలో జేసిన వాదమును, కమిటీసభలో జేసియుండలేదు. శాసనసభను ప్రజలు ప్రవేశించెడి సామాన్యప్రదేశమని చాటియుండలేదు. పోలీసు బందోబస్తును శాసనసభయందంతటను ఏర్పాటు జేయవలెనని కోరియుండలేదు. భారతశాసనసభాంతరమున, అధ్యక్షుని యనుమతి లేకుండ పోలీసు వారిని నియమింపగూడదని, వాచ్ వార్డు కమిటీవారు నిరూపించిరి. అందుకు విరుద్ధముగ క్రేరారుగారు నుడువుట, రంగస్వామిఅయ్యంగారికి ఆశ్చర్యముగ నున్నది. పోలీసువారికి శాసనసభలలో నన్ని భాగములందును ప్రవేశించుటకు హక్కు గలదనుట, నిరర్థకము. ఇట్టి నుడువులే, ప్రజల విశ్వాసము నిదివరకు భంగపరచుచుండెను. పార్లమెంటరీ సాంప్రదాయముల ననుసరించుటకు, అధికారులు వెనుదీయుట జూడ, భారతీయులను స్వపరిపాలనా సుశిక్షితుల గావించెద రనుట, నిరాధారమని తోపక మానదు. పటేలుగారిపై మూరుగారు మోపదలచిన అభిశంసనతీర్మానమును వారుపసంహరించుకొనిరి. ప్రభుత్వమువా రిందుకు బూనెదరా యను ప్రశ్న గలదు. ఇందుకు వారు పూనుకొనుచో, జాతీయపక్షసభ్యులు రాజీనామా నిచ్చుట తటస్థించును. ఏవంగతియు 24 వ తేదికి నిశ్చయముగ నిర్ధారణయగును. గజ్నవీగారిపై క్రేరారుగారాధారపడుట నిరుపయోగము. ఏలన, గజ్నవీగారు శాసనసభవారి సిబ్బందిని బందోబస్తునిమిత్త ముపయోగింపగూడదని, తెలిపియుండలేదు. వారు సుశిక్షితు లగువరకు కొంతకాలము వేచియుండవలయునని, మాత్రమే కోరియుండిరి. రాజప్రతినిధిగారు, హోంమెంబరుగారిసాహసమును నివారించుట యవసరము. ఇంతకుపూర్వ మిట్టి సందర్భము లుదయించినపుడు, రాజప్రతినిధిగారు జోక్యము కలిగించుకొని, న్యాయ మొనర్చిరి. ఈమారును అటుల గావించెదరేమో చూడవలయును.

మహాత్ముని సందేశవ్యాప్తి

గాంధిమహాత్ముని నిర్బంధింపవలయునని, విటరుటను ప్రభృతులు గంధరగోళము సలుపుచుండ, అమెరికను మేయరగు మార్షను గారు ఢిల్లీసభలో దెలిపిన యీ క్రింది యభిప్రాయము గమనింపవచ్చును

"క్రీస్తు కొరత వేయబడెను కాని క్రీస్తుసందేశమును నశింపజేయ వీలు లేకపోయెను ఇటులనే పురుషోత్తముడగు గాంధి మహాత్ముని వైరశత్రువులును మానవ శత్రువులును నిర్బంధమున నుంచవచ్చును, లేక వధింపవచ్చును కాని, వారి సందేశము మాత్రము నశింపదు. అయ్యది ప్రపంచమందంతటను వ్యాప్తి గాంచును మానవక్రౌర్యమును అంతరింపజేసి, లోకము నంతను ఉత్కృష్టనాగరికదశకు గొంపోవును"

పై వాక్యముల గాంచిన, మహాత్మునిసందేశము హిందూదేశ స్వేచ్ఛకు ముఖ్యముగ సంబంధించి యున్నను, లోకకళ్యాణమునకు దీనితో సంబంధము గలదని, నాగరికప్రపంచము గుర్తించుచున్నటుల కనిపెట్టవచ్చును మహాత్ముని సందేశమునకీ సమయమున నవసర మధికముగ గలదు లోకమునందిది వ్యాపించి, మానవసముద్ధరణమునకు తోడ్పడవలసిన యవసరము గలదు. ఇదియే యుద్ధబహిష్కారమునకును, ప్రపంచశాంతి, ఆయుధవిసర్జనాదిసమస్యల పరిష్కారమునకును, తోడ్పడగలదు. దీని నవలంబింపక, ప్రపంచ సమస్యలను సాధింప జూచుట నేల విడిచి సాము జేయుట యగును గాంధిమహాత్ముని సందేశము నీసమయమున అనుసరించువారు తాము తరించి, ఇతరులను తరింప జేయగలరు. హిందూదేశము సత్య అహింసామార్గములద్వారా గమ్యస్థానము జేరగల్గుచో, ప్రపంచమునకు గురుస్థాన మాక్రమింపగలదు. ఇట్టి సమయమున మహాత్ముని సందేశము ననుసరించువారెల్లరును ధన్యు లనుటకు సందియము లేదు.

లాయడు జార్జిగారు, లిబరలు పక్షము

గ్రే ప్రభువుగారు లాయడుజార్జిగారిపై గావించిన విమర్శనము గాంచి, వారు వెలిగొందినటుల దోచను ప్రస్తుతసమయమున గ్రేప్రభువుగారు లిబరలు పక్షాభివృద్ధికి అడ్డుపడవలదని, లాయడుజార్జిగారు వేడుకొనుచున్నారు. లిబరలుపక్షమువా రిపుడు స్వతంత్రులగుచున్నారట వీరు కన్సర్వేటివులతో చేతుల గలుపుచో, లేబరు పక్షము మోడిపోక మానదు. ఇట్టి యనుకూలస్థితిని చెడగొట్ట వలదని, లాయడు జార్జిగారు కోరుచున్నారు. కాని, స్వంతబలముచే గాక, యితరసాధనలవలన లేబరు ప్రభుత్వము నోడించుట, లిబరలు పక్షమునకు గౌరవప్రదము గాజాలదు ఏ రిటుల గావించుచో, స్వల్పసంఖ్యాకపక్షములే యిక మీద ప్రాబల్యము వహించుట తటస్థించును ఇది పరిపాలనము కొనసాగింపజాలకపోయినను, ఇతరులకు అడ్డుపడుటకు చాలియుండును లాయడు జార్జిగా రిట్టియవకాశమును జేకొనెదరని, వారిప్రసంగముబట్టి గ్రహింపవచ్చును. నౌకానిర్మాణవేశ సందర్భమున మాత్రము లేబరు ప్రభుత్వము నోడింపక చేయూత నొసగెదమని, లాయడు జార్జిగారు వాగ్దానము జేసిరి. లాయడు జార్జిగారి ప్రసంగముల మూలమున గ్రేప్రభువుగారు వీరితో చేతుల గలిపెదరని నమ్ముట కవకాశము లేదు

మహానంది నీటిస్కీము

మహానంది నీటిస్కీము గూర్చి ఎ రంగనాథ మొదలిగారు నిన్నటిదినము మదరాసు శాసనసభలో నడిగిన ప్రశ్నకు జవాబిచ్చుచు, స్కీము నింకను తాము విచారింప లేదనియు, మార్చి నెలలో విచారణ ప్రారంభమగుననియు, ప్రభుత్వమువారు జవాబిచ్చిరి. ప్రత్యామ్నాయపు స్కీమేదియు ప్రభుత్వమువారి ఆలోచనలో లేదట నంద్యాలపౌరులు దీనికి అసమ్మతి దెలుపుచు చేసిన సభలవృత్తాంతములు తమకు చేరెనని, ప్రభుత్వమువారు జవాబిచ్చిరి నంద్యాలపౌరులలోను మహానందిక్షేత్ర భక్తులలోను, నీటి స్కీము ఏర్పాటు అలజడి గలిగించెననుటకు సందియము లేదు ప్రబలముగు అసమ్మతి వెలువడెను సభలనేకములు జరిగి తీర్మానించెను ఇట్టిస్థితిలో పవిత్రమగు మహానంది ఊటనీరము నీటి కొళాయిల ఏర్పాటుకై వినియోగించి, ఇదివరకు కాలువలద్వారా సాగుబడి యగుచున్న భూముల సాగుకు నష్టము గలిగింపక ప్రభుత్వమువారు దీనిని మానుకొని, నంద్యాల నీటివసతికి వేరొక ఏర్పాటును తలపెట్టుట వివేక మగును

పట్టణకొడువలో పికెటింగు

అగ్రజాతులవారి యాలయమునకు వెళ్లవలసినదని యంత్యజులు కోరబడుట

ఇతరస్థలములలో బహిష్కార మిదివరకే నిర్ణయింపబడియుండుట

కొచ్చిను, జనవరి 20 — అగ్రజాతులకు జెందిన హిందూ దేవాలయములను బహిష్కరించి, యచ్చట సేవింపను ప్రవేశింపరాదని, ఎజావాలును, తదితర నిమ్నజాతిహైందవులును తీర్మానించియున్నారని తిరువాంకూరు సంస్థానమునందలి పలుస్థలములనుండి వార్తలరుగుచున్నవి ఇక్కడకు సమీపమున నున్న పట్టణకాడ్ గ్రామములో నొక దేవాలయమును ఎజావాలొకరు నిర్మించి, దానిని ప్రభుత్వమువారి వశము జేసియుండిరి. ఈసర్కారు దేవాలయములోనికి ఎజావాలును, తదితర యంత్యజులును ప్రవేశించుటకు వీలులేదు కాని నిమ్న వెన్నటవరకు కొంతదూరమున నిలచియే వారీదేవాలయమునందలి స్వామిని సేవించుచుండిరి ధనమూలకముగను, వస్తువుల మూలకముగను దేవునికి సమర్పణలు గావించుచుండిరి తమకు ప్రవేశములేని దేవాలయములకడకు వెళ్లి పూజలను, సమర్పణలను గావింపవలదని వీరిని కోరుటకు సంఘసంస్కర్తలు కొందరు పికెటింగును ప్రారంభించియున్నారు దీనికి ఫలితముగా ఈ దేవాలయము యొక్క యాదాయము పడిపోవుచున్నది శాంతికి భంగము కలుగకుండుటకు దేవస్థానాధికారులు పోలీసువారి సహాయమును కోరియున్నారు పికెటింగును జరుపుట కొకసంఘము నెలకొల్పబడినది

కేవల మహింసామార్గముననే పికెటింగు జరుగును.

(అ|సో.)

విదేశవార్తలు

లండను నౌకాదళ నిర్ణయసభా సమావేశము

ఆనవాలితములు ప్రారంభ ఆయుధ విసర్జనసభకు తోడ్పడుగాక

(ప్రైవేట్)

లండను, జనవరి 21 —లండనులో నౌకాదళ నిర్ణయసభ [illegible]

[illegible]

ప్రధానామాత్యుని యుపన్యాసము

[illegible]

...మంది శాంతి ప్రియులు [illegible]

[illegible]

సామాన్యముతో ఈ కార్యము సాధింపవలెనని ఇటలీ ప్రతినిధి గ్రాండీగారు కోరిరి. ఘనము ఘనము సమ ఆశాదాయకమనిరి.

జపాను నిజముగా నౌకాదళము తగ్గించుటకు సిద్ధముగ నున్నదనియు, అందరితో కలసి పని చేయునని జపాను ప్రధాన ప్రతినిధి తెలిపెను. కాని దేశరక్షణకు అవసరమగు దళముకంటె తన దేశమునకు కావలసిన దళము లేకుండా చేయవలెనని [illegible] ప్రతినిధి దక్షిణ ఆఫ్రికా ప్రతినిధియు శాంతికై పాటుబడుదమనిరి.

కార్యక్రమము 1½ గంటలు పట్టినది. గురువారము మరల [illegible]

—

[illegible]

—

[illegible]

మానసోల్లాసినీ మాత్రలు

30 మాత్రలు 0-10-0 (పది అణాలు)

[illegible]

శరీరములో [illegible] మాత్రలు దివ్యామృతము అజీర్ణము, అరుచి, ఆవులింతలు, అగ్నిమాంద్యము, అతిదాహము, ఎక్కిళ్ళు, సర్వాంగము లందు బలహీనము, [illegible] మొదలగువానియందు కలిగెడి నొప్పులను పోగొట్టి దేహమును మంచి ఆరోగ్యమునకు తెచ్చును.

[illegible]

చిరునామా— (98)

ఆయుర్వేద వైద్యనిలయం,

పోస్టు [illegible], ఎలమర్రు, కృష్ణాజిల్లా.

The Asiatic Government Security Life Assurance Co. Ld

Bangalore

A First Class Indian Life Office offering Maximum Benefits at minimum cost. Increase of nearly 86 per cent in business.

SPOKEN WELL

Both by Press and the Public

Write for Agency terms & other particulars.

V. RANGASAMY Esq.,

B.A.B.L., F.C.I.,

General Secretary, Bangalore.

Messrs. P. K. RAU & Sons,

Chief Agents, Madras Presidency

24, Veeraswamy Pillai St, Egmore, Madras.

30 సంవత్సరముల [illegible] పొందిన

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతము

[illegible]

ఆయుర్వేదాశ్రమం

161 గోవిందప్పనాయనివీధి పోస్టుబాక్సు 287 మద్రాసు

[illegible]

1930 సంవత్సర [illegible]

అభివృద్ధిగాంచిన రసాయనశాస్త్రరీత్యా తయారుకాబడిన మిషనుసామానులు గల

నూతన శ్రేష్ఠమైన **విప్పెట్** నాలుగు అండ్ ఆరు


కమ్మర్షియల్ యూనిట్స్


శ్రేష్ఠ త్వరితమునా—100 " సాధారణమైన 1½ టన్ను-6 సిలెండరు విప్పెట్ ట్రక్కులు, ధరలో పోల్చ దగినవి కావు

ఈ ట్రక్కునందు నవీనమైన యాటోమొబైల్ యభివృద్ధియంతయు గలదు. దీని 50-బి హెచ్ పి. 6 సిలెండరు, గొప్ప యనుభవముగల ఇంజనునందు యన్నిగంటలకు శక్తులు గలవు దీని పొడవైన ముఖవాటగిన వానేడియమ్ స్ప్రింగులు గలిగి యొంతటిపో ముంచైన నొకేమూరిని నముపుటకు వీలగును

పెద్ద ముఖ్యమైన బేరింగులుగలిగి యూనమానమైన దగియుండి, దీనితో పోల్చదగినది మరొకటి లేక, కంపనము లేక సునాయాసముగ ఎక్కువకాలము నమ్మకముగ పనిచేయును

విప్పెట్ట్రక్కు ప్రయాణీకులను, సరకులను గొనిపోవుటకు వీలగ నిర్మించబడినది. దీనియందు యొలక్ట్రిక్కు దీపములు, స్టార్టింగు, యొలక్ట్రిక్ హారను, స్పీడామీటరు, ట్రేలితో నొక్కుటచే కాను స్వాధీనమందుండ గలదు సెల్ఫ్‌స్టార్టరు కనిపెట్టబడినతరువాత యిదియొక గొప్ప యాటోమొబైల్ పరిశోధన యనతగి—వీలైనంత తక్కువఖరీదులో యీట్రక్కు మీ వస్తువుల నతిత్వరితముగను జాగ్రత్తగ తీసికొనిపోవల గలదు. పరీక్షింపుడు—ప్రయత్నంచేయుడు, దీనియుపయోగము, ధర యాశ్చర్యమును కలుగజేయును.





పూర్తివివరములకొరకు వ్రాయుడు

ఏజంట్లు—

పొన్నప్ప రామరావు అండ్ కో., కాకినాడ, తూ. గోదావరిజిల్లా
ది ఆక్సిజన్ ట్రేడ్ అండ్ ఆటోమొబైల్ కంపెనీ, బెజవాడ ప. గోదావరి అండ్ కృష్ణాజిల్లా
ది మాడరన్ సైకిల్ అండ్ మోటారు ట్రేడింగ్ కంపెనీ, గుంటూరు, గుంటూరుజిల్లా
ములకాల యెల్లయ్యశెట్టిగారు, కర్నూలు, కర్నూలుజిల్లా
చక్రయ్యశెట్టి అండ్ సన్సు, మద్రాసురోడ్డు, కడప, కడపజిల్లా
చక్రయ్యశెట్టి అండ్ సన్సు, 144, పోస్టు బళ్లారి, బళ్లారిజిల్లా
యమ్. వామనంతప్ప అండ్ కో, 20, దక్షిణపరేడ్, బెంగుళూరు, మైసూరు సంస్థానము
వి. యం. సింగమ్ అండ్ కో, హైరోడ్డు, చిత్తూరు, చిత్తూరుజిల్లా
టి విక్ష్మింట్ అండ్ కో, కంజీవరం, చెంగల్పట్టుజిల్లా
శ్రీ కన్నభిరాన్ మెట్టుపాళయ్యన్సు, తిల్లూరు, ఉత్తర ఆర్కాడు
సేలం ఆటోమొబైల్స్, సేలం, సేలంజిల్లా
ది మోటారు హౌస్, పడమర రాంపీడి, తిరునల్వేలి, తిరునల్వేలిజిల్లా
యమ్. కుంజరస్వామి అయ్యంగారు, 10, వెళమార్ల తెప్పకులంవీధి, మధుర, రామనాథపురం, త్రిచినాపల్లిజిల్లాలు
పి యమ్ యన్. నాయుడు, తిరుపతి, చిత్తూరుజిల్లా
టి యన్ రామానుజ అయ్యంగారు, కుంభకోణం, తంజావూరుజిల్లా

పంపకదార్లు:—



మద్రాసు, ఉదకమండలం, తిరుచినాపల్లి.

"అసెంబ్లీ సభాధ్యక్షుడు సర్వపక్షసమవర్తి"

పటేలుగారు అసెంబ్లీ సభాధ్యక్షత విడనాడరు

స్వపక్షాభిమానము సభాధ్యక్షునకు ప్రధానము కాదు

కాంగ్రెసుతీర్మానప్రకారముగా అసెంబ్లీసభాధ్యక్షులగు పటేలుగారు తమ అధ్యక్షపదవికి రాజీనామా నీయ నవసరములేదని సిద్ధాంతీకరించిరి

ఢిల్లీ, జనవరి 21 — అసెంబ్లీ సభాధ్యక్షులగు పటేలుగారు కాంగ్రెసు తీర్మానప్రకారముగా శాసనసభలు బహిష్కరించుటకై తమ అధ్యక్షపదవికి రాజీనామా నొసంగవలయునా అక్కరలేదాయను విషయమై జనులకుగల సందేహముల నాడ పొడుటకై నేటిదినము అసెంబ్లీ సభలో ప్రశ్నోత్తరకాలమైన తర్వాత పటేలుగారిట్లుపన్యసించిరి:—

శాసనసభలను బహిష్కరించవలసినదిగా కాంగ్రెసు సభవారు చేసిన తీర్మానము ననుసరించి నా కర్తవ్యమును నేను నిర్ధారణచేసి యీ సభవారికిని నన్ను యీ సభలోని సభ్యునిగా ఎన్నుకొనియుండిన నియోజకవర్గమునకును (వోటర్లకును) నిరూపించి చెప్పవలసిన బాధ్యత నాయందు కలదు ఇంగ్లాండులోని కామన్సు సభలో చిరకాలానుగతమైన సాంప్రదాయము అధ్యక్షపదవికి కలదు ఆ సాంప్రదాయ మీరీతిగానున్నది —

దేశములోని వివిధరాజకీయపక్షముల రాగద్వేషాదులకు కామన్సు సభాధ్యక్షుడు అతీతుడై యుండును ప్రజాపాలకుడైన సార్వభౌము డేరీతిగా పక్షాభిమానరహితుడో కామన్సు సభాధ్యక్షుడుకూడ నట్టివాడే ఏదేనియొక రాజకీయపక్షము తరఫున ప్రతినిధిగా కామన్సుసభకు ఎన్నుకొనబడినసభ్యుడే తరువాత సభాధ్యక్షు డగుచున్నాడనుమాట నిజమే ఏపార్టీ తరఫున అతడు సభ్యుడుగా ఎన్నుకొనబడియుండునో ఆపార్టీవారే అతనిని సభాధ్యక్షునిగా ఎన్నుకొందురు రాజకీయరంగములో కృషిచేయువారికి ఒకి చెసి భూరిబహుమానములలో యీ సభాధ్యక్షపదవి యొకటియై యున్నది కాని, సభాధ్యక్షపదవికి అతడు మొట్టమొదట సభలో నొకరిచే పేర్కొనబడి ఇంకొకరిచే ఆమోదింపబడి విధ్యుక్తముగ నాపదవి నధిష్ఠించిన తోడనే అతడు తన స్వపక్షసంబంధములను త్రెంచి వేసికొనుచున్నాడు. అతడదివరకు ధరించిన స్వమత స్వపక్షాభిమానములను రాగద్వేషములను విడనాడుచున్నాడు. స్వపక్ష లాంఛనము లదివరకెన్ని విచిత్రవర్ణములు గల్గియుండినను, నల్లవైనను, నీలవర్ణమైనను, ఎఱ్ఱవైనను, పసుపైనను ఆ పూర్వపక్షాభిమాన చిహ్నములనన్నిటిని వర్జించి నిష్కళంకమైన నిష్పక్షపాతమైన రాగద్వేషరహితమయిన తటస్థభావ సూచకముగు తెల్లని చిహ్నమునే యిప్పుడాతడు ధరించుచున్నాడు. అందు అధ్యక్షపదవి స్వీకరించినపిదప నతడొక ప్రత్యేక రాజకీయ పక్షమువారి ప్రతినిధియై యుండ వలయుట లేదు శాసనసభ్యులందరికిని ప్రతినిధియై అందరికిని సమాన గౌరవనీయుడై యుండ వలయుచున్నాడు. ఆ సభ్యులందరి సమక్షమున నాతడు తన యధికారమును చెలాయించును అధ్యక్షపదవి నంగీకరించిన నాటినుండి యతడు ప్రత్యేకించి ఏ రాజకీయ పక్షమునందును చేరి వ్యవహరించుట చాలించును అట్టి రాజకీయ పక్ష సమాజమందిరములందును హాజరగుట మానివేయును

ఇది కామన్సు సభాధ్యక్షుని యధికారసాంప్రదాయమై యున్నది

కాంగ్రెసు సభా తీర్మానానుసారముగా 1923 సంవత్సరములో శాసనసభల ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెసుసభలో చేరిన స్వరాజ్యపార్టీవారు తమ తరఫున కొందరు అభ్యర్థులను ఎన్నికలకు తయారుచేసిరి. నేనుకూడ నదరు స్వరాజ్యపార్టీ తరఫుననే ఎన్నుకొనబడి 1924 సంవత్సరము జనవరినెలలో అసెంబ్లీ సభ్యుడనైతిని. తర్వాత 1925 సంవత్సరము ఆగష్టునెలలో అసెంబ్లీ సభాధ్యక్షునిగా నన్ను ఉండవలసినదని స్వరాజ్యపార్టీ సభ్యులు కోరినారు. అప్పుడు నేను యీ అధ్యక్ష పదవికి ఎన్నుకొనబడి అధిష్ఠించిన తోడనే కామన్సు సభా సాంప్రదాయము ననుసరించి ఆనాడు నేనీరీతిగా నిర్ధారించి సభలో చెప్పియుంటిని

"ఈ క్షణమునుండియు నేనొక ప్రత్యేక రాజకీయ పక్షములో చేరినవాడను కాజాలను. నేను ఏ రాజకీయ పక్షములోను చేరినవాడను కాను. నేను అన్ని పార్టీల యెడలను సమవర్తినై నేను మీ కందరకును హితుడనై ఇకనుండియు స్వరాజ్యపార్టీ నాయకులగు నా మిత్రులును నన్ను ఆ పార్టీలోనుండి తొలగించుటకై చేయవలసిన వ్యవహారమును జరుప గోరుచున్నాను. నేను అధ్యక్ష పదవికి ఎన్నుకొనబడుట వల్లనే స్వతస్సిద్ధముగా ఆ పార్టీనుండి తొలగింపబడినవాడ నగుచున్నాను."

ఈ ప్రకారముగా ఆనాడు సభలో చెప్పి అధ్యక్షపదవి నధిష్ఠించితిని.—1926 సంవత్సరము మార్చినెలలో స్వరాజ్యపార్టీ సభ్యులు సభలోనుండి లేచి వెడలి పోవుటకు నిశ్చయించియుండిరి. వారితోపాటు నేనుకూడ నిష్క్రమించెదననియే వారు తలంచిరి కారణమేమనగా నేను స్వరాజ్యపార్టీ అభ్యర్థినై ఎన్నుకొనబడియుంటినిగనుక స్వరాజ్యపార్టీవారి నిశ్చయమును నేనుకూడ శిరసావహింప వలెనని వారు తలంచిరి కాని, నేను వారితో చేరుటవల్ల స్వపక్షాభిమానయుతుడనై అధికారమును చెలాయించుచుంటినను యపోహ లకు పాలగుదునని తలంచి నేను వారితో చేరలేదు. ఈరీతిగా తటస్థుడనై శాసనసభాధ్యక్షుడు తన్ను ఎన్నుకొనియుండిన పార్టీవారి యాజ్ఞలకు బద్ధుడు కాడను సిద్ధాంతములను స్థిరీకరించితిని

మార్చినెలాఖరున తిరిగి క్రొత్తసభాధ్యక్షుని ఎన్నికలు జరిగెను నన్ను ఇదివరకు ఎన్నుకొనియుండిన నియోజక వర్గమునందే కాంగ్రెసు అభ్యర్థి నొకనిని ప్రతిష్ఠింపవలయునని కొంత ప్రయత్నము జరిగెను కాంగ్రెసు ప్రతినిధిగా ఎన్నుకొనబడుటకు అంగీకరింతువా లేదాయని నన్ను అడిగిరి నేను తిరిగి యీమారు అసెంబ్లీ సభ్యుడుగా ఎన్నుకొనబడినయెడల అసెంబ్లీసభకు అధ్యక్షపదవినిగూడ స్వీకరించి కొంత దేశసేవ చేయదలంచితిని అందువల్ల కాంగ్రెసు ప్రతినిధిగా ఎన్నుకొనబడుటవల్ల కాంగ్రెసు పార్టీవారి నిర్ణయముల ననుసరించక పోయినచో ప్రజలకు నాయెడల దురభిప్రాయములు కలుగ గలవని తలంచి, ఇండిపెండెంటు పార్టీ ప్రతినిధిగా ఎన్నుకొనబడుటయే ఉత్తమమని అట్లుచేసితిని. అప్రతివాదుండనై నేను నిరాటంకముగా అప్పుడు ఎన్నుకొనబడితిని. అసెంబ్లీ సభాధ్యక్షుని ఎన్నుకొనవలసిన సమయము రాగానే అసెంబ్లీసభలోని కాంగ్రెసు పార్టీనాయకులే నన్ను సభాధ్యక్షునిగా పేర్కొనెను. ఏకగ్రీవముగా అందరును నన్ను ఆమోదించిరి. నేను అధ్యక్షపదవి స్వీకరించితిని. ఆ సందర్భమున నే నీక్రిందిరీతిగా సభలో చెప్పితిని

"నేను నీ అధ్యక్షపదవి నధిష్ఠించి యుండి గతకాలమందు నేను గడించిన స్వల్పానుభవమువల్లను నేను క్రిందటిపర్యాయము యీ సభలో మీయెదుట చెప్పియుండిన విషయములనే ధర్మసమ్మతములని గ్రహించితిని. ఈ అధ్యక్షపదవిని జయప్రదముగా నిర్వహింపదలంచినవాడు స్వమతాభిమానములను, స్వపక్షానురాగములను, స్వకీయానురాగములను తోలగద్రోసి శాసనసభా ధర్మనిర్వహణమే పరమప్రయోజనముగా భావించి వ్యవహరింపవలయును. తాను తనజీవితకాలమందు అభ్యాసముచేసి నేర్చుకొనియుండిన ధర్మములనుగాని, తనకు శాస్త్రప్రపంచమునందును, రాజకీయరంగమునందును పేర్పడియున్న సాంగత్యప్రభావమునుగాని ఒక్కమారుగా ప్రతివాదుడు తొలగద్రోసి తటస్థుడై నిలిచియుండుట సులభసాధ్యము కాదు. అధ్యక్షుడైనవానికి తన స్వంత యిష్టాయిష్టము లుండవని యుండదు. అతనికి ప్రత్యేకాభిరుచులను అతడు యథాప్రకారముగా కలిగియుండవచ్చును. అట్టి స్వతంత్రాభిప్రాయములను అతడు తన మట్టుకు తాను కలిగియుండవచ్చును. కాని, అతడు అధ్యక్షపదవియందు చేసెడి నిర్ణయములందుగాని, సభలోని వేర్వేరుసభ్యులతో వ్యవహరించునప్పుడుగాని తన రాగద్వేషాభిమానములను యీమాత్రము కనుపరచరాదు. ఇట్టి యాదర్శానుగుణ్యముగా నేను ప్రవర్తించితినో లేదో నాకు తెలియదు. ఇట్టి యాదర్శానుగుణ్యముగా నే నికమీదనైనను తప్పక ప్రవర్తింప గల్గుదునో లేదో కాని, ఇకముందీ యాదర్శమునకనుగుణ్యముగా వ్యవహరించుటకు నా శక్తివంచనలేక ప్రయత్నించెదనని మాత్రము మీయెదుట చెప్పగలను."

ఈరీతిగా ఆనాడు సభలో ఉపన్యసించియుంటిని. కాని, లాహోరు కాంగ్రెసువారు క్రొత్త తీర్మానములు చేసిన నాటనుండియు యీ తరుణములో నేనేమి చేయుదునో చూడవలెనని నా మిత్రులు చాలమంది తొందర పడుచున్నారు. ఈ విషయమై నా మిత్రులకు కలుగుచున్న యూహాల నన్నిటిని శాంతింప జేయుటకై నేనీ బహిరంగ ప్రకటనను చేయుచున్నాను. శాసనసభా భవనమునకు వెలుపలనున్న రాజకీయరంగములో చెలరేగుచుండెడి వివిధ రాజకీయపక్షముల సందేశములకు నతడు తటస్థుడై కామన్సు సభాధ్యక్షుడు సమముగా వర్తించుచుండిన తనయందు పరిపూర్ణ విశ్వాసము కలిగి తన నిష్పక్షపాతబుద్ధియందు నమ్మిక యుంచిన శాసన సభ్యుల నందరినీ ద్రోహము చేసినవాడగును. కనుక రాజకీయ పక్షముల తారతమ్యములకు తటస్థుడై నిర్లిప్తముగ సభాధ్యక్షుడు ప్రవర్తింప వలెనను సిద్ధాంతమునే నేనిప్పుడు పునస్స్మరణ చేయుచున్నాను. మన దేశములో నెట్టి ప్రభుత్వవిధానము అమలులోనికి వచ్చినను యీ సిద్ధాంతము ధర్మసమ్మతమగునని యే నా నమ్మకము. ఇప్పటి కాంగ్రెసు తీర్మానానుసారముగా నేను యీ సభాధ్యక్షపదవికి రాజీనామా యిచ్చినయెడల నాయొక్క నిష్పక్షపాతబుద్ధికి కళంకము వాటిల్లును. గత 4 సంవత్సరముల కాలములో నే నొనర్చిన సత్కార్యమేదైన నున్నయెడల అట్టి సత్కార్య ప్రతిష్ఠ యంతయును యీ రాజీనామావల్ల విఫలమై వ్యర్థము కాగలదు. శాసనసభలోని కాంగ్రెసు పార్టీ సభ్యులందరును రాజీనామాల నిచ్చివేయుటవల్ల నేనీ యధ్యక్షాధికార ధర్మములను లేశ తేటుగా నిర్వర్తించుట సాధ్యము కాదని కొందరు తెలియజేసిరి. ఈ అభిప్రాయము నే నంగీకరింపజాలను. ఇప్పుడు రాజీనామాల నిచ్చినవారి స్థానే క్రొత్తగా ఎన్నుకొనబడెడి నూతనసభ్యవర్గమును, యీ శాసన సభలో నున్న యితర పార్టీల సభ్యులును, ఇదివరలో నా యధ్యక్షధర్మనిర్వహణమునకు సహాయకారులైన శాసనసభ్యు లందరును మెలంగిన రీతిగనే సౌహార్దముతో మెలంగగలరని నా నమ్మకము (సశేషము)

రాకపోకలు — యస్ వి రామస్వామి మొదలియార్ గారు కలకత్తానుండి నేటిఉదయమున మద్రాసుకు తిరిగి వచ్చిరి

అబ్దుల్లా హాకీకాజీమ్, యం. యల్ ఏ గారు మంగుళూరు నుండి నేటి ఉదయమున మద్రాసుకు వచ్చిరి

ఒక బహిరంగసభ — రేపు 23 వ తేదీని సాయంకాలము 5-30 కై యం సి ఏ ఆడిటోరియమున ఒక బహిరంగసభ జరుగును. ప్రొ బి యస్ రాయి యం. ఏ యల్. గారు బ్రహ్మసమాజముయొక్క ప్రయోజనమేమి యను విషయమునుగూర్చి ఉపన్యసించెదరు పిఠాపురం మహారాజాగారు అధ్యక్షత వహించెదరు.

మద్రాసు జాతీయ స్వచ్ఛంద సేవకదళము— పై దళము యొక్క జమాన్యమున రేపు సాయంకాలము 6 గం॥ వేణుగోపాలచెట్టి పార్కున ఒక బహిరంగ సభ జరుగును. ప్రముఖ కాంగ్రెసు వాదులు సంపూర్ణస్వాతంత్ర్యము, 26 వ తేదీని ఆచరింపవలసిన సంపూర్ణస్వరాజ్యదినోత్సవమును గూర్చియు ఉపన్యసించెదరు

ఆర్యధర్మ సమాజము — జనవరి నెల 28 వ తేది బృహస్పతివారము సాయంకాలము 6½ ఘంటలకు తిరువల్లికేణి వీరరాఘవ మొదలి వీధి 127 వ నంబరు గృహమందు వ్యాస ఘట్టాధిపతులును, ఆర్య ధర్మసమాజ సంఘ మూర్తియగు శ్రీమాన్ కేశవ సుందర రామానుజ ఆర్యులుగారి "జగత్కారణ విచారము" అను విషయమును గురించి బ్రహ్మశ్రీ-వాసుదేవ శాస్త్రులవారి అధ్యక్షతను ఉపన్యసించెదరు.

'సంఘసంస్కరణ బహిరంగసభ — మద్రాసు విధవా వివాహ సహాయక సభ యొక్క ఆధ్వర్యమున రేపు సాయంకాలమున 5-30 గం॥ తిరువల్లికేణి మణిహాల్స్ హాలునందు ఒక బహిరంగసభ జరుగును. దాః వరదరాజులునాయుడుగారు అధ్యక్షత వహించెదరు. విద్వాన్ జి కే సోమయాజి యం. ఏ. యల్ టి (పచ్చయప్ప కళాశాల లెక్చరరు) కే.వి రాధాకృష్ణశాస్త్రి యం ఏ యల్. టి యం ఆర్ ఏ యస్ గార్లును, యితరులును వితంతు వివాహమును గూర్చి ఉపన్యసించెదరు.

అగ్గిపెట్టెలు.
చిన్నసైజులోను, పెద్దసైజులోను శ్రేష్ఠమైన అగ్గిపెట్టెలు, ఏ ట్రేడు మార్కుతోనుండినను, ఎవరిచే తయారుచేయబడినవైనను, నమ్మకముగాను, సరసముగాను కావలెనన్న, మాకు వ్రాయుడు.
యవలెను.

వైదికధర్మసంజీవని

శ్రీ జగద్గురు మహారాజ కళ్యాణానంద భారతీయం ఆచార్య స్వామివారి పరిశీలనక్రింద ఆంధ్రభాషలో ప్రకటింపబడుచున్న పక్షపత్రిక

ఈ పత్రిక మూడవ సంపుటము 10-వ సంచిక నవ్యరక్ష ఇతో బంధుకొంటిమి మనవరహస్యము, చిరాదేశ చరిత్రము, మానవసంఘ చర్రితము నమస్యావము లిందుగలవు వీనిలో మూడ వది మిక్కిలి పెద్దవ్యాసము అది పరిశీలముంగకే యున్నది సాలుచందా 2 రూపాయలు ఇంగ్లీషులో ప్రయోజనకరమైన. కుంభకోణ-శ్రీనివాసను అను ఆంధ్రగ్రంథము గూడ పంప బడెను

అధ్యక్షుడు — శ్రీ పరిమి నారాయణ శాస్త్రిగారు, సంపా దకుడు, వైదికధర్మసంజీవని, శృంగేరి శ్రీవిరూపాక్ష శ్రీపీఠ ము, తెనాలి, గుంటూరు జిల్లా

---

9 జనవరి 1930 సం౹౹ తేదీని వర్మాపురం కూపీశా లులో పగలు 8 ఘంటలు లగాయతు మహారాజశ్రీ అవ్వగోటు రావుబహద్దూరు కొప్పర్తి యజ్ఞన్న పంతులుగారి అధ్యక్షత క్రింద జరిగిన పశ్చిమగోదావరిజిల్లా వర్మాపురంతాలూకా గ్రా మమునసబుల సంఘము

తీర్మానములు

1 ప్రస్తుత పరిస్థితులలో హిందూదేశ ప్రభుత్వమువారి తో అనుకూల్యముగా కలిసి పనిచేయుటకు వర్మాపురం తాలూ కా గ్రామమునసబుల సంఘము ఒకటి యేర్పాటు చేయుటకు యీ సభవారు తీర్మానించుచున్నారు

2 మన చక్రవర్తిగారైన జార్జి సార్వభౌమునకు సంపూ ర్ణారోగ్యములు కలుగుగాక అని యీ సభవారు భగవం తుని ప్రార్థించుచున్నారు

3 యీ మధ్యను ఘనతవహించిన రాజప్రతినిధిగారికి ప్రాణాపాయము కలుగజేయు దుర్బుద్ధితో వారిపైన బాంబు వదలినవారిని యీ సభవారు నిరసించుచు గట్టిగా ఖండించుచు న్నారు మరియు వారు దైవానుగ్రహము వల్ల ఆపద తప్పినందుకు యిత్రి మ ప్రభువుకు యిర్వినుప్రభ్వికి వారి పరిజనమునకు యీ సభ వారు సామర్థ్యాలని తెలియజేయుచున్నారు.

4 లోకలుబోర్డులు జిల్లా మునిసిపాలిటీలు శాసనములు సవరించు నిమిత్తం ప్రవేశపెట్టబడ్డ బిల్లులలో గ్రామమునసబు లు ఆయా సంఘములలో మెంబర్లుగా వుండుటకు అర్హులు కా రాదని సెలెక్టుకమిటీవారు చేసిన మార్పు యీ సంఘముగారు ఖండించుచు ఆట్టిమార్పువలన స్థానికస్వపరిపాలన పురోభివృద్ధికి భంగము కలుగునని యీసభవారు తీర్మానించుచున్నారు

5 యీ దిగువవారు ప్రధానమంత్రిగారికిన్ని జస్టిసు పార్టీ లీడరుగారికిన్ని యీ సంగతులు విన్నవించు నిమిత్తము యీ సభవారు కోరుచున్నారు

1 బోళ్ల వెంకటసుబ్బారావుగారు
2 చేగొండి రామలింగయ్యగారు
3 ముక్కు సత్యనారాయణమూర్తిగారు
4 నాదెళ్ల వెంకటరామయ్యగారు
5. బోళ్ల వీరరాఘవులుగారు
6 పాము రి వెంకటరత్నంగారు
7 దండు నారపరాజుగారు

6 గ్రామ మునసబులను సెంట్రల్ లోకలుబోర్డులో నిశ్ రా ఖండ చేయుటవలన హిందూదేశములో గ్రామీణభూస్వా ముల కుటుంబములు శ్రోత చేయబడుట తలుస్తించిన యెడల ఖరు బోర్డులు తమస్థానియపరిపాలనమును చెలాయించుటకు తగిన సావకాశము వుండదని క్రీగవర్నమెంటువారికి యీసభ వారు నివేదించుచున్నారు.

7 యీ తాలూకా గ్రామమునసబుల సంఘమునకు — భూపతిరాజు వెంకట నరసింహరాజుగారు ప్రెసిడెంటు ముక్కు సత్యనారాయణమూర్తిగారు వైస్ ప్రెసిడెంటు బోళ్ల వెంకటసుబ్బారావుగారు సెక్రటరీ పాము రి వెంకటరత్నం బోళ్ల వీరరాఘవులుగార్లు అసిస్టెంటు సెక్రటరీలు, చేగొండి రామలింగయ్యగారు కోశాధిపతి గావుండుటకు తీర్మానింపబడినది

(సం) కె. యజ్ఞన్న,
ప్రెసిడెంటు.

చంద్రా నర్సరీతోటలు- సేలం జంక్షన్

6 సం౹౹ అంటుమామిడిచెట్లు, ఇతర ఫల అంటుచెట్లు ఒకటి రు 7½ వేప, స్వదేశీ తర్కారీ పూలవిత్తులు, 24 రకముల రు 3¼, 12 రకములు 1½, మామిడి పూలలో మదరాసు పండిత రు 1 స్టాంపులతో వ్రాయుము.

Chandra Nursery, P O Salem Junction.

పఠనీయగ్రంథములు స్థానికసంస్థలు

విద్యాలయ పరీక్షాధికారులారా! స్థానికపరిపాలన సంస్థా ధిపతులారా!

ఈమ సార్వభౌములో గల పాఠశాలలలోని విద్యార్థులకు తెలుగు పఠనీయగ్రంథముల నిర్ణయించు విషయమున నా యీ విజ్ఞప్తిని సావధానముగ గమనించ గోరెద

విశాఖపట్టణ కలెక్టర్ మిసెస్ హైస్కూలు యందు ఆంధ్ర ప్రథమ పండితుడుగ చిరకాలము నిర్వహించి, యందు హిందూమత శాసనకార్యరక్షలు లక్ష్యపెట్టక సంఘాధికారులు చేయుచుండ ప్రతిఘటించి పవిత్రహిందూమతమును సంరక్షిం ప, నాయధికారుల మనోసంకల్పములు భగ్నముగుటచే తఎవారి కాలమందు పండితులుగ నుండి వేతనము గైకొనుచు వారివేదు మముల కష్టిదగుల కూడదని సాధ్యరింప నవహిందూమతి —ంక తగనేయు తన 'మానవవిధి'యను రాతవ్రాతను వెళ్ళింటకే యొ సంగి, హిందూమతస్థుల కాదర్శప్రాయమై నిష్కళంక జీవనమై మతి-దేశ-ప్రజా-దైవిక సంస్థల సేవయందు సమంతతసేవ నొసర్చు చుండి చతుష్షష్టికళాకోవిదుండాయెనో, యెవరు విద్యార్థుల కే భావికాల సంగతులందు యిలాటి నిర్దుష్టకేలిని వారలకొరకే ప ఠనీయములగునటుల రచియించెనో, యెవరికవిత్వమై లోకశివముగా క భావములు గనుసార్థకములో పట్టి బ్రహ్మశ్రీ పండిత మారే పల్లి రామచంద్రశాస్త్రిగారు విద్యార్థులు విద్యా పరీక్షాధికారులు స్థానిక సంస్థల పదవుల కన్యయము చేసుకొను భిరాద్యకుల యిరాకార్య భావములకు విమర్శనకు పాత్రులు వాగినిష్కళంక దేశమత దైవసేవలనెరుగని పరీక్షాధికారులు నాయకులు లేరు.

విశాఖపట్టణమున నెందరు కవిశ్వరులుండిన నారాం గోపాలము కవిగారు యునిన వీరి కేగా విం కానివిని మాచింప రెంట జగద్విదితము ధనముకొరకు పాత్రములు ప్రాయు నారుకారు అట్టివారు నీతిపరులకు చెతమ యిచ్చిన మూల నాను వారు కారపోవుట చేతమ దరిద్రదేవి పరీక్షించుచున్నది

మానవవిధి "సంధ్యానందనము" యను నాస్త్రము నా "గీతా రత్నాకరము" యనుగాని గమనించిన ప్రతి తరగతి విద్యార్థులు నైతికవిషయములు కెంత మహోపకారముగ నుం డునో చెలిదముగను

సరస్వతీ పటము ఫ్రాజెంచి గతించిన కవిశ్వర పండి తుల స్మారకకార్యక్రమముల గావించి ప్రబతియందే మల మల మాడుచుండ కవి పెట్టకయుండుట వివేకుల లక్షణముకాదు.

స్వయముగ గమనించిన యీ వ్యాసమునకు యుక్త భాగ్యము కోరుచున్నాను

విధేయుడు

మచిలీపట్నం, బందరు   అంకరాజు సుబ్బరాయ శర్మ

అద్భుతజ్యోతిషము

మీరు కోరినచో 1 ప్రశ్నలకు జవాబులు గడువులో చెప్ప బడును మా జ్యోతిషములు లేనివి తెలుపబడు, వారి జవాబులు బ్రాసి 1-8 0 సంకేతము అగ్రిమ, గడువు మార్గము పైన ప్రాయబడును. ఈ ప్రశ్నోత్తరములు ఇంగ్లీషులో వ్రాయబడును.

The Chamber of British Empire Astrologer,
Post Box No 33 Lahore

COBRA
Cobra makes it easy to keep your shoes bright —
మీపాదరక్షలు నిగనిగలాడుటకు కోబ్రాతో క్షణమాత్రములో పరిశుభ్రము చేయగలరు
COBRA BOOT POLISHES
Save you money
Made in Black, Brown, White, etc.
Agents:
విల్సన్ అండు కో,
మద్రాసు

ఎప్పుడు వేడుకయుండునో
అప్పుడు మీరు యోక
DECCA
PORTABLE GRAMOPHONE
చూడగలరు డెక్కాఫోనుతో మీరు నా ట్యముచేయగలరు పాడగలరు ఇంకను మీరు వెనుక కూర్చొని వినగలుగుదురు దీని ధ్వని స్వచ్ఛమై, యింపుగాను నుండును. ఏ స్థలమునకైనను తీసుకొని పోవచ్చును విప్పుటకు సులభముగ ధర రు. 40 లు మొదలు కలదు
SEN & PANDIT
P O Box 402, Calcutta

యన్. జడ్. పర్పెచ్యువల్ ఫారెస్ట్సు లిమిటెడ్.

7-5-1928 తేదిన న్యూజిలాండులో యిన్‌కార్పొరేటు కాబడినది
ప్రపంచమునందు వర్తకస్థానములన్నిటిలోను గొప్పది
వసూలుకాబడిన మూలధనము మొత్తం పౌ 3,300,000 (రు 4,40,00,000)

ఈ కంపెనీలో ఒకేమారు రు 810/- పెట్టుబడి పెట్టిన, లేక మొదట రు 21/- చెల్లించి తరువాత నెల 1 కి రు 7/- చొ 47 నెలలు చెల్లించి (మొత్తం రు 850/- యిచ్చిన, వీటిమీదవచ్చు ఆదాయం కనీసం 13 లేక 15 వత్సరములలో రు 3,000 మొదలు రు 4500 వరకు, 20, 25 ఏండ్లలో రు 5000/- లేక రు 7000 చేయునని ఫారెస్టు ఆఫీసర్లు వక్కాణించియున్నారు.

స్వల్ప ఆదాయములు వచ్చువారికి ఇది మంచి పెట్టుబడి ఏజెంట్లు కావలెను
ప్రాస్పెక్టస్ ఫారములనిమిత్తం వ్రాయుడు

ఇండియా, బర్మా, సిలోనులకు సోల్ ఏజెంట్లు
పర్పెచ్యువల్ ఫారెస్ట్సు లిమిటెడ్,
సెంట్రల్ బ్యాంకు భవనములు, బొంబాయి,

మద్రాసు రాజధానికి సోల్ సబ్-ఏజెంట్లు
యస్. ఆర్. రావ్ అండు కో,
93 గిడ్డంగి వీధి, జి టి. మద్రాసు.

జాబులు

అర్చకుల దావాలు

గుంటూరు జిల్లాకోర్టులో హిందూ ధర్మాదాయముల బోర్డువారి ఆజ్ఞల రద్దు నిమిత్తము అర్చకులచే దాఖలుచేయబడి న దావాలు, పిటీషనులు 30-1-30వ తేదికి విచారణ వాయిదా వేయబడియున్నది. ఆ తేదీకి అల్లాడి కృష్ణస్వామి అయ్యరుగారు, వింజమూరు గోవిందరాజాచార్యులుగారు అర్చకుల తరపున హాజరై వాదింపగలరని తెలియుచున్నది.

తెనాలి, ఎస్. ఆర్. కృష్ణమాచార్యులు

ఆంధ్రదేశ రైల్వే ఉద్యోగులసంఘము, బెజవాడ

ఫిబ్రవరి 9 వ తేది సాయంత్రం 2 గంటలకు ఈసంఘ మహాజనసభ కొలూకార్యనిర్వాహక సభగా నున్న ఈ సంఘ కార్యాలయములో జరుపబడును.

కార్యక్రమము

కార్యనిర్వాహక సభ్యుల ఎన్నికొనుట

1928-29 సం॥ జమాఖర్చు లెక్కలు ఆమోదించుట

ఈ సంవత్సరములో ప్రయాణీకుల సౌకర్యార్థమై వలయు కార్యక్రమము జయప్రదముగా జరుపుటకు వలయు ఏర్పాటులు.

కార్యదర్శి ప్రతిపాదింపు ఇతరవిషయములు

సూ. సంజీవరాయణం,

కార్యదర్శి

హిందీప్రేమీమండలి - బెజవాడ

పై మండలిసభ్యుల సమావేశము ప్రతిఆదివారము సాయంత్రము 5 ఘంటలకు బెజవాడ రామమోహన గ్రంథాలయ భవనమునందు దక్షిణభారత హిందీప్రచారసభవారు నిర్ణయించిన కార్యక్రమము ననుసరించి హిందీప్రచారము గావించు ఏర్పాటులు చేయబడును కాన ఇదివరలో సభ్యులుగా చేరిన వారందరు హాజరగుచుండవలెను, క్రొత్తవారుగూడ ఎక్కువమంది సభ్యులుగా చేరుటకన్న కోరబడుచున్నారు.

దాసు త్రివిక్రమరావు,

అధ్యక్షుడు, హిందీ ప్రేమీమండలి, బెజవాడ

1930సం జనవరి 19 తేది నెల్లూరు గ్రామాధికారుల సంఘముయొక్క కార్యనిర్వాహక సభవారు నెల్లూరు నందు సమావేశమై గావించిన తీర్మానము

తీర్మానము

1 మదరాసు రాజధాని పోస్టుమేస్టరు జనరల్ దొర వారు తిరుచునాపల్లిలో అకస్మిక మరణము నొందుటవలన వారికుటుంబమునకు కలిగిన దుఃఖమునకు ఈసంఘమువారు తమసంతాపమును వారికుటుంబమునకు యిందుమూలముగ దెల్పుకొనుచున్నారు.

ఆ. చెంగయ్య,

గౌ॥ కార్యదర్శి, నెల్లూరు 19 1-30

పశ్చిమ గోదావరి మండల కాంగ్రెసుసంఘము

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘ సాధారణసభ యీ నెల 28 తేది లక్ష్మివారము పగలు 12 ఘంటలకు తాడేపల్లిగూడెం గ్రామములో లోకల్ ఫండు సత్రమునందు జరుప బడును గనుక సభ్యులందరు దయచేయ ప్రార్థితులు

ముఖ్యాంశములు

(1) లాహోరు కాంగ్రెసు తీర్మానములను గురించి యోచించుట

(2) నూతన సంవత్సరమునకు కాంగ్రెసు మెంబర్లను చేర్చుట

(3) 26 తేదికి జరుగవలసిన స్వాతంత్ర్యోద్యమ ఉత్సవపు ఏర్పాటు

(4) ఇంకా ఇతరవిషయములు

పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెసు సంఘము ఏలూరు } బందా వియ్యన్న. కార్యదర్శి

ముఖ్యమగు మూడు ప్రాచీనవైద్యగ్రంథములు.—

1 శరభరాజీయము — బసవరాజీయమువంటిది సంగ్రహరోగములు కలవు. 840 పేజీలు, క్యాలికో బైండు వెల రు. 2/

2. చారుచర్య — ఆరోగ్యవిధులను బోధించును 0-8-0

3. కూటముద్గరము — త్రిదోష శస్త్ర విధా నము 8-57 0-4-0

ఆర్షవైద్యగ్రంథమాల, ముక్త్యాల (కృష్ణా)

గోదావరి ఆర్థికవిచారణ

పన్నులను హెచ్చించుటను విచారణసంఘమువారు ఆక్షేపించుట

విచారణసంఘ నివేదిక

గోదావరి ఆర్థిక విచారణసంఘమువారి విచారణ పూర్తి ఆయెను. జిల్లా ప్రాంతముల భూములపై 6అణాలున్న మెరక భూములపై 2అణాలున్న పన్ను హెచ్చుగా విధింపవలెనని సెటిల్మెంటు ఆఫీసరు చేసిన సూచనను జిల్లాయొక్క ప్రస్తుత ఆర్థిక పరిస్థితి బాగుగ లేని కారణముచే విచారణ సంఘమువారు తమనివేదికలో పైఆఫీసరు సూచనను తీవ్రముగా, ఆక్షేపించి యున్నారు.

సోదర కరణములకు విజ్ఞప్తి

గ్రామకరణములకు ప్రత్యేకసంఘ మవసరమా కాదా అను విషయమును నిర్ణయించుటకు ఆంధ్రరాష్ట్రమునందలి కరణములను 1-1-30 తేదిని బెజవాడ కరణంగారింట సమావేశము కావలెనని ఆంధ్రపత్రికయందు 19-12-29 తేదిని కోరిన ప్రకటనపై ఆంధ్రరాష్ట్రమునందలి సోదరకరణములు కొందరు ఆ తేదిని సమావేశమై బెజవాడ కరణముగా రగు మ రా రా వుప్పలూరి వెంకటగోపాల రావుగారి అధిపత్యముక్రింద తమ తమ అభిప్రాయములను వెలిబుచ్చిరి. కొన్ని మండలముల నుండి రాబడిన సలహాలను కూడను చదివినపిమ్మట — విషయ నిర్ధారణను గురించి చర్చజరుగబడి యీ దిగువ విధముగా తీర్మానించ బడినది.

1 ఈ సభకు బెజవాడ కరణం మ రా రా వుప్పలూరి వెంకటగోపాలరావు పంతులుగారిని ప్రసిడెంటుగా ఎన్నుకోవడ మైనది

2 కృష్ణా మండలమున సభ్యులు 5-6-29 న బెజవాడలో సమావేశమై గ్రామాధికార్ల సంఘము అనుపేరుతో చేసిన తీర్మానముల వలన కరణముల సంఘమునకు గలుగనున్న హానిని గుర్తించియు, రాష్ట్రములోని యితర మండలముల కరణము సోదరులు యిచ్చిన సలహాలను బట్టియు ఆంధ్రరాష్ట్రమునకు ప్రత్యేకకరణముల సంఘము నేర్పరచుట అవసరమని యీ సభవారు అభిప్రాయ మిచ్చుచున్నారు

3 కృష్ణాజిల్లా కరణములు యీ సభా కార్యభారము వహించి 1930 వ సం॥ ఏప్రిలు నెల సుమారు బెజవాడకు ఆహ్వానించి సభను జరిపించుట యుక్తమని యీ సభవారు తీర్మానించుచున్నారు.

ఉప్పలూరు వెంకటగోపాలరావు.

ప్రసిడెంటు

ఆంధ్రవిశ్వవిద్యాలయము

సంస్కృత పరీక్షలు

అను శీర్షికతో 17 1-30 తేదిని కందుకూరి రాజేశ్వరరావు అనువారు విద్వాన్, శిరోమణి మున్నగు పరీక్షలయందు దఖలుగల వైస్రిసేటువారి 25 సంవత్సరములవరకు పరీక్షకు వెళ్ళగూడదను నిర్బంధము వలన మిక్కిలి కష్టము సంభవించుచున్నదను విషయమును చర్చించియున్నారు. వారియభిప్రాయ ప్రకారము ఈ నిర్బంధము వైస్రిసేటువారికి మిక్కిలి దుఃఖదాయకమనియే నాకును తోచుచున్నది. ఏలనన, మిక్కిలి శ్రద్ధతో జదివిననే గాని యీవిద్వాన్ శిరోమణి పరీక్షలు గూడ బి ఏ మున్నగు పరీక్షలవలెనే ప్యాసగుట కష్టము. చదువునకు దారాపుత్రాదులును, సంసార వ్యాపారములును మిక్కిలి శత్రువులు. 25 సంవత్సరములు వచ్చుసరికే శత్రువులు పైనిబడి ప్రతివారిని గాఢముగా పీడించుచుందురు. అందువలన 25 సంవత్సరములు వచ్చిన తరువాత పరీక్షా వ్యామోహంబునం జేసి పరీక్షకు హాజరయినను చదువు సాగకపోవుటచే ప్యాసగుట దుర్లభమే యగుచున్నది. పరీక్షలయందు దాసక్తిగలిగి ప్యాసగుటకు తగిన బుద్ధిమంతులైనను గొందఱు ఇంతవయస్సు వచ్చిన తరువాత పరీక్షయేమిటి అని తప్పియత్నము మండియే విరమించుచున్నారు. కావున నీ విశ్వవిద్యాలయమువారు, సంసారసముద్రంబునం బడి మునిగి పోవుచున్నప్పుడే కాని పరీక్షకు వెళ్లగూడదని తలంపక విద్యాభివృద్ధిం గోరి యీ నిర్బంధమును శీఘ్రకాలములోనే తొలగించి దేశమందు దెల్లెడలను సంస్కృతాంధ్ర విద్యాలతలు స్వేచ్ఛగా ప్రాకునట్లు చేయుదురుగాకయని కోరుచున్నాను.

ఇచ్ఛాపురపు వైద్యనాథశాస్త్రి,

ఉభయభాషాప్రవీణ

ఆనందనికేతనము

నేడు పశ్చిమగోదావరిజిల్లాలోని చాగల్లు రైల్వేస్టేషనుకు సుమారు 100 గజములదూరములో విరాజిల్లుచున్న నీ ఆశ్రమము పూర్వము రాజమహేంద్రవరమున గోదావరినదీతటమున విరాజిల్లుచుండెడిది. అయ్యగారి ఎల్లాప్రగడ నరసింహాశర్మ, విశ్వసుందరమ్మ, ప్రకాశరాయుడు ఎం ఏ గార్లచే స్థాపింపబడినది. మొదట నొక ఆదిమాంధ్ర సోదరవిద్యార్థిచే ప్రారంభింపబడి నేడు సుమారు 20 మంది విద్యార్థులతో వృద్ధినొందుచున్నది.

విద్యాజాత్యుద్ధరణమే దేశహితమనియు, అస్పృశ్యతమహాదోషమనియు నుడివిన మహాత్ముని వాక్కులాలించి, ఆకార్యము మనము ముమ్మరము నిర్వహింపవలెనని యోచించి దీని నీమహానుభావులు ముమ్మరమున స్థాపించిరి.

ప్రస్తుతకాలమున అట్టి ఆశ్రమములు లేకపోవుటచేతనేమి, అట్టి సంస్కారములకు దేశము సిద్ధముగా నుండకపోవుటచేతనేమి, యీ యాశ్రమమును ప్రోత్సహించువారంతగా లేకపోయిరి. అయినను నిరుత్సాహము చెందక దాని పోషణార్థమై చివరకు రైళ్లలోకూడ బిచ్చమెత్తి దానికైన ఖర్చులను నిర్వహించి కష్టములను కష్టములుగా నెంచకుండ దాని నత్యంతోత్సాహముతో నభివృద్ధిపరచిరి. పిమ్మట శ్రీస్వామి శ్రద్ధానందగులు రాజమహేంద్రవరము విచ్చేసినపుడు ఆశ్రమమున బసచేసిరి. తదుపరి వారొకసభచేసి అందీయాశ్రమము దాని ఆవశ్యకతను దానివలన జరుగుచున్న దేశసేవ దాని అభివృద్ధినిగూర్చి ఉపన్యసించి చిరంజీవియై వర్ధిల్లుమని ఆశీర్వదించిరి. మహాత్ముల ఆశీర్వచనము లెప్పుడును వ్యర్థములుగావు క్రమక్రమముగా ఆశ్రమము వృద్ధినొందుటయు చుట్టుప్రక్కల పట్టణగ్రామవాసుల దయకు పాత్రులగుటయు తటస్థించెను. ఆమరు సంవత్సరము చాగల్లునందున్న మల్లవరం కాఫ్రరసులు కంపాని కంగరాజా సోదర్లు ఆశ్రమమును ఆగ్రామమునకు మార్చుడనియు నివేశనార్థమై తొలుక యకరము భూమిని ఉచితముగా నిచ్చెదమనియు నుడివి తమొక యకరము భూమినిచ్చిరి. కోరినంతనే వర్ధాని శంకుస్థాపనకై విచ్చేసి శంకుస్థాపన నొనర్చి 2000 రూప్యములు విరాళమొసగి నూతన భవనమునొకదానిని నిర్మింపజేసి అభివృద్ధినొందునని ఆశీర్వదించిన శ్రీ కాశీనాథని నాగేశ్వరరావు పంతులుగారు ప్రశంసనీయులు. భవన నిర్మాణమే గాక కోరినప్పుడెల్ల సహాయము చేయుచున్న నీ దానకర్త ని దేశ మెరుగనిదికాదు.

పిమ్మట దానితెరుచుటకై వి. ఆర్ షిండె, సి ఎఫ్. ఆండ్రూస్ ఋషులు విచ్చేసిరి నాటనుండియు నేటివరకును ఆనందనికేతనము అచ్చటనే విరాజిల్లుచున్నయది.

అచ్చట విద్యార్థులెల్లరును ఏకోదరులవలె మెలగుచు ఆనందమునకు నిలయమగు దాని నామమును సార్థకమొనర్చుచున్నారు. అచ్చట నేతనేయుట, నూలువడుకుట, తోట్లుకట్టుట, చేమపనిచేయుట, తోటపని మొదలగు పనులను ఆంధ్రము, హిందీ, ఆంగ్లము మొదలగు భాషలను నేర్పబడుచున్నవి. ఈ ఆశ్రమమునందున్న భీమయ్య యను విద్యార్థి మమారొక సంవత్సరము కాకినాడలో నేతపని, గూడుమాసములు మద్రాసులో చేమపని నేర్చుకొనితోడ సోదర విద్యార్థులకు నేర్పుచు తన వాక్చాతుర్యముచే వారల నుత్సాహభరితులను గజేసి నభివృద్ధి చేయుచున్నారు. మొన్నటి ఆంధ్రదేశ పర్యటనమున మహాత్మగాంధిగారిటకు విచ్చేసిరి. అచ్చట వారికొరకు ఆశ్రమములో తయారుచేసిన జంబుఖానా కానుకగా నొసగబడినది. వారి విద్యార్థి యందుకొంటయు పాటింపక ఆంధ్రీతివయులవలె మెలగుచున్న వారిని జూచి మహాత్ము డానందించెను.

నరసింహాశర్మ, విశ్వసుందరమ్మ ప్రకాశరాయుడుగార్లు గాక తవానారాయణమూర్తి సూరంపూడి శ్రీహరి రావుగార్లు కూడ ఆశ్రమములోనే యుండి ఆశ్రమాభివృద్ధికై పాటుపడుచున్నారు. చుట్టుప్రక్కల పల్లెలకు పోయి చేయుచున్న కీర్తన ప్రచార మద్యపానము పల్లెంగు రాత్రి పాఠశాలలు స్థాపింపబడినవి. పెద్దలు పిల్లలు అత్యుత్సాహముతో విద్య నభ్యసించుచున్నారు.

ఆశ్రమము మిక్కిలి బీదస్థితియందున్నది. సరిపడు గృహము లేవు స్థలముచాలదు. గృహనిర్మాణార్థము స్థలము సంపాదనార్థము డబ్బుకావలసియున్నది. దేశసేవయే పరమావధిగను దేశాభివృద్ధియే తమఅభివృద్ధియని ఎంచి సలంకష్టముల కోర్చి పని చేయుచున్న యీ ఆశ్రమ వాసులకు తగుసహాయ మొనర్చి ప్రోత్సహించుట దేశస్థులవిధియై యున్నది.

పరమేశ్వరుడు ఆశ్రమవాసుల కాయురారోగ్యములనిచ్చి, వారు చేయుచున్న దేశసేవ నభివృద్ధిచేయుగాత.

టి డి. ప్రసాదరావు.

తూర్పుకృష్ణా కాంగ్రెసు సంఘము

1930 సం॥ జనేవరి 17 వ తేదిన బందరులో కాంగ్రెసు కార్యాలయమున జరిగిన తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘ సాధారణ సమావేశమందు జరిగిన తీర్మానములు

1 26-1-30 వ తేదిని జిల్లాలోని అన్ని గ్రామములలో పూర్ణ స్వరాజ్య ప్రకటనోత్సవములకు ఏలయూ ఏర్పాట్లు — జిల్లా కాంగ్రెసుసంఘసభ్యులెవ్వరు వారి ప్రాతినిధ్యమువహించిన గ్రామములలో ది 26 1-30 వ తేదిన బహిరంగసభల నేర్పాటుచేసి పూర్ణస్వరాజ్య ప్రకటనోత్సవములను జరుప నిశ్చయించడమయినది

2 బులుసు సాంబమూర్తిగారు జయిలునుండి రాగానే సన్మానపత్రము సమర్పించుట — బులుసు సాంబమూర్తిగారు జయిలునుండి రాగానే బందరుకు ఆహ్వానించి, సన్మానపత్రము సమర్పించుటకు తీర్మానించుచు సదరు సన్మానపత్రమును వ్రాయుటకు మ రా॥ శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య, కొడాలి ఆంజనేయులు, వాడ్రేవు వెంకటశేషయ్యగార్లను నియమించడమయినది

3 కాంగ్రెసు మెంబర్లను చేర్పుట — కాంగ్రెసు సంఘసభ్యులను చేర్పించుటకు జిల్లా కాంగ్రెసు సంఘసభ్యులను ప్రోత్సహించుచు వేదాంతం కంభశాస్త్రిగారిని ప్రచారకునిగా నియమించుటకు నిర్ణయించడమయినది

4 కృష్ణాజిల్లా రాజకీయ సభ — కొత్తపట్నం గ్రామములో మార్చి ఆఖరువారంలోగాని ఏప్రియల్ మొదటి వారంలోగాని తూర్పు కృష్ణాజిల్లా రాజకీయసభను మహారాజ శ్రీ బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షత క్రింద జరుపుటకు నిర్ణయించడమయినది

5 కాంగ్రెసు ప్రచారమునకు మోటారుకొనుట — ప్రస్తుతం నిలుపుదల చేయడమైనది

6 శాసనసభ్యుల రాజీనామాలు — శ్రీయుత అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు కాంగ్రెసు ఆదేశానుసారం శాసన సభ్యత్వమును వదలి తిరిగి యెన్నికలకు నిలువనని ప్రకటించినందుకు అభినందించడమయినది శ్రీయుత టంగుటూరి ప్రకాశం పంతులుగారు, వేమవరపు రామదాసు పంతులుగార్లు సామ్రాజ్య సభ, స్టేట్ కౌన్సిలు సభ్యత్వమును వదలినందుకు అభినందించుచు కాంగ్రెసు నియమములను, కట్టుబాట్లను ఉల్లంఘించి తిరిగి యెన్నికలకు నిలుచుటకు ప్రయత్నించుటను తీవ్రముగా నిరసించడమయినది

7 కొంతకాలము కాంగ్రెసు సభ్యులై కాంగ్రెసుసభ్యులుగా అమూల్యసేవచేసిన మండవ కోటయ్యచౌదరిగారి అకాలమరణమునకూర్చి - కొంతకాలము జిల్లా కాంగ్రెసు సభ్యులై కాంగ్రెసు సభ్యులుగా అమూల్యసేవచేసిన దివికాలూకా పెదప్రోలు వాస్తవ్యులైన మండవ కోటయ్యచౌదరిగారి అకాల మరణమునకు చింతించుచు వారి ఆత్మకు శాంతికలుగునట్లు భగవంతుని ప్రార్థించుచున్నారు ॥

గొట్టిపాటి బ్రహ్మయ్య,
అధ్యక్షుడు

THE PRUDENTIAL BANK, (INDIA) LTD,

WANTS some reliable and energetic Organising Inspectors on Rs 75—10—150 plus Rs 30/ as T A to secure candidates desirous to take loan Only the selected candidates will be supplied with the term and conditions and they will have to invest Rs 300/ by purchasing 1 shares of the Company of which Rs 100/ must be paid immediately after selection and balance in three equal quarterly instalments Applications with testimonial should reach the Calcutta Office of the Bank for terms and particulars No interview before selection

Apply to —

ANDERSON & Co,
MANAGING AGENTS,
Mercantile Buildings, Calcutta

TEXACO

మేలైన రకము

మోటారు చమురులు, గ్రీజులు, పారిశ్రామిక చమురులు, జిన్నింగ్ చమురులు, ఇంజను చమురులు ప్రతి పనికి ఉపయోగకరమైన ల్యూబ్రికెంట్లు.

41, మూరర్ నల్లముత్తువీధి, మద్రాసు.

THE TEXAS COMPANY (INDIA) Ltd.,
Bombay, Madras, Etc.,

టి. ఆర్. శర్మ, విజయనగరం, ఉత్తరసర్కారులకు సోల్ ఏజంటు.

ఆర్యవైశ్య యువకుల సాహితీసంఘము యొక్క—

చతుర్దశ వార్షికోత్సవము, గుంటూరు

రావుబహదూర్ తుంప్రాల భగవంతం గుప్త బి ఎ బి యల్. గారు, అధ్యక్షత వహించుట

జనవరి 19 — ఈ సంఘ వార్షికోత్సవము గంటలకు అధ్యక్షులు గారిని పూర్ణకుంభముతో శ్రీయుత పుష్పటూరి బ్రహ్మానందరావుగారింటనుండి శ్రీ కన్యకాపరమేశ్వరి ధర్మసత్రమునకు తీసుక వచ్చిరి సాయంకాలము గం 4 లకు సభ ప్రారంభింపబడెను పై సభకు సాధ్యులైనవారని సూచనచేసిన వెంటనే రావు బహదూర్ గారును, వైశ్యకులాలంకారులును శ్రీయుత తుంప్రాల భగవంతం గుప్త బి ఎ బి ఎల్ గారు అధ్యక్షత వహించిరి సభకు చాలా మంది వైశ్యులును, వైశ్యనాయకులగు శ్రీయుత సుద్ద వెంకటసుబ్బయ్య శ్రేష్ఠిగారు, పుష్పటూరి బ్రహ్మానందరావుగారు, పోలిశెట్టి ఆదినారాయణ గుప్తగారును, నూకల కృష్ణమూర్తి బి ఎ బి ఎల్ గారును, తెల్లాకుల బాలయ్య గారును, నాదెళ్ల సుబ్బయ్య గారును, తూనుగుంట్ల నాగరత్నం గారు, తూనుగుంట్ల వెంకటలింగం గారు, బొద్దులూరి రామచంద్ర రావు M A L T గారును, త్రిపురనేని రామస్వామి చౌదరిగారును, ఇంకా అనేక ప్రముఖులు వచ్చియుండిరి సభాస్థలము ప్రేక్షకులచే క్రిక్కిరిసియుండెను ప్రథమమున శ్రీ అధ్యక్షులవారిని పూలమాలాలంకృతులను చేసిరి తరువాత వైశ్యకుమారీ విద్యార్థినులు దైవప్రార్థన సలిపిరి పిమ్మట వైశ్యయువతీ విద్యాలయపు బాలికలు హిందీలో సంభాషణ గావించి జనులను సంతోషపరచిరి ఆ బాలికలమృదు మధురములగు సంభాషణ చాల ఆనందకరముగ నుండెను తరువాత ఆర్యవైశ్య యువకుల సాహితీ సంఘము వారును, వైశ్య వ్యాయామసంఘమువారును, వైశ్యయువతీ విద్యాలయమువారును సన్మానపత్రములను సమర్పించిరి శ్రీయుత గ్రంథి వెంకటసుబ్బరాయశర్మగారు పంచరత్నములను చదివిరి రాజా రామచంద్రరావు, యమ్ ఏ యల్ టి గారు విద్యను గురించియు, సంఘమును గురించియు చెప్పుచూ పుస్తకములను చూచి చదువుట కష్టతరముగ నుండునదియు, వాటిని సినిమాల వలన చూపించుట బాగుగా నుండునని నుడివిరి త్రిపురనేని రామస్వామిచౌదరిగారు వ్యాకరణమును గురించి నన్నయభట్టు మొదలు కవులు వ్రాసినదానిని విపులముగ బోధించిరి మరియు విద్యయనగా నేమి? లక్ష్మి అనగా నేమి? అను సంగతులను విపులముగా మృదుమధురవాక్యములతో చెప్పిరి పప్పూరు బ్రహ్మాచార్యులువారు సంస్కృతములో శ్లోకములు చదివి వాటి యర్థమును చెప్పుచూ మృదుమధురమైన వాక్యములతో ఉపన్యసించి ప్రేక్షకులను సంతోషపెట్టిరి పోలిశెట్టి ఆదినారాయణగుప్తగారు కూడ నుపన్యసించిరి పిమ్మట వక్తృత్వోర ఉపన్యసించుచూ సంఘము చాల తక్కువస్థితిలో నున్నదియు, యీ సంఘమున కొక గ్రంథభవనము ఏర్పాటుచేయుట బాగుగయుండునని చెప్పియుండిరి నూకల కృష్ణమూర్తి గారు ఉపన్యసించుచు దీనిలో చాలవరకు మంచి గ్రంథములు వున్నప్పటికిన్ని ఇన్‌కంటాక్సు మొదలగు గ్రంథరాజములను వుంచుట బాగుగ నుండునదియు యిది ముఖ్యముగా వైశ్యులు యెక్కువ మంది చదివితీరవలయునదియు ఉపన్యసించిరి ప్రార్థనతో సభ ముగియబడెను

గుంటూరు త్రిపురమల్లు లక్ష్మయ్య

Mysore Agricultural Dairy Farm Co., Ltd.,

Basavangudi, Bangalore.

— o —

LIVESTOCK INSURANCE

Race-horses, Polo-ponies, Hunters-hacks Elephants and Cattle

Death by desease. and accident and transit risk undertaken

Apply sharp for details to —

The Managing Director

Bangalore, 6thJan '30

శ్రీకృష్ణదేవరాయ వుత్సవములు

శ్రీ కృష్ణదేవరాయలు ఆంధ్రుల కెల్ల విఖ్యాత వీరాగ్రేసరుడు విద్యాచక్రవర్తి అసమాన రాజనీతి విశారదుడు ఆంధ్ర సామ్రాజ్య నిర్మాతలలో ముఖ్యుడు సర్వ గుణ సముద్రుడు ఈతడు 1509 వ సంవత్సరమున క్రీస్తు వాలవతేదికి సరియగు శుక్ల నామ సంవత్సర మాఘ శుద్ధ చతుర్దశిన పట్టాభిషిక్తుడయ్యెను ఇతడు కన్యాకుమారినుండి కృష్ణానదివరకు తన రాజ్యమును విస్తరింపజేసెను ఇదిగాక నిరాఘాటముగా కటకము వరకును పశ్చిమోత్తరముల విజాపూరు, గోలకొండలను దాటి పల్లి రేశములదాక సంక్షోభము కలిగించి ప్రబల శత్రు సాహసములను యప్రతీస ప్రతాపమున అణచెను దేశమునకు గొప్ప కాంతి మరి గొప్ప ప్రసిద్ధి గాంచెను ఇతడు జీవితములో నపజయ మెన్నడెరుగడు ఈతడు సర్వాంగ సమానముగ ప్రజాసంరక్షకముగ పరిపాలించెను ప్రజలను కన్న బిడ్డలవలె జూచుకొనెను వారి కష్టనిష్ఠురములు తీరునట్లు సమానత యెల్లవేళల యందును నెరయను, అందరిని సమానభావముతో చూచుచుండెను "రామరాజ్య"మని ప్రఖ్యాతి గాంచెను ఈతడు సర్వాంగసుందరములగు కావ్యములు కొన్ని రచించియు, తన దేశమున నున్న పెక్కుండ్రు కవుల పోషించి గ్రంథముల వ్రాయించియు, ఆంధ్ర వాఙ్మయమును సర్వతోముఖముగ పెంపొందింపజేసెను మహారాజులకు దేవాలయములు, గోపురములు, మందిరములు కట్టించి తన దేశమున నున్న శిల్పుల శిల్పకళా నైపుణ్యములను బహిర్గతము జేసెను వ్యవసాయ వినోదము కొరకు అపారముగ వృద్ధి చెందినవి తటాకములు, కాలువలు, కూపములు మున్నగు నీటి వనరులు ఏర్పాటుచేసి దేశము సస్యశ్యామలముగ నొనరించెను ఈతడు వైష్ణవ మతస్థుడయ్యును యితర మతములను భేదబుద్ధి లేక సమానముగా నాదరించెను వైష్ణవ మతమునందును కొంత ఆదరముండెను ఆయా మతస్థులను తాను జయించిన రాజ్యముల మతసంబంధములకు ఉపద్రవము కలుగజేసికొనలేదు అన్ని మతములవారికిని యదోచితముల నిచ్చి సమానదృష్టితో జూచెను ఇట్లు యీతడు ప్రభుత్వమును సుపరిపాలన మొనర్చి తన సామ్రాజ్యము లోకములో సాటిలేని సామ్రాజ్యముగ చేసెను 1530 వ సంవత్సరమున స్వర్గస్థుడయ్యెను కాని యిప్పటికిని నాతని సామ్రాజ్య చిహ్నములు కొన్ని హంపి ప్రాంతములు దర్శనీయముగా నున్నవి

మన యాంధ్రభాషను, సంస్కృతి, మతమును, జాతీయతను గాపాడి దేశకల్యాణమునకు ప్రాణము నర్పించిన యాకృష్ణదేవునికి నిరుడు సంవత్సరము నాలుగైదు పట్టణములలో సాంవత్సరికోత్సవములు జరిపించి యున్నారు. ఈ మహామహుని పట్టాభిషేకదినమును మాఘశుద్ధ చతుర్దశి చాల ప్రాముఖ్యదినము ఉత్సవములకు గ్రహింపబడెను మన పూర్వోత్తర పురుషుల యొక్క ఉత్సవములు మనకు జీవనప్రదములు, యుత్సాహజనకములు మన దేశము నభ్యుదయమార్గమున నడుపుటయు నున్న నిట్టియుత్సవములు బహుయనుకూలములు ప్రాచీన చరిత్రములను స్మరింపజేసి యుత్సాహ సాహసములను పురిగొల్పి మన జీవితములను సన్మార్గమున నడుపుటకు సాధనభూతములు మనలో మరల నిలుచుచున్న దేశాభిమానము, దేశభక్తి, కార్యదీక్షాపరత్వము, సహనము మేలుకొలుపుటకు నత్యంతావశ్యకములు.

కావున సోదరులారా! మన మొకప్రక్క సామర్థ్యముచే, రాజ్యకార్య నిర్వహణ చాతుర్యముచే, ఉదారవర్తనముచే గొప్పదనమును గడించి మనరాజ్య ప్రాయుడైన శ్రీ శ్రీ శ్రీ కృష్ణదేవరాయ పట్టాభిషేక దినమగు మాఘశుద్ధ చతుర్దశికి సరియగు వాహ్ల తేదీ 12-2-1930 బుధవారము తగులుచున్నది గాన వాం ప్రముఖులు యీ తేదీని గమనించి, చరితవశతగాక, యీసంవత్సరము ప్రతిపట్టణము ప్రతిగ్రామమునను సత్యోత్సాహముతో నుత్సవములు జరిపి యాంధ్రదశను బాగుపరచెదరుగాక యని ప్రార్థించుచున్నాను

వేము వెంకటముర్గా మల్లికార్జునశర్మ,
అధ్యక్షుడు శ్రీకృష్ణదేవరాయ జయంత్యుత్సవ
సంఘము, బెజవాడ.

మదరాస్ దంతనిర్మాణకళాశాల

(పండ్లను కట్టుటను నేర్పు విద్యాలయము)

మంచి అనుభవవేత్తలగు యూరపియను ప్రొఫెసరులు ఒక్కొక విద్యార్థికి ప్రత్యేకముగ నేర్పుదురు

జనవరి 15 తేదినుండి క్లాసులు ప్రారంభించి పనిచేయును

వివరములు తెలియగోరువారు

దంతకళాశాల ప్రిన్సిపాలు

డాక్టరు హెచ్. వెంకటరావు ఎల్. ఎం ఎస్ గారు

250 పిడాపిడారుగోడ్డ మద్రాసు అని వ్రాయవలెను.

చెన్నపురి బజారు ధరలు

1930 సంll జనవరి నెల 22-వ తేది బుధవారము

1. ధాన్యములు		
[illegible]		
కుసుమ [illegible] ,, 45 [illegible] రు	13 8 0	13 4 0
[illegible] ,, డిటో 42	,, 13 8 0	14 0 0
[illegible] ,, డిటో 46	,, 16 0 0	17 0 0
[illegible] 164 [illegible] 1-8	,, 11 0 0	13 0 0
[illegible] ,,	,, 19 0 0	20 0 0
2. ధాన్యము పప్పులు		
కందులు [illegible] 1-8 కు 204	,, 16 0 0	10 7 0
[illegible] ,, డిటో	,, 17 0 0	19 0 0
[illegible] ,, డిటో	,, 14 0 0	16 0 0
[illegible] ,, డిటో	,, 17 0 0	19 0 0
[illegible] ,, 198	,, 8 4 0	9 8 0
3. నూనెవస్తువులు		
[illegible] 1-8	,, 110 0 0	118 0 0
[illegible] 1-8	,, 14 0 0	19 0 0
[illegible] 1-8	,, 41 0 0	48-0-0
[illegible] 2-8 రు.95	[illegible] 90	
[illegible] 1-8	100 0 0	102 0 0
4. చిల్లరవస్తువులు		
[illegible] 1-8	108 0 0	110 0 0
[illegible] ,,	60 0 0	65 0 0
[illegible] (గుంటూరువి) 1-8	98 0 0	112 0 0
ధనియాలు ,, 1-8	38 0 0	42 0 0
[illegible] 1-8 రు	40	45
బెల్లము 1-8	రు 28 0 0	49 0 0
[illegible] 1-8	,, 28 15 0	24 2 0
చింతపండు 1-8	,, 28 0 0	58 0 0
5. [illegible]		
[illegible] 1-8	,, 30 0 0	31 0 0
[illegible]	,, 24 0 0	30 0 0
[illegible]	,, 24 0 0	30 0 0
6. నూలు		
నెం 20 [illegible]	రు	7 12 0
నెం 6 ,, [illegible]	,,	4 9 0
నెం 24 ,, [illegible]	,,	5 10 0
[illegible] 10 [illegible]	,,	10 0 0
నెం 20½ [illegible]	,,	6 14 0
నెం 40 [illegible]	,,	8 14 0
నెం 4 [illegible]	,	4 4 0
44 [illegible]	,,	5 2 8
7. లోహములు		
[illegible] 100 [illegible] 1-8	రు 50 8 0	రు 53 0 0
[illegible] 1-8	,, 21 13 0	22 0 0
[illegible] 1-8		18 6 6
[illegible] 1-8	,, 245 0 0	247-0-0
[illegible] 1-8	,, 380-0-0	382-0-0
8. రంగులు		
[illegible]		
[illegible] 1-2 [illegible] 200 [illegible]		రు 47 0 0
,, [illegible] 1 [illegible]		1 10 0
,, 14 [illegible]		1 10 0
,, 28 [illegible]		1 9 0
,, 56 [illegible]		1 8 6
,, 1 [illegible]		1 8 0
[illegible]		1 4 0
[illegible] 3,4		1 7 0
[illegible] 4		1 2 0

యం. యస్. యం రైల్వే ఉద్యోగీయులసంఘము

బెజవాడ

బెజవాడ, జనవరి 20,—యం యస్. యం రైల్వే ఉద్యోగీయుల సంఘముయొక్క ద్వితీయ వార్షికోత్సవము ఫిబ్రవరి 3 వ తేది సాయంత్రం 4-30 గంటలనుండి సంఘ కార్యాలయమునందు జరుగును. శ్రీయుత వి వి గిరి, బార్ ఎట్ లా గారు సభాధిపత్యమును వహించెదరు.

తీర్మానముల నంపదలచినవారు జనవరి 31 వ తేదీలోపున కార్యదర్శిగారికి చేరులాగున పంపవలయును.

ఇతర ప్రదేశములనుండి విచ్చేయు మెంబర్లకు బస, భోజనములకు ఉచితముగ యేర్పాట్లు చేయబడుచున్నవి.

కాబట్టి సభ్యులెల్లరు ఇతర ప్రదేశములలో నున్నవారు సహా సత్ప్రయత్నము చేసి సభకు విచ్చేయవలయునని కార్యదర్శిగారు కోరుచున్నారు.

(స్వకీయవిలేఖరి)

ఘనసారచందిని 3

[illegible] రోగములకును, స్త్రీల కుసుమవ్యాధులకును, ప్రమేహమయినది ఎరుపు, తెలుపు, పసుపు, [illegible] అంటు [illegible] రోగములను, స్త్రీలకు సంభవించు కుసుమ రోగములను, నిర్మూలము గావించును. సీసా 1-కి రు 1-8-0.

దీనికి అనుపానముగా వాడదగిన అత్తరు ఉపయోగించుటకు ముఖ్యము. వందిని అత్తరు సీసా 1-కి రు 1-4-0 వి పి ఖర్చు ప్రత్యేకము.

పి. ఎ అండుకో, ఆయుర్వేదసమాజం-పెరిదేపి, [illegible]

వర్ణాంతర పంక్తిభోజనము

కాంగ్రెసు అధ్యక్షుడు పాల్గొనుట

కాన్పూరు, జనవరి 20 —కాన్పూరు [illegible] మంగళవారి [illegible] రాత్రి వర్ణాంతరపంక్తి భోజనమందు జరిగెను. పాంచాల్రు, బ్రాహ్మణులు, క్షత్రియులు, మహమ్మదీయులు, సనాతనధర్మపరులు, ఆర్యసమాజికులు, న్యాయవాదులు, డాక్టరులు, బాంకరులు, వర్తకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు విందునందు పాల్గొనిరి. డజను మంది స్త్రీలుకూడ వచ్చియుండిరి. విందునకు వచ్చినవారిలో ప్రముఖులు పండిత జవహర్‌లాల్ నెహ్రూ, పురుషోత్తమదాసు టాండను, శ్రీ ప్రకాశ, గణేశ శంకరవిద్యార్థి, బాలకృష్ణశర్మ, ప్యారీలాలు అగర్వాల, మోహనలాల సాక్సేనా, డాక్టరు మురారిలాల, రావులాపాహూజల్ మోహినిగార్లు. పండిత జవహర్‌లాల్ నెహ్రూగారి సతి కుమారి [illegible] ఈ విందునకు వచ్చియుండిరి. జాతీయగీతములు పాడుటతో విందు ముగిసెను.

(ప్రె. సెన్)

ప్రకటన

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారిచే తయారుచేయబడిన ఆయుర్వేదౌషధము లన్నియు మావద్ద దొరకును.

రాజవైద్య పి పూర్ణయ్య,

185-3 గంటలమ్మచెట్టునద్ద, గుంటూరు.

EVERY COLOUR YOU REQUIRE.

Dhariwal Knitting

Dhariwal

LONG LIFE WOOL WEAR

అల్లిక నూలు

అల్లికపనులు నేర్పరిచేటప్పుడ [illegible] ఆవసరమో రంగులుకూడ అంతే ముఖ్యము ధారివాల్ నూలు అందమైన పలురంగులలో దొరుకును. బిస్కెటు, [illegible], [illegible], [illegible] ద్వారా 3 జోడ్ల ఉండలుగా సప్లయిచేయబడును

అల్లికనూలు	పౌను 1-కి ధర	బర్లి [illegible]	పౌను 1-కి ధర
వాచురల్ గ్రే	,, రు 3- 0	తెలుపు	,, రు 6- 4
బ్లాక్	,, ,, 3- 8	మిశ్రమ రంగులు	,, ,, 6 8
తెలుపు	,, ,, 3- 8		
రంగులు	,, ,, 3-12		
మిశ్రమరంగులు	,, ,, 4- 0	శెరెల్లా నూలు	
సూపర్ ఫింగరింగ్ ఊలు		తెలుపు	,, ,, 5- 4
తెలుపు	,, ,, 5- 0	మిశ్రమరంగులు	,, ,, 5- 8
ఆర్ట్ షేడ్స	,, ,, 5- 4	మార్ లెక్సు ఊల్ షేడ్సు	,, ,, 5- 0
సూపర్ మార్ల్ షేడ్స	,, ,, 5-12		

షేడ్ కార్డులు ఉచితముగా పంపబడును

The NEW EGERTON WOOLLEN MILLS COMPANY

(Branch of the British India Corporation Ltd)

DHARIWAL, PUNJAB

EGERTON WOOLLEN MILLS

కాళీ ఉపాసకుడు పలువురను కత్తితో పొడుచుట

కలకత్తా, జనవరి 19 — కుమారటోలూరు అను పేరుగల కాళీ ఉపాసకుడు ఒకనాడు రాత్రి ఉద్రేకపరుడై కాళీ ఆరాధన చాలించుటకు కత్తిచేతబూని వీధులవెంబడి పరుగెత్తుచు ఎదుట కనబడినవారి నందరిని పొడుచుచువచ్చెను. పలువురకు బలము గాయములు తగిలెను. ఒకరు మరణించిరి. బీటు కాన్స్టేబిలు కొంతమంది ప్రజల సహాయముతో అతనిని అరెస్టుచేసిరి. ఇతనిపై హత్యనేరము ఆరోపింపబడినది. బారకపూరు సబ్ డివిజనలు మాజిస్ట్రేటుగారు కేసు విచారణ జరుపుచున్నారు. (అ. ప్రె)

బెంగుళూరులో యోగశాలలను స్థాపించు ప్రయత్నములు

ధర్మవరము, జనవరి 20 — సంస్కృత పండితుడును, 18 భాషలయందు ప్రవీణుడును, జగద్గురు శృంగేరిస్వాములవారికి యోగశాస్త్రము చెప్పినవారును నగు అనంతపురం శంకరనారాయణ శాస్త్రిగారు 18 వ తేది ఇచ్చటికి వచ్చిరి. దేశీయుల ఆరోగ్యమును ఆత్మశక్తిని పునరుద్ధరించుటకై యోగవిద్యను వ్యాపింపచేయ నుద్దేశించుచున్నారు. యోగములవల్ల వీరు రోగములను కుదుర్చు శక్తి కలిగియున్నారు. యువకులలో పటుత్వము క్షీణించుచున్నందులకు వీరు మిక్కిలి విచారించుచున్నారు. బెంగుళూరునందు అనంతపురమునందు యోగశాలలను స్థాపింప సంకల్పించియున్నారు. ఆంధ్రులు వీరి ఉద్యమమునకు తోడ్పడి విరాళములను పంప ప్రార్థితులు. (స్వకీయ విలేఖరి తంతివార్త)

WANTED agents for sell ng the remaining shares of the Lohar Valley Tea Co Ltd., Also a few forfeited shares are available at a discount of 20%
Apply to —Messrs
ARYAN PLANTERS AGENCY
No 7, Mission Row, Block "B', CALCUTTA'

MILKMAID
అతిపరిశుద్ధమైనదని
మీకు తెలియును
పలచనగ, మీగడనిండిన అప్పటికప్పుడైన ఆవుపాలనుండి తయారు కాబడిన
గొల్లభామ గుర్తుగల
గడ్డ
పాలు
సీలుచేయబడిన శుద్ధమైన డబ్బీలలో మీకు నేరుగ వచ్చుచున్నది. తయారగునప్పుడు అది చేతితో ముట్టుకొనబడలేదు. దీని ప్రతి బిందువును పరీక్షించినగాని యది పరిశుద్ధమైనదని ... బడదు.
PURE

ది గ్రేట్ ఈస్టరన్ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(బ్రిటిష్ పార్లమెంటులో (ఇంగ్లాండులో ఇన్కార్పొరేటు చేయబడినది) రిజిస్టరు చేయబడినది)

ఇది ఆదర్శ ప్రాయమగు పోలసీ- పోలసీని రద్దు చేయకూడదు. శాశ్వతముగా పనికి రాకుండ చేయ కూడదు. అను నిబంధనలు సహజముగనే యున్నది

ఆరోగ్యమైన వర్తకులపై పనిచేయు ఏజంట్లు కావలెను

ఆర్. వెంకటాచారి, ఛీఫ్ ఏజంటు,
ఫస్టులైన్ బీచ్, మదరాసు.

రుక్మాంగదాచార్య,
హోమ్యపేట, ప్రొద్దుటూరు

సుందర రాజన్ అయ్యంగార్,
ఏజంటు, తెలుగుజిల్లాలకు గోపతి ముడలియ్,
తిరుపతి క్యాంపు, మద్రాసు

ముఖ్యగమనిక — శ్రీయుత శౌందర్యరాజ అయ్యంగారు ఆంధ్రజిల్లాలో సంచారము చేయుచున్నారు. వారికి ఉత్తరము ఈ దిగువ విలాసమునకు వ్రాయవలెను C/o జిల్లా మునిసిఫ్ కాకినాడ

త్వరపడుడు! త్వరపడుడు!!

ఇకను మోసపు పుస్తకములను కొని మోసపోకుడు

సతీపతికుతూహల రహస్యములు.

ఇట్టి గ్రంథ మిదివర కాంధ్రభాషలో వెలువడియుండ లేదు. ఇందు గృహస్థాశ్రమధర్మము, సతిపతుల యొక్క ప్రేమతో పగిలిగల విగ్రహం, ప్రేమతత్త్వము, స్త్రీజాతులు, పురుష జాతులు, వాని ప్రవర్తనలు, జాతుల లక్షణములు వానియొక్క అభిప్రాయము, శయ్యాగృహరహస్యములు, వాని లక్షణములు, ఎట్టి సతిపతులకెట్టి సంతానము గలుగునో వివరము, గర్భనివారణములు, గర్భస్త్రీ అనుసరించవలసిన విధులు, గర్భవతుల యారోగ్యసంరక్షణ, శిశురక్షణ, అత్యాశా ప్రదర్శనములకు గల కారణములు, వానిని తొలగించెడు సహాయములు, వారికుండవలసిన స్నేహశక్తులు, మున్నగు 280 విషయములతోను, సందర్భానుసార మగు గల ఫోటోలు, బైండు కలిగి 25 ఫారాలు గల 410 పేజీల పైబడిన పెద్ద గ్రంథము తెలుగుభాషలో వెలువడియున్నది. ప్రతిగృహస్థుడు తప్పక చదివితీరవలెను కొద్ది ప్రతులే గలవు 21

వెల పుస్తకము 1-కి రు 2-0-0, తపాలు ఖర్చు 7 అణాలు
రెండుపుస్తకము లొక్కసారి కొనువారికి తపాలుఖర్చు లేదు.

మా చిరునామా— అర్కా బుక్ డిపో.

10 కాండవరాయ మొదలివీధి, తిరువళిక్కేణి మద్రాసు

నేషనల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,
హెడ్డాఫీసు కలకత్తా.

ఈ క్రింద తెలుపబడిన పట్టణములలో మా కంపెనీ యేజంట్లుగా పనిచేయుటకు గౌరవనీయులు పలుకుబడియుగల వారు దరఖాస్తులను పంపుకోవలెను —

అనంతపురము	నరసారావుపేట
బెజవాడ	నరసాపురం
ఎలమంచిలి	ఒంగోలు
కడప	పిఠాపురం
శ్రీకాకుళం	పర్లాకిమిడి
ఏలూరు	రాజమండ్రి
గుంటూరు	సామర్లకోట
కర్నూలు	తెనాలి

విజయనగరం

మంచిపనివారలకు లాభ కర్పాట్లు గలవు

వివరములకు క్రిందివారికి వ్రాయుడు —

కె. ఎస్. గోపాలయ్య,
బ్రాంచి కార్యదర్శి

101-1 లో-సెక్యూర్, బ్రాడ్వే, మద్రాసు.

ఆలమూరులో మద్యపాననిషేధ ప్రచారము

గ్రామస్థుల వేడికోలు

(స్వకీయవిలేఖరి)

ఆలమూరు, జన20 — ఎక్సైజు కమీషనరు గారిప్పటికే వచ్చెదరని చుట్టుప్రక్కల గ్రామస్థులకు తెలియజేయుటకై, ఆలమూరు డిప్యూటీ తహసీల్దారుగారి గ్రామమునందలి స్కూలు హాలుచెంత నొకసభ జరిపిరి. శ్రీవాగ్ధ మనే యినస్పెక్టరు సభలో పాల్గొనిరి 18వ తారీఖునాడు శ్రీయుత సభ జరిగెను. గ్రామపుష్కరిణీ కార్యక్రమములో తా గ్రామమున్న సోమయాజులుగారి దాక్షిణ్యమున ఆలంకలో తాము గాంచిన ఎరిని కార్పొరేషనుల కార్యముల సుపన్యసించిరి. గ్రామములందలి కల్లంగడిని తీసివేసినచో త్రాగుడు మమ్ము విడిచెననియు వారిని కలుగుచుండు నిక్కముగా కొంత కష్టపడవలెను. చెప్పబడినంతగా యాదాయము తగ్గిపోజాలదని రయితులు చెప్పిరి. ఈ సంగతి కమీషనరుగారికి చెప్పవలెనని డిప్యూటీ తాహసీల్దారుగారు సూచించిరి

కమీషనరుగారి రాక

కమీషనరు కొటరల్ గారు 19వ తేదినాడు ఆలమూరున కు విచ్చేసిరి ప్రజలకు మద్యపాననిషేధమునందుగల యభిప్రాయము తెలియగోరుటచే వారిచే నిచ్చట ఆలమూరు డిప్యూటీ తహసీల్దారుగారును రామచంద్రపురం తహసీల్దారుగారును ఎక్సైజు ఇనస్పెక్టరు గారును వారికి డిప్యూటీ తహసీల్దారుని కార్యాలయములో స్వాగత మొసంగిరి ఇప్పటి కల్లుపాకసమీపమువారు వెళ్లిరి. ముందుజరగవలసిన పనిని గూర్చి, పర్లఖానా సుబ్బారావుగారును, వరహాదేవర కామేశ్వరరావుగారును, దుర్వాసుల సత్యనారాయణగారును, సోమయాజులుగారును (ఇచ్చటి ప్రచారకులు) కమీషనరు గారితో ప్రసంగించిరి గ్రామములనుండి కల్లుపాకల నెత్తివేయవలయుననియే గ్రామస్థులు నుడివిరి ఒకవేళ నవి యింకను నుండవలసినచో, గ్రామములకు చాల దూరముగనే నవి నెలకొల్పవలయుననియు వారు కోరిరి

మద్యపానము నిషేధింపబడిన తమ బ్రతుకు పోవునని మద్యవిక్రయమున్న జీవించుచున్న వారలు మొఱయిడిరి

కమీషనరు గారు సోమయాజులు గారు తమకు తెలియజేసిన విషయముల నుత్సుకతతో నాలకించిరి (సొంత వార్త)

మద్రాసు కో-ఆపరేటివ్ సెంట్రల్ లాండ్ మార్టిగేజ్ బ్యాంకు లిమిటెడ్

(1912 సం॥ ఆక్టు 2 ననుసరించి రిజిస్టరు చేయబడినది)

ఏర్పాటుకాబడిన వాటామొత్తం రు 10,00,000
వాటా 1 కి రు 100 చొప్పున
10 000 వాటాలుగ విభజింపబడినది

గవర్నమెంటువారు 50 లక్షల రూపాయలవరకు బ్యాంకు వారికి అప్పుగా మాటికి రు 6 వడ్డిచొప్పున యివ్వుటకు వొప్పుకొనియున్నారు

డైరెక్టర్లు ప్రస్తుతము 500 వాటాలను మాత్రమే అమ్ములో యుంచియున్నారు.

వాటా దరఖాస్తులకొరకు క్రిందివారికి వ్రాయవలయును —

అధ్యక్షులు, మద్రాసు కో ఆపరేటివ్ సెంట్రల్ లాండు మార్టిగేజి బ్యాంకు లిమిటెడ్,
చేపాక్, మద్రాస్.

వాటా దరఖాస్తు ఫారములు, బ్యాంక్ బైలాస్, కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులందు, రాజధానియందుగల దొరకును. వాటాసొమ్ము ప్రకారమును క్రిందివారికి పంపవలయును.—

మద్రాసు సెంట్రల్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
(పట్టణ శాఖ) ఆర్మీనియన్ వీధి, మద్రాస్,
యస్. రామచంద్రరావు
అధ్యక్షుడు

కాంగ్రెసు ఆజ్ఞలను తిరస్కరించిన కాంగ్రెసువాదులు

కర్ణాటకరాష్ట్రీయసంఘమువారిచే ఖండింపబడుట

ధార్వార్, జన 20 — కర్ణాటక రాష్ట్రీయకాంగ్రెసు కార్యనిర్వాహక సంఘమువారు నిన్న సమావేశమయిరి సభకు హాజరయినవారిలో శ్రీ గంగాధరరావు దేశపాండే, డాక్టరు హార్డికరుగార్లు గలరు కాంగ్రెసు మహాసభవారి యాదేశానుసారముగా కర్ణాటకమునందలి శాసనసభల కెన్నికొనబడిన శాసనసభా సభ్యులందరిని వెంటనే తమపదవులకు రాజీనామానొసగవలెనని కోరుచు నొకతీర్మానము గావింపబడెను. ఆతీర్మానమే ఇదివరకే రాజీనామా నొసంగిన సభ్యుల నభినందించుచున్నది. పూర్ణస్వరాజ్యమును గురించిన కాంగ్రెసు తీర్మానము నధిపారు ఖ్యాతిగా యామోదించుము, ప్రభుత్వమువారును, ఇతర పక్షములవారును కూడా కాంగ్రెసును ప్రతిఘటించుచున్నను, కొందరు కాంగ్రెసువాదులును, కొన్ని కాంగ్రెసుసంస్థలును పూర్ణస్వరాజ్య తీర్మానమునకు వ్యతిరిక్తముగా నడుచుచున్నందుకు సభవారు తమ విచారమును తెలిపి తీర్మానములను కూడా చేయుచున్నారు. రాష్ట్రమునందంతటను, జిల్లాలలో ను పనిచేయుటకై కొన్ని నియమములతో ప్రచారకుల నియమించుట కధ్యక్షునికి యధికారమొసంగబడెను. కాంగ్రెసు సభ్యులను నమోదుచేయుటకు కర్ణాటక సేవాదళమువారికి యధికార మొసంగబడెను

మహాత్మాగాంధీగారి నిచ్చట గారిని కర్ణాటకములో సాధ్యమైనంత నఖిలప్రకారముగ సంచారము చేయింపవలయునని సంఘమువారు కోరిరి సంపూర్ణస్వాతంత్ర్య దినోత్సవమును జరుపుటకు వలయు యేర్పాటులు గావింపబడెను

సాయంకాలమున శ్రీయుత గంగాధరరావు దేశపాండే గారును, డాక్టరు హార్డికరుగారును బహిరంగసభలో లాహోరు కాంగ్రెసును గురించి యుపన్యసించిరి (ఫ్రీ ప్రె)

మీకు ఇది అవసరం

కో-ఆపరేటివ్ సెంట్రుకేలను శాశ్వతముగా తెలుపుటకు చేయుడు రు 3 వహించుకర్త్యం వరకుల బలహీనతకు సెర్పాదుకే

141 2 ధర్మాంగ్రాలయం, బెజవాడ.

మద్రాసు అండ్ సదరన్ మరాటా రైల్వేకంపెనీ, లిమిటెడ్

(ఇంగ్లాండులో ఇన్కార్పొరేటు చేయబడినది)

నోటీసు

చాకలిపేట రైలుస్టేషన్‌వద్ద రైలుమార్గము కడ్డముగ వెడలు, తిరువత్తియూరు హైరోడ్డు మార్గమునందు మార్పులు.

పైన తెలుపబడిన రైలుమార్గమున కడ్డముగ వెడలురోడ్డు మార్గముపై నన్ని దారులను 25 వ తేది శనివారమురాత్రి 10 గంటలమొదలు 26 వ తేది ఆదివారం ఉదయం 6 గంటల వరకు అపుదలచేయబడును.

నోటీసు

26 వ తేది ఆదివారమునుండి, దక్షిణపువైపు రైలుమార్గమూపై చాకలిపేట, వ్యాసరపాడి జంక్షన్ రైలు స్టేషనుల మధ్య నుండు కత్తివాకం హైరోడ్డుమార్గమును, ఉత్తరమార్గపు రైలుమార్గమున కడ్డముగ లోకల్ ట్రైన్, కొరుక్కుపేట రైలుస్టేషనులమధ్యగనుండు కత్తివాకం హైరోడ్డుమార్గమును శాశ్వతముగ మూయబడుదు. అదినమునుండి చాకలిపేట స్టేషన్‌నుండి కొరుక్కుపేట స్టేషనుకు పోవలు తిరువత్తియూరుహైరోడ్డు రైలు మార్గమున కడ్డముగ వెడలు నూతనమార్గము తెరవబడును. ఛీఫ్ పలన ప్రస్తుతము చాకలిపేట కొరుక్కుపేట రైలుస్టేషనులు కత్తివాకం హైరోడ్డుకు సంబంధించిన కొంతభాగముల మధ్యనుండి రైలుకడ్డముగ వెడలు మూయబడిన రోడ్డుమార్గమును ఘనరల కలిపుగలరు.

పోనటూరు సహకారసంఘ గృహప్రవేశ మహోత్సవము

, తిరువాన్కూరు రాజ్యములో పోనటూరు గ్రామమున పది సంవత్సరములనుండి సహకార సంఘము చాల జయప్రదముగ పని చేయుచున్నది. సంఘములో నాలుగు వందల మంది సభ్యులున్నారు. 60 వేల రూపాయలు వ్యాపారము నిర్వహింప బడుచున్నది. గ్రామములో నాయర్లు లోనగు జాతులకు మాత్రములు చాలమంది కలరు. గ్రామ సహకారసంఘము నట్టము లేకుండగ జాగరూకతతో నిర్వహింపబడుటయే గాక, పంచాయితీల నేటి నిర్వహణమునందు శ్రద్ధ వహించి సంఘము యొక్క కృషి సలుపుచున్నారు. కతసాలలో సంఘ ప్రయోజన సభ్యాయ సంఘమునకు స్వంతభవనము నిర్మించుటకు అనుమతించిరి. ఈ సాలలో పంచాయతులు గృహమును నిర్మాణముచేసి తిరువాన్కూరు హైకోర్టు జడ్జిగారిని గృహప్రవేశ మహోత్సవము నిర్వహింప నడిపిరి. ప్రారంభించిరి. భవనము రెండంతస్తులు కలిగి రాతితో కట్టబడినది. పైతంతస్తు విశాలమైన హాలు సుమారు అయిదువందమంది కూర్చొనవచ్చును. దేశనాయకుల చిత్రపటములతో హాలు నలంకరించిరి. దిగువభాగమున కొట్లు కలవు. సరుకుల పంటనాశకులు నిలువచేసికొనుటకు, సభ్యులకు కొట్లు అద్దెకిచ్చుట కనుకూల్యముగా యుండునట్లు కట్టడము నిర్మింపబడినది. సుమారు ఆరువేల రూపాయలు భవనము నిమిత్తము వినియోగింపబడినది. గ్రామస్థుల తోడ్పాటుతో కట్టబడుటచే ఖర్చు తక్కువ వచ్చినదే కాని భవనము విలువ పదివేల రూపాయలు తక్కువ యుండదు. 14-1-30 తేదీ మధ్యాహ్నము గృహప్రవేశ యుత్సవ సందర్భమున గ్రామస్థులను చుట్టుపట్ల సహకార సంఘసభ్యులను ఆహ్వానించి సభగా చించిరి. సుమారు వేయిమంది సభ్యులు సభకు హాజరైరి. మందిరము ముందట విశాలమైన పందిరిలో సభ జరిగినది. సభకు శ్రీ రావు బహదూర్ శ్రీ... సహకార రిజిష్ట్రారు వచ్చిన, నౌకరి రావు ... రాయుదాసు పంతులుగారు, నరసింహాచార్యులుగారు, ప్రొఫెసరు యజ్ఞనారాయణ అయ్యరుగారు యాహ్వానింపబడిరి. పశ్చాత్కృత హైకోర్టు జడ్జిగారు సభకు అధ్యక్షత వహించిరి. రామదాసు పంతులుగారు ప్రథమమున గృహప్రవేశము గావించి మందిరద్వారము తెరచిరి. పంతులుగారు గ్రామస్థులను అభినందించుచు సహకారసంఘ స్థాపనము కలిగితే యుండుటవలనే గ్రామములో ఐకమత్యము, పరస్పర సహాయము స్థాపింపబడునని యును, దేవాలయములు మందిరము లెంత పవిత్రములో సహకార మందిరములు ప్రజలకు పూజనీయమై ప్రజల ఆర్థిక విజ్ఞాన ప్రకోభివృద్ధులకు నిలయములు కావలెనని యుపన్యసించిరి. పిమ్మట సంఘాధ్యక్షులు గ్రామ సహకారకర్తలు విజ్ఞప్తి యిచ్చిరి. సంఘ పురోభివృద్ధికి వారు గావించిన సేవను అభినందించిరి. సంఘ కార్యదర్శులు మంజునాథగారు భవన నిర్మాణము విషయమై వారు పడిన శ్రమకు, కార్యదీక్షకు సంఘమువారు అభినందించి బంగారు పతకము బహుమానమిచ్చిరి. పిమ్మట ప్రొఫెసరు యజ్ఞనారాయణగారు మరియొక భాషలో శ్రీయుత నరసింహాచార్యులుగారు అచ్చుభాషలో సహకారోద్యమము యొక్క ఆవశ్యకతను, ఫలితములను సభ్యులకు వివరించిరి. పిమ్మట హైకోర్టు జడ్జిగారు అధ్యక్షోపన్యాసము చేసిరి. అధ్యక్షుల సభ సమాప్తి చెప్పుచు, సహకార సంఘములు వృద్ధినొందుగా నాలుకోనిన వారికి వ్యాఖ్యానములకు, కవులకు, పాటకులకు, బహుమతుల ... హితోపదేశము గావించి

(స్వకీయవిలేఖరి)

శ్రీ కృష్ణావతారతత్త్వము

ఇది పురాణాదులయందున్నట్టియును మహాభారత హరివంశములందలియును శ్రీకృష్ణకథలు సంగ్రహించి వరుసగా సులభశైలిని వచనరూపమున వ్రాయబడినది. సందేహములు తొలగునట్లు శాస్త్రీయసమాధానములు వ్రాయబడును. ప్రోత్రములలో ముద్రింపబడును. 800 పుటలకు దక్షిణనాటకముల జక్కని షైండు చేయించి 8 పుల్ల కాగితముపై 1-8-0 లకు చందాదారులకు ఇచ్చి 12-1-0 పంపినవారు పోస్టేజీ ... ప్రకటింపబడును 1మండి 11వ తేదిలోపల సంపుటములు సిద్ధముగా నున్నవి.

61

జనమంచి శేషాద్రిశర్మ

ప్రధాన ఆంధ్ర పండితులు,

హైస్కూలు మునిసిపల్, కడప

పుత్త్రవతీహితోపదేశము

మునుపటికంటె నిప్పుడు మంచి ఆకారముతో ముద్రింపబడినది. ప్రతి ఆంధ్రస్త్రీ చదివి తెలిసికొనవలసిన హితబోధలు కలవు. పోస్టేజీతో ఉచితము

"వైద్యరాజ" ద్విభాష్యం వెంకటేశ్వర్లు, చించినాడ, అంబాజీపేట తూర్పు గోదావరిజిల్లా.

సంసారసౌఖ్యమును పొందుగోరువారేమిచేయవలెను?

పైల్సాన్ లేహ్యాం

8

4 గంటలలో నీ ప్రభావ మగుపడును. సింహమునకు సమానమైన బలమునొసగును. రక్తమును శుద్ధపరచును. స్త్రీ పురుషులకు ఉల్లాసము కలిగించి సంసారసౌఖ్యము సమృద్ధిగా కలిగించును. ... మహాపాపములలో ... ఆమయములకు ఇది దివ్యౌషధము. ... 30 దినములకు రు 30 దమ్మిడీలు ... 1930వ సంవత్సర క్యాలెండరు 8 అణాలు

Dr A S MURTHY & Co, Chicacole GANJAM Dt

కండనొప్పులకు

శాశ్వత ... బాధ ... పోక్స్ లినిమెంటు, ... రక్తము ... నొప్పులు ... బాధను తొలగించును ...

1771

స్లోన్స్ లినిమెంటు

బాధను తొలగించును

31-3-1930 తేదివరకు మాత్రమే

సంవత్సరాది బహుమానము

60 నవలలు   రు 65-0-0 వెలగల

రు 25 లు మాత్రమే

ఆంధ్రభాషాభివృద్ధికి అవ్వయుదిస్థానము, ఆంధ్రపాఠకులకు ఆనందసంధానము, ఆంధ్ర గ్రంథాలయములకు ... కోరినవారికి పుస్తకముల లిస్టు పంపుదుము

ఆంధ్రప్రచారిణీ గ్రంథనిలయము, పిఠాపురము.

ఒగిల్స్ క్రూడాయిలు పంపింగుసెట్లు

ప్రఖ్యాతిగాంచిన షెర్రీన్ క్రయింప్ కెంప్రెస్యాగ్ కంపెనీలో సముహూర్తకంబడినది

(ఇంగ్లాండులో తయారుచేయబడినవి)

పొలములకు, తోటలకు ఎంత స్వల్పవెలకో తావలసినంత నీరు సప్లయిచేయును ఒకు పిటికన్న ప్రశస్తమైనవి వేరొకవ్వి యేవి లేవు అతి సరసము

ఇవి కిరసనాయిలు అను పేరు కనుక, జర్మను కిరసనాయిలు యింజనుకవలె గాక యెంత కాలమైనను మరమ్మతు కోరకయే చాల తృప్తికరముగా పనిచేయునని పీటికన్న వేరొకటియు లేవని నొక్కి చెప్పగలము

... క్రూడాయిలుతో నైనను పనిచేయును ... పూర్తి వివరములు ... 8 గుర్రముల మొదలు 10 గుర్రాల సత్తువగల యింజనులు ... సిద్ధముగా నున్నవి

మ్యానేజరు ...

ఎంపైరు యింజనీరింగు కంపెనీ.

808 లి గవర్నరుపేట మద్రాసు.   బ్రాంచి ఆఫీసు — బెజవాడ   1

కామినియాఆయిల్

దివ్యామృతము

ధర 1-8 కు రు 1-0-0 ... రు 0-6-0 ...

ఓటో దిల్ బహారు

1 కొన్న ఓటోదిల్ బహారు రు 2-0-0
½ ,, ,, 1-4-0
1 తులా ,, ,, 0-12-0

సమూనాలకు రెండణాల పోస్టు స్టాంపులు పంపిన, పంపబడును

సువాసన కార్డు 1-8 అణా 1

ఆంగ్లో ఇండియన్ డ్రగ్గ్ అండు కెమికలు కంపెనీ.

90-3 155, జుమ్మామసీదు మార్కెటు, బొంబాయి. నెం. 2.

AMRUTANJAN
The Only Pain Killer

Price Annas 10 only.
AMRUTANJAN DEPOT
MADRAS & BOMBAY.

శుక్రబంధు.

చందనాదివటి సెట్టు 4-0-0

రత్న పురుష లేహ్యము పెద్ద డబ్బీ 3-0-0

వీర్యవృద్ధికి పేరుపడిన ఔషధము.

17-3 త్రిపురసుందరి వైద్యశాల

ఏషియాను ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్

ప్రధాన కార్యస్థానం – బొంబాయి

1928 సం॥లో భీమా వ్యాపారము	రు.	41,57,000
సంవత్సర రాబాయము	,,	5,16,395
లైఫు ఫండు	,,	12,50,113
అమలులోనున్న భీమాలు	,,	1,00,00,000 కు పైగా
చెల్లించిన క్లెయిము	,,	8,00,000

ఆంధ్రదేశము నన్ని తావులయందు ఏజెంట్లు కావలెను

మిగతా వివరములకు యీ దిగువవారికి వ్రాయుడు. 104-1

బ్రాంచి మేనేజరు, గుంటూరు, విజయనగరం

దుర్గామెడికల్ హాల్

గవర్నరుపేట, బెజవాడ

గనేరియా మిక్స్చర్

గ్యారంటీగా 3 రోజులలో కుదురును

వెల 1-8 రు 3-0-0.

మూర్ఛారిష్టము

వెల సీసాయొకటికి రు 3-0-0

పొడలకు తైలము 131

డబ్బి 1 కి రు 1-0-0

ఏజెంట్లు కావలెను 131

గట్టి చాయ రంగు నూలు

నెం 20 మొదలుకొని నెం 150 వరకు నూలు ... 132 2

యల్. కే. మీనాక్షి అయ్యర్,

గట్టిచాయ నూలు ఇక్కడ వ్యాపారం, మహాల్ వీధి, మధుర.

ఆంధ్రదినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	పాఠకులకువారికి			పెద్దమనుష్యులకు		
సంవత్సరమునకు	24	0	0	20	0	0
ఆరుమాసములకు	12	0	0	10	0	0
మూడుమాసములకు	6	4	0	5	4	0
మాసమునకు	2	2	0	1	12	0

వారపత్రిక

వారపత్రికకు సంవత్సర చందా ... 4 0 0

ఆంధ్రపత్రికా కార్యాలయము,

7, టంబుచెట్టివీధి, మదరాసు.

Printed and published by K. Nageswara Rao Editor, Andhrapatrika Power Press, 6 & 7 Thambu Chetty Street, Madras